# అక్కమహాదేవి వారి వచనం మరియు వచన భావార్థం

## విశ్వంలో మొదటి మహిళా జగద్గురు కవయిత్రి

**విశ్వగురువు, వైరాగ్యనిధి, జగజ్యోతి,**

**జగన్మాత, మహర్షి, పరమహంసే,**

**వీర వైరాగిణి, అక్కమహాదేవి,**

**మహాదేవి అక్క —**

**Vishwaguru, Vairagyanidhi, Jagajyoti,**

**Jaganmate, Maharishi, Paramahamse,**

**Veera Vairagini, Akkamahadevi,**

**Mahadevi Akka —**

**1.**

**తెలుగు లిపి:**

అంగ క్రియాఅలింగవ వేధిసి,
అంగ లింగదొళగాయిత్తు
మన అరివ బెరసి, జంగమ సేవయ మాడి,
మన జంగమలింగదొళగాయిత్తు
భావ గురులింగదొళగె బెరసి, మహాప్రసాదవ భోగిసి,
భావ గురులింగదొళగాయిత్తు చెన్నమల్లికార్జునా
నిమ్మ ఒలుమెయింద సందళిదు స్వయలింగియాదెనయ్యా ప్రభువె.

తెలుగు భావం:

దేహము క్రియా రహితమైలింగంలో ఐక్యమైందిమనస్సు జ్ఞానంతోకూడి, జంగముల సేవ చేసి జంగమలింగంలో లీనమైందిభావం గురులింగంలో లీనమైమహాప్రసాదాన్ని అనుభవించి గురులింగమయమైందిఓ చెన్నమల్లికార్జునానీ కరుణ వల్ల నా అహంకారం నశించి నేను స్వయంలింగినయ్యాను ప్రభూ!

2.

తెలుగు లిపి:

అంగ, లింగవ వేధిసి, అంగ లింగదొళగాయిత్తు
మన, లింగవ వేధిసి, మన లింగదొళగాయిత్తు
భావ, లింగవ వేధిసి, భావ లింగదొళగాయిత్తు
చెన్నమల్లికార్జునా
నిమ్మ ఒలుమెయ సంగదల్లిర్ద్దస్వయలింగవాయిత్తు

తెలుగు భావం:

దేహం లింగాన్ని పొంది లింగంలో ఐక్యమైందిమనస్సు లింగాన్ని చేరి లింగంలో విలీనమైంది భావం లింగాన్ని స్పృశించి లింగమయమైందిఓ చెన్నమల్లికార్జునానీ ప్రేమ సంగాత్యంలో ఉండటం వల్ల నా సమస్తమూ స్వయంలింగమయంగా మారిపోయింది.

3.

తెలుగు లిపి:

అంగద భంగవ లింగముఖదింద గెలిదె.
మనద భంగవ అరుహిన ముఖదింద గెలిదె.
జీవద భంగవ శివానుభావదింద గెలిదె.

కరణద కత్తలెయ బెళగనుట్టుగెలిదె.
జవ్వనద హొరమింబినల్లి నిమ్మ కణ్ణింగె తోరువ,
కామన సుట్టురుహిదభస్మవ నోడయ్యా?
చెన్నమల్లికార్జున
కామనకొందు మనసిజనాగుళుహిదడె
మనసిజన తలెయ బరహవ తొడెదెను.

తెలుగు భావం:

దేహ బలహీనతలను లింగ దర్శనంతో జయించాను. మనస్సు పరితాపాన్ని జ్ఞానంతో జయించాను. జీవుడి సంసార బాధలను శివానుభూతితో గెలిచాను. ఇంద్రియాల చీకటిని వెలుగును ధరించి గెలిచాను. ఓ చెన్నమల్లికార్జునాయౌవనపు మెరుపుల్లోని కంటికి కనిపించే మన్మథుడిని కాల్చి బూడిద చేసిన భస్మాన్ని చూడు. ఆ మన్మథుడు మనస్సులో పుట్టినా, వాని నొసటి రాతను (అహంకారాన్ని) పూర్తిగా తుడిచివేశాను.

4.
తెలుగు లిపి:

అంగదొళగె అంగవాగి, అంగవ లింగైక్యవ మాడిదె.
మనదొళగె మనవాగి, మనవ లింగైక్యవ మాడిదె.
భావదొళగె భావవాగి, భావవ లింగైక్యవ మాడిదె.
అరివినొళగె అరివాగి, అరివ లింగైక్యవ మాడిదె.
జ్ఞానదొళగెజ్ఞానవాగి జ్ఞానవలింగైక్యవ మాడిదె.
క్రీగళెల్లవ నిలిసి క్రియాతీతవాగి,
నిఃపతి లింగైక్యవ మాడిదె.
నానెంబుద నిలిసి, నీనెంబుద కెడిసి,
ఉభయవ లింగైక్యవ మాడదె.
చెన్నమల్లికార్జునయ్యనొళగొనళిదెనాగి,
లింగవెంబ ఘనవు ఎన్నల్లి అళియిత్తు కాణా

తెలుగు భావం:

దేహంలో దేహమైదేహాన్ని లింగంలో ఐక్యము చేశాను. మనస్సులో మనస్సై, మనస్సును లింగైక్యము చేశాను. భావంలో భావమైభావాన్ని లింగైక్యము చేశాను. ఎరుకలో ఎరుకై, జ్ఞానంలో జ్ఞానమైలింగంలో లీనం చేశాను. సమస్త కర్మలను నిలిపి క్రియాతీతనై లింగంతో ఐక్యమయ్యాను. 'నేను' అనే అహంకారాన్ని, 'నీవు' అనే భేదాన్ని రెండింటినీ తుడిచివేసి లింగంలో లీనమయ్యాను. ఓ చెన్నమల్లికార్జునయ్యానీలో నేను లీనమైనశించినప్పుడు, నాలో 'లింగము' అనే పేరు భావన కూడా నశించింది చూడూ!

5.

తెలుగు లిపి:

అంగవ లింగముఖదల్లి అర్పించి,
అంగ అనంగవాయిత్తు
మనవ అరివింగర్పించి, మన లయవాయిత్తు
భావవ తృప్తిగర్పించి, భావ బయలాయిత్తు
అంగ మన భావవళిద కారణ కాయ అకాయవాయిత్తు
ఎన్న కాయద సుఖభోగవ లింగవె భోగిసువనాగి,
శరణసతి లింగపతియాదెను.
ఇదు కారణ, చెన్నమల్లికార్జుననెంబగండన
ఒళహొక్కు బెరసిదెను.

తెలుగు భావం:

దేహాన్ని లింగానికి సమర్పించగా దేహం దేహరహితమైందిమనస్సును జ్ఞానానికిఅర్పించగా మనస్సు లయమైందిభావాన్ని తృప్తికి సమర్పించగా భావం శూన్యమైందిదేహ, మనో, భావాలు నశించినందున నా శరీరానికి అస్తిత్వమే లేకుండా పోయింది. నా దేహ సుఖభోగాన్ని లింగమే

అనుభవిస్తుండగా, నేను శరణు కోరిన సతిగా, లింగము పతిగా మారాయి. అందుకే చెన్నమల్లికార్జునుడనే భర్తను చేరుకొని ఆయనలో ఐక్యమయ్యాను.

6.

**తెలుగు లిపి:**

అంగవికారసంగవ మరెదు,
లింగవనొడగూడుతిప్పవర తోరా ఎనగె.
కామవికారకత్తలెయళిదు,
భక్తి ప్రాణవాగిప్పవర తోరా ఎనగె.
త్రికరణ శుద్ధవాగి నిమ్మ నెరె నంబిద
సద్భక్తర తోరా ఎనగె చెన్నమల్లికార్జునా

**తెలుగు భావం:**

శరీర వికారాల కలయికను మరచి, ఎల్లప్పుడూ లింగంతో ఐక్యమైఉండే శరణులను నాకు చూపించు. కామ వికారాలనే అజ్ఞానచీకటిని పోగొట్టుకొని భక్తి నే ప్రాణంగా మలచుకున్నవారిని నాకు చూపించు. త్రికరణ శుద్ధిగా నిన్నే నమ్మిన సద్భక్తులనునాకు చూపించు ఓ చెన్నమల్లికార్జునా

7.

**తెలుగు లిపి:**

అంగసంగదల్లి లింగసంగియాదెను.
లింగసంగదల్లి అంగసంగియాదెను.
ఉభయసంగవనూ అరియదె పరిణామియాదెను.
నుడియ గడణవ మరెదు తెరహిల్లాదిద్దెను
ఎన్న దేవ చెన్నమల్లికార్జుననెరెసిద ◌ీక
ఎన్న నాను ఏనెందూ అరియెనయ్యా.

తెలుగు భావం:

దేహ సంగాత్యంలో ఉంటూనే లింగ సంగాతినయ్యాను. లింగ సంగాత్యంలో దేహభావం వీడాను. ఈ రెండింటి భేదం ఎరుగక పరమానంద స్థితిని పొందాను. అనవసర మాటల సమూహాన్ని మరచి నిశ్చలత్వంలో మునిగిపోయాను. నా దేవుడైన చెన్నమల్లికార్జునుడిని చేరుకున్నాక, నన్ను నేను ఎవరో కూడా ఎరుగలేకపోతున్నానయ్యా.

8.

తెలుగు లిపి:

అంగైయొళగణ లింగవ పూజిసుత్త,
మంగళారతిగళను తొళగి బెలగుత్తలిద్దె నోడయ్యా.
కంగళ నోట, కరువిట్ట భావ, హింగద మోహ
తెరహిల్లాదిర్దెనోడయ్యా,
చెన్నమల్లికార్జునయ్యా
నిమ్మనగలద పూజె అనువాయిత్తెనగె.

తెలుగు భావం:

అ అరచేతిలోని ఇష్టలింగాన్ని పూజిస్తూదివ్యమైనమంగళహారతులు ఇస్తూవెలుగులు నింపాను చూడయ్యా. కంటి చూపు, గుండెల్లోదాచుకున్న భావం, వీడని ప్రేమతో ఎడతెగకుండా పూజలో మునిగిపోయాను చూడయ్యా. ఓ చెన్నమల్లికార్జునయ్యానిన్ను విడిచిపెట్టని ఈ పూజా విధానం నాకు లభించింది.

9.

తెలుగు లిపి:

అందూ నీనె, ఇందూ నీనె, ఎందూ నీనె, కేళా తందె.
నిన్న బెంబళివిడిద హాళెమగళానయ్య

అందూ ఇందూ ఎందూ నిన్న నంబిద ఒలవిన శిశు నానయ్య.
ఒందల్లదె ఎరడయెనయ్యా.
ఎన్న తందె కేళా, చెన్నమల్లికార్జునా
నిమ్మ ఎంజలనుంబ హాళెయవళానయ్యా.

తెలుగు భావం:

అనాడు నీవే, ఈనాడు నీవే, ఏనాటికీ నీవే విను తండ్రీ! నిన్నే అనుసరించి వచ్చిన పురాతనమైన కుమార్తెను నేను. నాడు, నేడు, ఏనాడైనా నిన్నే నమ్ముకున్న ప్రేమ శిశువును నేను. నీవు తప్ప మరొకరిని ఎరుగనయ్యా. నా తండ్రీ విను, చెన్నమల్లికార్జునా నీ ఉచ్ఛిష్టాన్ని(ప్రసాదాన్ని) స్వీకరించే నీ పాత దాసిని నేను.

10.
తెలుగు లిపి:

అక్క కేళక్కా, నానొందు కనస కండె.
చిక్క చిక్క కెంజెడెగళ సులివల్ల గొరవను
బందెన్న నెరెద నోడవ్వా.
ఆతననప్పికొండు తళవెళగాదెను.
చెన్నమల్లికార్జుననకండు
కణ్ణముచ్చి తెరెదు తళవెళగాదెను.

తెలుగు భావం:

ఓ అక్కా వినవే, నేనొక కల కన్నాను! చిన్న చిన్న ఎర్రని జడలు, ముత్యాల్లాంటిపళ్ళు ఉన్న ఒక జంగమదేవుడు వచ్చి నన్ను కలిసి ముద్దాడడంచూశానక్కా. ఆయనను అప్పుకొని సంభ్రమాశ్చర్య లోకంలో మునిగిపోయాను. చెన్నమల్లికార్జునుడినిచూసి, కన్నులు మూసి తెరిచేలోపే పరవశించిపోయానక్కా!

11.

తెలుగు లిపి:

అక్క కేళౌ, నానొందు కనస కండె.
అక్కి అడకె ఓలె తెంగినకాయ కండె.
చిక్క చిక్క జడెగళ సులిపల్ల గొరవను
భిక్షక్కె మనెగె బందుద కండెనవ్వా.
మిక్కు మీరి హోహన బెంబత్తి కైవిడిదెను.
చెన్నమల్లికార్జుననకండు కణ్దెరెదెను.

తెలుగు భావం:

అక్కా వినవే, నేనొక కల కన్నాను! బియ్యం, పోకచెక్కలు, తాంబూల ఆకులు, కొబ్బరికాయలను చూశాను. చిన్న చిన్న జడలు, ముత్యాల్లాంటిపళ్ళు ఉన్న ఒక జంగమదేవుడు భిక్ష కోసం మన ఇంటికి రావడం చూశానక్కా. నన్ను దాటి ముందుకు వెళ్తున్నఆయనను వెనకాలే వెళ్ళి చేయి పట్టుకున్నానుచెన్నమల్లికార్జునుడినిచూసి నా కళ్ళు తెరుచుకున్నాయి (జ్ఞానోదయమైంది)

12.

తెలుగు లిపి:

అక్కటక్కటా, సంసారద హగరణ బందాడిత్తల్లా?
అప్పా బొప్పా ఎంబు చొహవు
అదు మొట్టమొదలల్లిబందాడిత్తు
తుప్పుళు తొడెదంతె మీసెయ చొహవు
అదు నట్టనడువె బందాడిత్తు
ముప్పు ముప్పు ఎంబు చొహవు
అదు కట్టకడెయలి బందాడిత్తు
నిమ్మ నోటవు తీరలొడనె

జగదాటవు తీరిత్తుకాణా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యో ఎంత విచిత్రం! ఈ సంసారమనే నాటకం ఎలా సాగిపోతోందో చూడు? అమ్మ, నాన్న అని పిలిచే చిన్ననాటి ముద్దులఆట మొదట్లోసాగింది. లేత మీసాలు మొలిచే యౌవనపు నాటకం నడి వయస్సులో సాగింది. ముసలితనమనే వార్ధక్య నాటకం చివరిలో సాగింది. కానీ ఓ చెన్నమల్లికార్జునానీ చూపు నాపైపడగానే, ఈ సమస్త జగత్తునాటకం ముగిసిపోయింది చూడు!

13.

తెలుగు లిపి:

అక్కియిల్లాదతుషక్కె అగ్గవణియనెరెదడె
అదెందింగె బెళెదు ఫలవప్పుదయ్యా,
అరివిల్లాదవరిగెఆచారవిద్దడె
అరకెగెట్టుసుఖవెందప్పుదయ్యా,
హొరెద పరిమళ స్థిరవాగబల్లుదె
ఎన్నదేవ చెన్నమల్లికార్జునననరియదావరిగె
ఆచారవిల్ల కాణిరణ్ణా|

తెలుగు భావం:

బియ్యం లేని వట్టి పొట్టుకునీళ్ళు పోసి చల్లితే అది ఎప్పటికైనా మొలకెత్తి పండుతుందా? ఆత్మజ్ఞానంలేనివారు ఆచారాలు పాటిస్తే వారికది ఏ రకంగా సుఖాన్ని ఇస్తుంది? పూసిన సువాసన శాశ్వతంగా నిలిచి ఉంటుందా? నా దేవుడైన చెన్నమల్లికార్జునుడినితెలుసుకోలేనివారికి ఎంత ఆచారం ఉన్నా అది వ్యర్థమే సోదరులారా!

14.

తెలుగు లిపి:

అగ్ని సర్వవ్యాపకనాగిరువంతె,
చిద్వహ్నిరూపనాద శివను సర్వవ్యాపకనాగిర్పను.
హృదయకమలవు ముకురదోపాదియల్లి ప్రకాశిసుతిర్దపుదు.
ఆ కన్నడియోపాదియ హృదయకమలదల్లి
వ్యాపకనాద శివను,
ఆత్మనెనిసికొండు ప్రతిబింబిసుతిర్దవను.
వేదోపనిషద్గాయత్రిప్రసిద్ధవాదీ రహస్యవ,
గురూపదేశదిం తెలివుదయ్యా శ్రీ
చెన్నమల్లికార్జునదేవా

**తెలుగు భావం:**

అగ్ని సమస్త వస్తువులలోవ్యాపించి ఉన్నట్లే, జ్ఞానాగ్నిరూపుడైన శివుడు సర్వవ్యాపియైఉన్నాడు. మన హృదయ కమలము అద్దం వలె ప్రకాశిస్తూఉంటుంది. ఆ అద్దం లాంటి హృదయ కమలంలో వ్యాపకుడైన శివుడు ఆత్మ రూపంలో ప్రతిబింబిస్తాడు. వేదాలు, ఉపనిషత్తులు గాయత్రీ మంత్రాలలో ప్రసిద్ధమైనఈ రహస్యాన్ని గురూపదేశం ద్వారానే తెలుసుకోవాలి ఓ శ్రీ చెన్నమల్లికార్జునదేవా

**15.**

**తెలుగు లిపి:**

అఘటిత ఘటితన ఒలవిన శిశు
కట్టిదెను జగక్కె బిరిదను.
కామ క్రోధ లోభ మోహ మద మత్సరం గళిగె
ఇక్కిదెను కాలలి తొడరను.
గురుకృపెయెంబ తిగురనిక్కి
మహాశరణెంబ తిలకవనిక్కి
నిన్న కొలువె గెలువె శివశరణెంబ అలగ కొండు.

ಬಿಡು ಬಿಡು ಕರ್ಮವೆ, ನಿನ್ನ ಕೊಲ್ಲದೆ ಮಾಣೆನು.
ಕೆಡಹಿಸಿಕೊಳ್ಳದೆನ್ನ ನುಡಿಯ ಕೇಳಾ.
ಕೆಡದ ಶಿವಶರಣೆಂಬ ಅಲಗನೆ ಕೊಂಡು
ನಿನ್ನ ಕೊಲುವೆ ಗೆಲುವೆ ನಾನು.
ಬ್ರಹ್ಮಪಾಶವೆಂಬ ಕಳನನೆ ಸವರಿ,
ವಿಷ್ಣುಮಾಯೆಯೆಂಬ ಎಡೆಗೋಲನೆ ನೂಕಿ,
ಎನ್ನೊಡೆಯ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಯ್ಯ
ತಲೆದೂಗಲಿ ಕಾದುವೆನು ನಾನು.

తెలుగు భావం:

అసాధ్యమైనవాటిని సాధ్యం చేసే ఆ పరమేశ్వరుడి ప్రేమ పుత్రికను నేను. జగత్తుకుఎదురొడ్డి నిలిచాను. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే అరిషడ్వర్గాలకాళ్ళకు సంకెళ్ళు వేశాను. గురుకృప అనే రక్షణను పొంది, మహాశరణురాలిననే తిలకాన్ని ధరించాను. శివశరణు అనే కత్తిని పట్టుకొని ఓ కర్మమా! నిన్ను సంహరిస్తాను, గెలుస్తాను నన్ను పడగొట్టలేవు, నా మాట విను! నశించని శివభక్తి అనే కత్తితో నిన్ను ఓడిస్తాను బ్రహ్మపాశమనే బంధాన్ని తెంచి, విష్ణుమాయ అనే అడ్డంకిని తోసివేసి, నా ప్రభువైన చెన్నమల్లికార్జునుడుమెచ్చేలా నేను పోరాడతాను.

16.
తెలుగు లిపి:

ಅತ್ತೆ ಮಾಯೆ, ಮಾವ ಸಂಸಾರಿ,
ಮೂವರು ಮೈದುನರಘುಲಿಯಂತವದಿರು,
ನಾಲ್ವರು ನಗೆವೆಣ್ಣುಕೇಳು ಕೆಳದಿ.
ಐವರು ಭಾವದಿರನೊಯ್ವ ದೈವವಿಲ್ಲ
ಆರು ಪ್ರಜೆಯತ್ತಿಗೆಯರ ಮೀರಲಾರೆನು.
ತಾಯೆ, ಹೇಳುವಡೆ ಏಳು ಪ್ರಜೆ ತೊತ್ತಿರ ಕಾಹು.
ಕರ್ಮವೆಂಬ ಗಂಡನ ಬಾಯ ತೊಣೆದು,
ಹಾದರವನಾಡುವೆನು ಹರನಕೊಡೆ.

మనవెంబ సఖియ ప్రసాదదింద
అనుభావవ కలితెను శివనొడనె
కరచెలువ శ్రీశైల చెన్నమల్లికార్జుననెంబ
సజ్జన గండన మాడికొండె.

తెలుగు భావం:

వినవే చెలియా! మాయ నా అత్త, సంసారము నా మామ. ముగ్గురుమరుదులు (గుణాలు) పులుల వంటివారు. నలుగురు కోడళ్ళు (బుద్ధులు) నవ్వులపాలు చేసేవారు. ఐదుగురు భావమరుదులను (పంచేంద్రియాలు) అదుపు చేసే దేవుడే లేడు. ఆరుగురు అక్కచెల్లెళ్ళను (ఆరు వికారాలు) దాటలేకపోతున్నాను. ఏడుగురు దాసీలు (సప్త ధాతువులు) నన్ను చుట్టుముట్టారు. ఇదంతా కాదని కర్మ అనే నా పూర్వపు భర్త నోరు మూసి, హరుడితో దొంగ ప్రేమ (పరమాత్మతో దివ్య బంధం) సాగిస్తున్నాను మనస్సు అనే చెలికత్తె సహాయంతో శివుడితో దివ్య అనుభూతిని నేర్చుకున్నాను. అత్యంత సుందరుడైన శ్రీశైల చెన్నమల్లికార్జునుడిని ఉత్తముడైన నా నిజమైన భర్తగా చేసుకున్నాను.

17.

తెలుగు లిపి:

అనుతాపదొడలిందె బంద నోవనుంబవరు
ఒడలొ, ప్రాణవొ, ఆరు హేళా
ఎన్నొడలింగె నీను ప్రాణవాద బళిక,
ఎన్న ఒడల సుఖ దుఃఖవార తాగువుదు హేళయ్యా ?
చెన్నమల్లికార్జునయ్యా
ఎన్న నొంద నోవు, బెంద బేగె,
నిమ్మ తా గదె హోహుదె అయ్యా .

తెలుగు భావం:

పశ్చాత్తాపంతో కుమిలిపోయే శరీర బాధను అనుభవించేది దేహమా? ప్రాణమా? ఎవరైనా చెప్పండి. నా దేహానికి నీవే ప్రాణమైనతర్వాత, నా శరీరం పొందే సుఖదుఃఖాలు ఎవరికి తగులుతాయి చెప్పు? ఓ చెన్నమల్లికార్జునయ్యా నాకున్న వేదన, నా గుండెల్లోరగిలే మంట నీకు తగలకుండా పోతుందా చెప్పు ప్రభువు?

18.

తెలుగు లిపి:

అన్నవ నీడువరింగె ధాన్యవెసెవ లోక.
అర్థవ కొడువరింగె పాషాణవెసెవ లోక.
హెణ్ణహొన్ను మణ్ణమూరనూ
కణ్ణినలి నోడి, కివియలి కేళి,
కైయలి ముట్టి, మాడువ భక్తి
సణ్ణవర సమారాధనెయాయిత్తు
తన్ననిత్తుతుష్టివడెవరనెనగె తోరా
శ్రీగిరి చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

ఈ లోకం అన్నం పెట్టేవారివైపే ధాన్యం విసురుతుంది. ధనం ఇచ్చేవారిపైనే రాళ్ళు విసురుతుంది. కాంత, కనక, కారము (స్త్రీ, ధనం, నేల) అనే మూడింటిని కళ్ళతో చూస్తూ చెవులతో వింటూ, చేతులతో తాకుతూ చేసే భక్తి చాలా అల్పమైనభక్తి అవుతుంది. తన్నే తాను పరమాత్మకు సమర్పించుకొని తృప్తి పొందే నిజమైనభక్తుడిని నాకు చూపించు ఓ శ్రీగిరి చెన్నమల్లికార్జునా

19.

తెలుగు లిపి:

అనిమిషనల్లమయ్య, మరుళశంకరయ్య,

కోలశాంతయ్య, మాదార ధూళయ్య,
మిండమల్లినాథ, చెన్నబసవణ్ణ,
చేరమరాయ, తెలుగు జొమ్మణ్ణ, కిన్నరయ్య,
హలాయుధ, దాసిమయ్య, భండారి, బసవరాజు ముఖ్యవాద
చెన్నమల్లికార్జునశరణరిగె నమో నమో ఎంబెను.

తెలుగు భావం:

అనిమిషయ్య, అల్లమప్రభు, మరుళశంకరయ్య, కోలశాంతయ్య, మాదార ధూళయ్య, మిండమల్లినాథ, చెన్నబసవణ్ణ, చేరమరాయ, తెలుగు జొమ్మణ్ణ, కిన్నరయ్య, హలాయుధ, దాసిమయ్య, భండారి బసవరాజు మొదలైన చెన్నమల్లికార్జునుడిదివ్య శరణులందరికీ ఇవే నా అనంత ప్రణామాలు!

20.

తెలుగు లిపి:

అపార ఘనగంభీరద అంబుధియల్లి
తారాపథవం నోడి నడెయె,
ఛైత్రదింద ద్వీప ద్వీపాంతరక్కె
సకల పదార్థవనెయ్దిసువుదు
ఎన్న దేవ చెన్నమల్లికార్జునయ్యన
సమీప తూర్యసంభాషణెయనరిదడె
మున్నినిల్లిగెయ్దిసువుదు

తెలుగు భావం:

అపారమైనగంభీర సముద్రంలో ఆకాశ చుక్కల మార్గాన్నిచూస్తూఓడలో పయనిస్తే, ఆ నావ మనల్ని రకరకాల ద్వీపాలకు చేర్చి సమస్త వస్తువులనుఅందిస్తుంది అలాగే నా దేవుడైన చెన్నమల్లికార్జునుడితోజరిపే 'తూర్య సంభాషణ' (అత్యున్నత ఆధ్యాత్మిక స్థితిలో జరిపే రహస్య

సంభాషణ) గురించిన జ్ఞానంకలిగి ఉంటే, అది మనల్ని నేరుగా ముక్తి మార్గానికి పరమాత్మ సన్నిధికి చేరుస్తుంది.

21.

తెలుగు లిపి:

అమృతవనుంబ శిశువింగె విషవనూడువరె అయ్యా,
నెళల తంపినల్లి బెళెద ససిగె ఉరియ బేలియ కట్టువరెఅయ్యా,
చెన్నమల్లికార్జునయ్యా
నిమ్మ కరుణద కందనొడనె
సూనెగారర మాటనాడిసువరె అయ్యా,

తెలుగు భావం:

అమృతాన్ని తాగే బిడ్డకు ఎవరైనా విషం తినిపిస్తారా ప్రభువూ? నీడ నిచ్చే చల్లదనంలో పెరిగే మొక్కకు నిప్పుతో కంచె కడతారా? ఓ చెన్నమల్లికార్జునయ్యానీ కరుణను పొందిన నీ బిడ్డతో కసాయివాళ్ళను (దుష్టులను) మాట్లాడిస్తారాచెప్పయ్యా?

22.

తెలుగు లిపి:

అమేధ్యద మడికె, మూత్రద కుడికె,
ఎలువిన తడికె, కీవిన హడికె,
సుడలీ దేహవ ; ఒడలువిడిదు కెడదిరు,
చెన్నమల్లికార్జుననరియదమరుళె.

తెలుగు భావం:

ఈ దేహం మలమూత్రాల కుండ, ఎముకల తడక, చీముతో నిండిన బుట్ట వంటిది. అజ్ఞానివైన మానవుడా! ఇటువంటి దేహాన్ని పట్టుకుని నాశనం కాకు. దేహంతో మోహపడకుండా చెన్నమల్లికార్జునుడిని తెలుసుకోకుండా వ్యర్థంగా మునిగిపోకు.

23.

తెలుగు లిపి:

అయ్యా, కత్తలెయ కళెదుళిద సత్యశరణర
పరియనేంబెనయ్యా,
ఘనవనొళకొండ మనద మహానుభావిగళ
బళివిడిదు బదుకువెనయ్యా.
అయ్యా, నిన్నల్లి నిందు బేరొందరియద
లింగసుఖిగళ సంగదల్లి దినవ కళెయిసయ్యా
చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యా! అజ్ఞానమనేచీకటిని తొలగించుకున్న సత్య శరణుల దివ్య స్థితిని ఏమని వర్ణించను? పరమాత్మనే తమ మనస్సులో నింపుకున్న ఆ మహానుభావులను అనుసరించి నేను జీవిస్తానయ్యా ఓ చెన్నమల్లికార్జునా నీలోనే లీనమైమరొకటి ఎరుగని ఆ లింగసుఖుల (శివభక్తుల) సాంగత్యంలో నా కాలాన్ని గడపనివ్వు స్వామీ!

24.

తెలుగు లిపి:

అయ్యా, చిదంగ చిద్ఘనలింగ
శక్తి భక్తి హస్త ముఖ పదార్థ ప్రసాద
ఎంబివాదియాద సమస్త సకీలంగళ నెలె కెలెయరియదె,
జిహ్వాలంపటక్కె ఆహ్వానిసి, గుహ్యాలంపటక్కె విసర్జిసి,

సకలేంద్రియముఖదల్లి మోహియాగి,
సద్గురుకరుణామృతరసతానెందరియదె
బరిదె భక్త మాహేశ్వర ప్రసాది ప్రాణలింగి శరణ ఐక్య
గురుచరపరవెందు బొగెయువ కున్నిగళ నోడి
ఎన్న మన బెరగు నిబ్బెరగు ఆయిత్తయ్యా,
చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యా! చిదంగం, చిద్ఘనలింగం, శక్తి, భక్తి, హస్తం, ముఖం, పదార్థం, ప్రసాదం అనే సమస్త ఆధ్యాత్మిక తత్త్వాల అంతరార్థాన్నితెలుసుకోకుండా, కేవలం నాలుక రుచులకు లోనై, కామ వికారాల్లోమునిగిపోతూ, సద్గురువుఇచ్చిన కరుణామృత రసాన్ని గ్రహించలేక, వృథాగా తామే భక్తులమని, మాహేశ్వరులమని, ప్రసాదులమని, ప్రాణలింగులమని, శరణులమని, ఐక్యులమని పిలుచుకునే అహంకారులను (కుక్కల లాంటివారిని) చూసి నా మనస్సు ఆశ్చర్యంతో నిశ్చేష్టమైపోయిందయ్యాచెన్నమల్లికార్జునా

25.

తెలుగు లిపి:

అయ్యా, తన్న తానరియబేకల్లదె,
తన్నల్లి అరివు స్వయవాగిరలు అన్యరల్లి కేళలుంటె
చెన్నమల్లికార్జునా
నీనరివాగి ఎనగె ముందుదోరిద కారణ
నిమ్మింద నిమ్మనరివెను.

తెలుగు భావం:

అయ్యా! ఎవరికి వారే తమను తాము తెలుసుకోవాలి గానీ, స్వయంగా తనలోనే జ్ఞానం ఉన్నప్పుడు ఇతరులను అడగడం దేనికి? ఓ చెన్నమల్లికార్జునానీవే స్వయంగా జ్ఞానమైనా ముందు నిలిచావు కాబట్టి, నీ కరుణ వల్లే నిన్ను నేను తెలుసుకుంటున్నాను!

26.

తెలుగు లిపి:

అయ్యా, నిన్న ముట్టి ముట్టదెన్న మన నోడా.
బిచ్చి బీసరవాయిత్తెన్న మన.
హాళల సుంకిగనంతె హొదకుళిగొండిత్తెన్న మన.
ఎరడెంబుద మరెదు బరడాగదెన్న మన.
నీను అనప్ప పరియెంతు హేళా, చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యా! నా మనస్సు నిన్ను స్పృశించి స్పృశించనట్లుతల్లడిల్లుతోందిమూడు. కలవరపడి ఆందోళన చెందుతోంది. ఊరి పన్నులు వసూలు చేసే సుంకరి లాగా నా మనస్సు నిత్యం లాభనష్టాల పోరాటంలో మునిగిపోయింది. అద్వైతంలో లీనమవకుండా ఎండిపోతోంది. చెన్నమల్లికార్జునా నేను నీవుగా, నీవు నేనుగా మారే మార్గం ఎలాగో చెప్పు ప్రభువూ?

27.

తెలుగు లిపి:

అయ్యా, నిమ్మ శరణర బరవింగె
గుడి తోరణవ కట్టువె
అయ్యా, నిమ్మ శరణర బరవింగె
ముడుహినల్లి పట్టవ కట్టువె
అయ్యా, నిమ్మ శరణరెన్న మనెగె బందడె,
అవర శ్రీపాదవనెన్న హృదయదల్లి బగెదిట్టుకొంబె

కాణా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యా! నీ శరణుల ఆగమనం కోసం గుమ్మాలకు తోరణాలు కడతాను. నీ భక్తులరాక కోసం నా శిరస్సుపై కిరీటంలా గౌరవాన్ని ధరిస్తాను ఓ చెన్నమల్లికార్జునా నీ శరణులు నా ఇంటికి వస్తే, వారి దివ్య పాదాలను నా హృదయంలో భద్రంగా నిలువుకుంటాను చూడయ్యా!

28.

తెలుగు లిపి:

అయ్యా, నిమ్మ శరణరు మెట్టిద ధరె పావనవయ్యా.
అయ్యా, నిమ్మ శరణరిద్ద పురవె కైలాసపురవయ్యా.
అయ్యా, నిమ్మ శరణరు నిందుదె నిజనివాసవయ్యా.
చెన్నమల్లికార్జయ్యా ,
నిమ్మ శరణనిద్ద క్షేత్ర అవిముక్త క్షేత్రవాగి,
ఆను శరణన శ్రీపాదక్కె
నమో నమో ఎనుతిర్దెను.

తెలుగు భావం:

అయ్యా! నీ శరణులు అడుగుపెట్టిన నేల అత్యంత పావనమైనది నీ భక్తులు నివసించే ఊరే సాక్షాత్తు కైలాస పురం. వారు నిలిచే చోటే నిజమైన పరమ నివాసం. ఓ చెన్నమల్లికార్జునయ్యా నీ శరణుడు ఉన్న ప్రదేశం కాశీ క్షేత్రంతో సమానం (అవిముక్త క్షేత్రం). అందుకే ఆ శరణుల శ్రీపాదాలకు నిత్యం నమో నమో అని ప్రణమిల్లుతున్నాను

29.

తెలుగు లిపి:

అయ్యా, నిమ్మ సజ్జన సద్భక్తర కండెనాగి,
ఎన్న కంగళ పటల హరియిత్తిందు.
అయ్యా, నిమ్మ సజ్జనసద్భక్తర శ్రీచరణక్కెరగిదెనాగి,
ఎన్న హణెయ లిఖిత తొడెయిత్తిందు.
చెన్నమల్లికార్జయ్యా ,
నిమ్మ శరణర పాదవ కండు
మిగె మిగె నమో నమో ఎనుతిర్దెనయ్యా.

తెలుగు భావం:

అయ్యా! నీ ఉత్తములైన సద్భక్తులనుదర్శించగానే నా కళ్ళను కప్పిన అజ్ఞానపుపొరలు తొలగిపోయాయి. నీ శరణుల శ్రీచరణాలకు నమస్కరించగానే నా నొసటి రాత (కర్మఫలం) తుడిచిపెట్టుకుపోయిందిఓ చెన్నమల్లికార్జునయ్యానీ శరణుల పాదాలను చూసి మళ్ళీ మళ్ళీ నమస్కారాలు అర్పిస్తున్నానయ్యా!

30.

తెలుగు లిపి:

అయ్యా, నీను కేళిదడె కేళు, కేళదడె మాణు
ఆను నిన్న హాడిదల్లదె సైరిసలారెనయ్యా.
అయ్యా, నీను నోడిదడె నోడు, నోడదడె మాణు
ఆను నిన్న నోడి హిగ్గి హారైసిదల్లదె సైరిసలారెనయ్యా.
అయ్యా, నీను మచ్చిదెడె మచ్చు, మచ్చదడె మాణు
ఆను నిన్ననప్పిదల్లదె సైరిసలారెనయ్యా.
అయ్యా, నీను ఒలిదడె ఒలి, ఒలియదడె మాణు
ఆను నిన్న పూజిసిదల్లదె సైరిసలారెనయ్యా.
చెన్నమల్లికార్జయ్యా , ఆను నిమ్మనర్చిసి పూజిసి
హరుషదొళోలాడువెనయ్యా.

తెలుగు భావం:

అయ్యా! నీవు వింటే విను, వినకపోతే మానెయ్; నిన్ను కీర్తించకుండా నేనుండలేనయ్యా! నీవు చూస్తే చూడు, చూడకపోతే మానెయ్; నిన్ను చూసి ఉప్పొంగిపోకుండా నేనుండలేనయ్యా! నీవు మెచ్చితే మెచ్చు, మెచ్చకపోతే మానెయ్; నిన్ను ఆలింగనం చేసుకోకుండా ఉండలేనయ్యా! నీవు కరుణిస్తే కరుణించు, కరుణించకపోతే మానెయ్; నిన్ను పూజించకుండా నేనుండలేనయ్యా! ఓ చెన్నమల్లికార్జునయ్యానిన్ను పూజించి అర్చించి ఆనందంలో తేలియాడతాను స్వామీ!

31.

తెలుగు లిపి:

అయ్యా, నీనెన్న మొరెయనాలిసిడాలీసు,
ఆలిసదిర్దడె మాణు.
అయ్యా, నీనెన్న దుఃఖవ నోడిడడె నోడు,
నోడదిర్దడె మాణు.
నినగిదు విధియె?
నీనొల్లదడె ఆనొలిసువ పరియెంతయ్యా?
మనవెళసి మారువోగి మరెవొక్కడె
కొంబ పరియెంతయ్యా
చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యా! నీవు నా మొరను వింటే విను, వినకపోతే మానెయ్. నీవు నా దుఃఖాన్ని చూస్తే చూడు, చూడకపోతే మానెయ్. నీకు ఇదేమైనాతప్పనిసరి విధినా? నీవు నన్ను అంగీకరించకపోతే నిన్ను ప్రసన్నం చేసుకునే మార్గం ఏముందయ్యా? నా మనస్సు నిన్నే కోరుకొని, నీకే తన్ను తాను అమ్ముకొని, నీ శరణు కోరినప్పుడు నన్ను చేర్చుకునే మార్గం ఏంటయ్యా చెన్నమల్లికార్జునా

32.

తెలుగు లిపి:

అయ్యా, విరక్త విరక్తరెందేనొ
విరక్తియ మాటనాడువరల్లదె విరక్తికె ఎల్లరిగెల్లియదొ
కైయొళగణ ఓలె, కంకుళొళగణ సంపుట, బాయొళగణ మాతు.
పుణ్యవిల్లపాపవిల్ల కర్మవిల్లధర్మవిల్ల
సత్యవిల్లఅసత్యవిల్లవెందుమాటనాడుతిప్పరు.
అదేంతెందడె కంగళ నోట హింగదన్నక్క, కైయొళగణ బెరటు నిల్లదన్నక్క,
హృదయద కామ ఉడుగదన్నక్క
విరక్తికె ఎల్లరిగెల్లియదొ
బల్ల విరక్తన హృదయవుదకదొళగణ గుండినల్లి
మాణిక్యద ప్రభెయ కండవరారో కండాతంగె కంగళల్లి నోడిద
సర్వవస్తుగళుఆ లింగక్కర్పిత.
ఆ లింగవ కండాతంగె, కర్ణదల్లి కేళిద ఆగమ
పురాణంగళు ఆ లింగక్కర్పిత.
ఆ లింగవ కండాతంగె జిహ్వెయల్లి రుచిసిద
పదార్థంగళు ఆ లింగక్కర్పిత.
అదేంతెందడె అంగవూ లింగవూ ఏకీభవిసిదడె
అవంగె పుణ్యవిల్లపాపవిల్ల
కర్మవిల్ల ధర్మవిల్ల,సత్యవిల్ల అసత్యవిల్ల.
అదేంతెందడె బందుద లింగక్కె కొట్టనాగి, బారదుద బయసనాగి.
అంగనెయరు బందు కామితార్థదింద తన్ననప్పిదడె
తా మహాలింగవనప్పువనాగి,
అవంగె ముఖ బేరల్లదె, ఆత్మనెల్లాఒందె.
అదక్కె జగవు పాప పుణ్యవెందు మాటనాడుతిప్పరు.
అదేంతెందడె శివంగె తాయియిల్లా భువనక్కె బెలెయిల్లా
తరు గిరి గహ్వలక్కె మనెయిల్లా

లింగవనొడగూడిద విరక్తంగె పుణ్య పాపవిల్ల కాణా

చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యా! 'విరక్తులు, విరక్తులు' అని పెద్దగా విరక్తి మాటలు మాట్లాడుతారేతప్ప అందరికీ నిజమైన విరక్తి ఎక్కడిది? చేతిలో తాళపత్రాలు, చంకలో జపసంపుటం, నోటినిండా పొడి మాటలు! "పుణ్యం లేదు, పాపం లేదు, కర్మ లేదు, ధర్మం లేదు, సత్యం లేదు, అసత్యం లేదు" అని వ్యర్థంగా వాదిస్తుంటారు కానీ కంటి చూపులోని వ్యామోహం పోనంతవరకు, చేతిలోని చపలత్వం ఆగనంతవరకు, హృదయములోని కామవాసన సమయనంతవరకు అందరికీ విరక్తి ఎలా సాధ్యమవుతుంది?

నిజమైనవిరక్తుడిహృదయమనే లోతైన నీటిలోని మాణిక్య కాంతిని ఎవరైనా దర్శించగలరా? అలా లింగాన్ని దర్శించిన జ్ఞానికికంటికి కనిపించే సమస్త వస్తువులుఆ లింగానికే అర్పితమవుతాయి. చెవులతో వినే ఆగమాలు, పురాణాలు ఆ లింగానికే అర్పితమవుతాయి. నాలుకతో రుచి చూసే సమస్త పదార్థాలుఆ లింగానికే సమర్పితమవుతాయి. ఎందుకంటే దేహము, లింగము ఏకమైనప్పుడుఅతనికి పాపపుణ్యాలు, కర్మధర్మాలు, సదసత్తులబంధం ఉండవు.

వచ్చినదానిని లింగానికి సమర్పిస్తాడుతప్ప రానిదానిని ఆశించడు. కామినులు వచ్చి కోరికతో ఆలింగనం చేసుకున్నా, తాను మాత్రం మహా లింగాన్నే ఆలింగనం చేసుకుంటున్న భావనలో ఉంటాడు. అతనికి బాహ్య ముఖం వేరైనా ఆత్మ అంతా ఒకటే. జగత్తుఇవన్నీ తెలియక పాపపుణ్యాలని మాట్లాడుతుంది శివుడికి తల్లి లేనట్లే, భూమికి వెల లేనట్లే, చెట్లకు, కొండలకు, గుహలకు ప్రత్యేకంగా ఇల్లులేనట్లే—లింగంతో ఐక్యమైననిజమైనవిరక్తుడికిపాపపుణ్యాల బంధమే ఉండదు చూడు ఓ చెన్నమల్లికార్జునా

33.

తెలుగు లిపి:

అయ్యా, సదాచార సద్భక్తి సత్క్రియా సమ్యక్జ్ఞానసద్వర్తనె
సగుణ నిర్గుణనిజగుణ సచ్చరిత్ర సద్భావ
అక్రోధ సత్యవచన శమెదమె భవిభక్త భేద
సత్ పాత్రద్రవ్యార్పణ గౌరవబుద్ధి లింగలీయ జంగమానుభావ
దశవిధపాడోదక ఏకాదశప్రసాద షోడశభక్తి నిర్వాహ,
త్రివిధ షడ్విధ నవవిధ లింగార్చనె,
త్రివిధ షడ్విధ నవవిధ జప,
త్రివిధ షడ్విధ నవవిధ లింగార్పణ.
చిద్విభూతి స్నాన ధూళన ధారణ, సర్వాంగదల్లి చిద్రుద్రాక్షిధారణ,
తా మాడువ సత్యకాయక,
తా బేడువ సద్భక్తి భిక్ష, తా కొట్టుకొంబ భేద,
తానాచరిసువ సత్య నడెనుడి, తా నింద నిర్వాణపద.
ఇంతీ బత్తీస నెలెకెలెగళ సద్గురుముఖదిందరిద
బసవ మొదలాద సమస్త గణంగళెల్లాప్రమథ
నిరాభారి వీరశైవ సన్మార్గవిడిదాచరిసిదరు నోడా.
ఇంతు ప్రమథగణవాచరిసిద
సత్య సన్మార్గవరియద మూఢ అధమరనెంతు
శివశక్తి శివభక్త శివజంగమవెంబెనయ్యా
చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యా! సదాచారం, సద్భక్తి, సత్క్రియ, సమ్యక్జ్ఞానం సద్వర్తన, సగుణ-నిర్గుణనిజగుణాలు, సచ్చరిత్ర, సద్భావం, అక్రోధం, సత్యవాక్కు, శమదమాలు, భవి-భక్త భేదజ్ఞానం పాత్రునికి ద్రవ్యార్పణ, గౌరవబుద్ధి, లింగలీనత్వం, జంగమానుభూతి, పది రకాల పాదోదకాలు, పదకొండు రకాల ప్రసాదాలు, పదహారు రకాల భక్తి నిర్వహణలు, ముప్పేటల (3, 6, 9 రకాల) లింగార్చన, జపము, లింగార్పణలు, జ్ఞానవిభూతి స్నాన ధారణలు, సర్వాంగాల్లోరుద్రాక్ష ధారణ, సత్యమైన కాయకం (కాయకవే కైలాసం), సద్భక్తి భిక్ష, సత్య ప్రవర్తన, నిర్వాణ పదం—ఈ ముప్పై రెండు

(32) ఆధ్యాత్మిక నెలువులను సద్గురుముఖంగా తెలుసుకొని బసవణ్ణ మొదలైన ప్రమథ గణాలందరూ వీరశైవ సన్మార్గాన్ని ఆచరించారు.

ఈ ప్రమథులు నడిచిన సత్య మార్గాన్ని ఎరుగని మూఢులను, అధములను శివశక్తి అని, శివభక్తులని శివజంగములని ఏ ముఖంతో అనగలనయ్యా చెన్నమల్లికార్జునా

34.

తెలుగు లిపి:

అయ్యా, సర్వమూలాహంకారవిడిదు
కులభ్రమె ఛలభ్రమె జాతిభ్రమె,
నామ వర్ణ ఆశ్రమ మత శాస్త్రభ్రమె,
తర్కభ్రమె రాజ్యభ్రమె, ధన ధాన్య పుత్ర మిత్రభ్రమె,
ఐశ్వర్య త్యాగ భోగ యోగభ్రమె,
కాయ కరణ విషయభ్రమె,
వాయు మన భావ జీవ మోహభ్రమె,
నాహం కోహం సోహం మాయాభ్రమె మొదలాద
బత్తీస పాశభ్రమితరాగి తొళలువ వేషధారిగళ కండు
శివశక్తి శివభక్త శివప్రసాది శివశరణ శివైక్య
శివజంగమవెందు నుడియలారదె ఎన్న మన నాచి
నిమ్మడిగాభిముఖవాయిత్తయ్యా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అయ్యా! సమస్త అహంకారాన్ని పట్టుకొని కుల భ్రమ, ఛల భ్రమ, జాతి భ్రమ, నామ-వర్ణ-ఆశ్రమ-మత-శాస్త్ర భ్రమలు, తర్క భ్రమ, రాజ్య భ్రమ, ధన-ధాన్య-పుత్ర-మిత్ర భ్రమలు, ఐశ్వర్య-త్యాగ-భోగ-యోగ భ్రమలు, కాయ-కరణ-విషయ భ్రమలు, వాయు-మనస్సు-భావ-జీవ-మోహ భ్రమలు, "నాహం, కోహం, సోహం" అనే మాయా భ్రమలు అనే ముప్పై రెండు (32) బంధాలలో (పాశాలలో) తిరుగుతూ తల్లడిల్లే వేషధారులను చూసి... వారిని శివశక్తి అని, శివభక్తుడని

శివప్రసాది అని, శివశరణుడని, శివైక్యుడని, శివజంగముడని అనడానికి నా మనస్సు సిగ్గుపడుతోందిఅందుకే నా మనస్సు వారిని వదిలి నీ దివ్య పాదాల వైపే మళ్ళిందయ్యా చెన్నమల్లికార్జునా

35.

తెలుగు లిపి:

అయ్యా, నిమ్మ అనుభావిగళ సంగదింద
ఎన్న తను శుద్ధవాయిత్తు
అయ్యా, నిమ్మ అనుభావిగళ సంగదింద
ఎన్న మన శుద్ధవాయిత్తు
అయ్యా, నిమ్మ అనుభావిగళ సంగదింద
ఎన్న ప్రాణ శుద్ధవాయిత్తు
అయ్యా, నిమ్మ అనుభావిగళు
ఎన్న ఒరెదొరెదు ఆగుమాడిద కారణ
చెన్నమల్లికార్జయ్యా , నిమగాను తొడిగెయాదెను.

తెలుగు భావం:

అయ్యా! నీ ఆధ్యాత్మిక అనుభూతిపరులైన శరణుల సాంగత్యం వల్ల నా దేహం పవిత్రమైందినీ శరణుల సంగాత్యం వల్ల నా మనస్సు పవిత్రమైందినీ శరణుల సంగాత్యం వల్ల నా ప్రాణం పవిత్రమైందిఓ చెన్నమల్లికార్జునయ్యానీ భక్తులునన్ను నూరి నూరి, రాటుదేల్చి సంస్కరించడం వల్లే నేను నీకు దివ్యమైనఆభరణంగా మారానయ్యా!

36.

తెలుగు లిపి:

అయ్యా, నిమ్మ శరణర కూడిద
సుఖవనుపమెగె తరబారదయ్యా.

అయ్యా, నిమ్మ మహంతర కూడి అగలువు ధావతిగింత
సావుదే కరలేసయ్యా.
చెన్నమల్లికార్జయ్యా ,
నిమ్మనరుహిద మహిమరనగలి
ఆను నిల్లలారెనయ్యా.

తెలుగు భావం:

అయ్యా! నీ శరణులతో కూడి ఉండే ఆనందాన్ని దేనితోనూ పోల్చలేమయ్యా. నీ మహానుభావులైన భక్తులనుకలిసి, మళ్ళీ వారిని విడిపోయే వేదనను అనుభవించేకంటే చావడమే ఎంతో మేలయ్యా! ఓ చెన్నమల్లికార్జునయ్యా!నిన్ను నాకు ఎరుక పరిచిన ఆ దివ్య పురుషులను విడిచి నేను క్షణకాలం కూడా జీవించలేనయ్యా!

37.

తెలుగు లిపి:

అరలుగొండ కెరెగె తొరెబందు హొయ్దంతాయిత్తు
బరలుగొండ ససిగె మళె సురిదంతాయిత్తునోడా ఇందెనగె.
ఇహద సుఖ పరద గతి నడెదు బందంతాయిత్తునోడా ఎనగె.
చెన్నమల్లికార్జయ్యా ,
గురుపాదవ కండు ధన్యళాదె నోడా.

తెలుగు భావం:

ఎండిపోయిన చెరువులోకి కొండవాగు వచ్చి చేరినట్లయింది. ఎండిపోతున్న మొక్కపై వర్షం కురిసినట్లయింది ఈనాడు నాకు. ఇహలోక సుఖం, పరలోక ముక్తి మార్గం రెండూ నడుచుకుంటూ నా ముందుకు వచ్చినట్లయింది. ఓ చెన్నమల్లికార్జునయ్యా!నా సద్గురువు పాదాలను దర్శించి నేను ధన్యురాలినయ్యాను చూడు!

38.

తెలుగు లిపి:

అరసి తొళలిదడిల్ల, హరసి బళలిదడిల్ల,
బయసి హొక్కడిల్ల, తపస్సు మాడిదడిల్ల.
అదు తానహ కాలక్కల్లదె సాధ్యవాగదు.
శివనొలిదల్లదె కైగూడదు. చెన్నమల్లికార్జుననెనగొలిదనాగి
నాను శరణర శ్రీపాదవ కండు బదుకిదెను.

తెలుగు భావం:

వెతికి అలసిపోయినా దొరకదు, దేవుళ్ళను వేడుకొని తల్లడిల్లినాలభించదు, ఆశించి వెంటపడినా దక్కదు, వట్టి తపస్సులు చేసినా సిద్ధించదు. సమయం వచ్చినప్పుడే అది సాధ్యమవుతుంది. ఆ శివుడి కరుణ లభించినప్పుడే కార్యరూపం దాల్చుతుంది. చెన్నమల్లికార్జునుడునన్ను కరుణించాడు కాబట్టే, నేను ఆయన శరణుల శ్రీపాదాలను దర్శించి నా జీవితాన్ని ధన్యం చేసుకున్నాను.

39.

తెలుగు లిపి:

అరసి మొరెవొక్కడె కావు గురువె,
జయ జయ గురువె,
ఆరూ అరియద బయలొళగె బయలాగి నింద నిలవ
హిడిదెన్న కరదల్లి తోరద గురువె,
చెన్నమల్లికార్జునగురువె, జయ జయ గురువె.

తెలుగు భావం:

వెతుక్కుంటూ వచ్చి శరణు కోరితే కాపాడే ఓ గురుదేవా, నీకు జయం జయం! ఎవ్వరూ ఎరుగని శూన్యంలో శూన్యమైనిలిచిన ఆ నిశ్చల పరబ్రహ్మ స్థితిని పట్టుకొని చేతిలో ఇష్టలింగంగా నిలిపిన గురుదేవా! నా చెన్నమల్లికార్జునగురుదేవా, నీకు జయోస్తుజయోస్తు!

40.

తెలుగు లిపి:

అరిదెనెందడె అరియబారదు నోడా.
ఘనక్కె ఘన తానే నోడా.
చెన్నమల్లికార్జుననిర్ణయవిల్లదె సోతెను..

తెలుగు భావం:

తెలుసుకున్నాను అని అనుకుంటే తెలియని అనంతం అది! గొప్పవాటి కంటే గొప్పదైన పరమాత్మ తత్త్వం అది. ఆ చెన్నమల్లికార్జునుడిసంపూర్ణ స్వరూపాన్ని నిర్ణయించి నిరూపించలేక నేను ఓడిపోయాను (మౌనుడనయ్యాను)..

41.

తెలుగు లిపి:

అరియదవరొడనె సంగవ మాడిడె
కల్ల హొయ్దకిడియ తొగెదుకొంబంతె.
బల్లవరొడనె సంగవ మాడిడె
మొసర హొసెదు బెణ్ణెయ తొగెదుకొంబంతె.
చెన్నమల్లికార్జునయ్యానిమ్మ శరణర సంగవ మాడిడె
కర్పురద గిరియనుఎకొంబంతె.

తెలుగు భావం:

జ్ఞానంలేని అజ్ఞానులతోసాంగత్యం చేస్తే రాతిని రాతితో కొట్టి కష్టపడి నిప్పు రవ్వను తీసినట్లు ఉంటుంది. జ్ఞానవంతులతోసహవాసం చేస్తే పెరుగును చిలికి వెన్నను సులభంగా తీసినట్లు ఉంటుంది. ఓ చెన్నమల్లికార్జునయ్యానీ దివ్య శరణులతో సాంగత్యం చేస్తే కర్పూర పర్వతానికి నిప్పు పెట్టినట్లుసమస్త అజ్ఞానము కర్మభారము తక్షణమే భస్మమైపోతాయి

42.

తెలుగు లిపి:

అరివు సాధ్యవాయిత్తెందు,
గురులింగజంగమవ బిడబహుదె?
సందు సంశయవళిదు అఖండ జ్ఞానవాయిత్తెందు
పరధన పరస్త్రీయరుగళిగె అళుపబహుదె
'యత్ర జీవః తత్ర శివః'ఎంబు అభిన్న జ్ఞానవాయిత్తెందు
శునక సూకర కుక్కుట మార్జాలంగళకూడె భుంజిసబహుదె?
భావదల్లి తన్న నిజద నెలెయనరితిహుదు'
సుజ్ఞానసత్క్రియా సునీతి మార్గదల్లివర్తి సువుదు.
హీంగల్లదె జ్ఞానవాయిత్తెందుతన్న మనక్కె బందహాంగె
మీరినుడిదు నడెదెనాడె
శ్వానగర్భదల్లి హుట్టిసదె బిడువనె చెన్నమల్లికార్జునయ్యనశి

తెలుగు భావం:

ఆత్మజ్ఞానంలభించిందని గురు, లింగ, జంగమ నియమాలను వదిలివేయవచ్చా? సంశయాలు తొలగి అఖండ జ్ఞానంసిద్ధించిందని పరుల ధనాన్ని, పరస్త్రీలను ఆశించవచ్చా? "ఎక్కడ జీవుడుంటాడో అక్కడే శివుడుంటాడు" అనే అభేద జ్ఞానంకలిగిందని కుక్కలు, పందులు, కోళ్ళు, పిల్లులతోకలసి భోజనం చేయవచ్చా? అంతరంగంలో తన నిజ స్వరూపాన్ని ఎరిగి ఉంటూనే, బాహ్యంలో సదాచారము, సత్క్రియ, నీతి మార్గంలో ప్రవర్తించాలి. అలా కాకుండా

జ్ఞానినయ్యానని మనస్సు వచ్చినట్లు నోటికి వస్తే మాట్లాడి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే చెన్నమల్లికార్జునుడు కుక్క కడుపున పుట్టించకుండా ఊరుకుంటాడా?

43.

తెలుగు లిపి:

అరిసినవనె మిందు, హొందొడిగెయనె తొట్టు
దేవాంగవనుట్టెనెలె పురుష బారా,
పురుష రత్నవె బారా.
నిన్న బరవెన్న అసువిన బరవాదుదీగ,
బారయ్యా చెన్నమల్లికార్జునయ్యా
నీను బందహానెందు బట్టెయ నోడి బాయారుతిర్దేను.

తెలుగు భావం:

పసుపు పూసుకొని స్నానమాడి, బంగారు ఆభరణాలు ధరించి, దివ్యమైన పట్టువస్త్రాలు కట్టుకొని వేచియున్నాను ఓ పురుషోత్తమా రావయ్యా! రత్నసమానుడైన నా ప్రియుడా రావయ్యా! నీ రాకయే నా ప్రాణానికి జీవకర్రగా మారింది. ఓ చెన్నమల్లికార్జునయ్యా రావయ్యా! నీవు వస్తావని దారి వైపే చూస్తూ దాహంతో వేచి చూస్తున్నానయ్యా!

44.

తెలుగు లిపి:

అర్థసన్యాసియాదడేనయ్యా,
ఆవంగదింద బందడూ కొళదిరబేకు.
రుచిసన్యాసియాదడేనయ్యా,
జిహ్వెయ కొనెయల్లి మధురవనరియదిరబేకు.
స్త్రీ సన్యాసియాదడేనయ్యా,
జాగ్ర స్వప్న సుషుప్తియల్లి తట్టిల్లదిరబేకు

ದಿಗಂಬರಿಯಾದಡೇನಯ್ಯಾ,
ಮನ ಬತ್ತಲೆ ಇರಬೇಕು.
ಇಂತೀ ಚತುರ್ವಿಧದ ಹೊಲಬರಿಯದೆ ವೃಥಾ ಕೆಟ್ಟರು
ಕಾಣಾ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

తెలుగు భావం:

ధన సన్యాసి అయితే ఏమి లాభం? ఏ రూపంలో ధనం వచ్చినా ఆశించకుండా ఉండాలి. రుచి సన్యాసి అయితే ఏమి లాభం? నాలుక కొనన తీపి రుచులకు లోబడకుండా ఉండాలి. స్త్రీ సన్యాసి (కామ రహితుడు) అయితే ఏమి లాభం? జాగ్రత్, స్వప్న, సుషుప్తి అవస్థల్లోనూకామ వికారం ముట్టుకోకుండాఉండాలి. దిగంబరి (వస్త్రాలులేనివాడు) అయితే ఏమి లాభం? అంతరంగ మనస్సు కూడా వికారాలు లేక దిగంబరంగా (నిర్మలంగా) ఉండాలి. ఈ నలుగురు సన్యాసుల నిజమైనఅంతరార్థం తెలియక లోకంలో జనులు వృథాగా చెడిపోతున్నారు చూడు చెన్నమల్లికార్జునా

45.
తెలుగు లిపి:

అల్లదవరొడనాడి అన్ని సంగవ తొరెదె నాను.
నారి సంగవతొరెదె, నీర హొళెయ తొరెదె నాను.
ఎన్న మనదొడెయ చెన్నమల్లికార్జుననకూడువ భరదింద
అల్లాసంగవ తొరెదె నాను.

తెలుగు భావం:

భక్తులుకానివారితో మాట్లాడటమానేశాను, సమస్త లౌకిక బంధాలను త్యజించాను. స్త్రీ/మోహ బంధాలను విడిచిపెట్టాను ప్రాపంచిక సంసార నదిని దాటేసి వదిలేశాను. నా మనస్సుకు ప్రభువైన చెన్నమల్లికార్జునుడినిత్వరగా చేరుకోవాలనే తపనతో సమస్త పరివారాన్ని, సంగాత్యాలను వదిలివేశాను!

46.

**తెలుగు లిపి:**

అల్లెందడె ఉంటెంబుదీ మాయె
ఒల్లెనెందడె బిడదీ మాయె ఎనగిదు విధియె
చెన్నమల్లికార్జునయ్యా
ఒప్పి మరెవొక్కడె మత్తుంటె
కాయయ్యా శివధో!

**తెలుగు భావం:**

అయ్యా! 'మాయ లేదు' అని తిరస్కరిస్తే ఉందంటూ ముందుకు వస్తుందిఈ మాయ. 'నాకొద్దు' అని వద్దనుకున్నా విడిచిపెట్టదు ఈ మాయ. నాకు ఇదేమి విధి చెప్పయ్యా? ఓ చెన్నమల్లికార్జునయ్యానిన్నే నమ్ముకొని నీ శరణు జొచ్చిన తర్వాత ఇక వేరేది ఉందా? నన్ను కాపాడు శివా!

47.

**తెలుగు లిపి:**

అష్టదళకమలద ఆత్మనొళగె సృష్టి జనిసి,
కూరుమ దిగుదంతి దిగువళయవ నుంగి,
నిజశూన్య తానాద బళిక,
తన్న తానరిద నిజవద భిన్నయోగక్కె బహుదె
కంగళ నోటదల్లి మనద సొగసి నల్లి,
అనంగన దాళియనగలిదెనణ్ణా
మరీచికాజలదొళడగిద ప్రాణి వ్యాధన బలెయొళగహుదె
ఎన్నదేవ చెన్నమల్లికార్జుననల్లదె
పరపురుషరు నమగాగదణ్ణా

తెలుగు భావం:

అష్టదళకమలము లాంటి ఆత్మలో సృష్టి ఉద్భవించి, తాబేలు (కూర్మము), దిగ్గజాలు, దిగంతాలు సమస్తం ఆత్మ శూన్యంలో లయమైపోయాక. తనను తాను తెలుసుకున్న నిజ స్థితి వేరొక యోగానికి లొంగుతుందా? కంటి చూపుతో, మనస్సు ఆనందంతో మన్మథుడి దాడిని నేను జయించాను సోదరులారా! ఎండమావుల నీటిలో దాక్కున్న ప్రాణి వేటగాడి వలకు చిక్కుతుందా? నా దేవుడైన చెన్నమల్లికార్జునుడుతప్ప అన్యులైన పరపురుషులు నాకు ఏమాత్రం తగరయ్యా!

48.

తెలుగు లిపి:

అష్టవిధార్చనెయ మాడి ఒలిసువెనె అయ్యా
నీను బహిరంగవ్యవహారదూరస్థను.
అంతరంగదల్లి ధ్యానవ మాడి ఒలిసువెనె అయ్యా
నీను వాఙ్మనక్కతీతను.
జపస్తోత్రదిందఒలిసువెనె అయ్యా
నీను నాదాతీతను.
భావజ్ఞానదిందఒలిసువెనె అయ్యా
నీను మతిగతీతను.
హృదయ కమలమధ్యదల్లి ఇంబిట్టుకొంబెనెఅయ్యా
నీను సర్వాంగ పరిపూర్ణను.
ఒలిసలెన్నళవల్ల నీనొలివుదె సుఖవయ్యా చెన్నమల్లికార్జునయ్యా

తెలుగు భావం:

అయ్యా! అష్టవిధ అర్చనలు చేసి నిన్ను ప్రసన్నం చేసుకుందామంటే నీవు బాహ్య వ్యవహారాలకు అతీతుడివి. అంతరంగంలో ధ్యానం చేసి నిన్ను మెప్పిద్దామంటేనీవు వాక్కుకు, మనస్సుకు

అతీతుడివి. జప స్తోత్రాలతో ప్రసన్నం చేసుకుందామంటే నీవు నాదానికి అతీతుడివి. భావ జ్ఞానంతో నిన్ను పొందుదామంటే నీవు బుద్ధికి అతీతుడివి. హృదయ కమల మధ్యంలో నిన్ను భద్రపరుచుకుందామంటే నీవు సర్వాంగ పరిపూర్ణుడివి నిన్ను మెప్పించడం నా వల్ల అయ్యే పని కాదు; నీవు స్వయంగా కరుణించి అనుగ్రహించడమే నాకు నిజమైన సుఖమయ్యా చెన్నమల్లికార్జునయ్యా

49.

తెలుగు లిపి:

అసనదింద కుదిదు,

వ్యసనదింద బెందు,

అతి ఆసెయింద బళలి,

విషయక్కె హరివ జీవిగళు నిమ్మనరియరు.

కాలకల్పిత ప్రళయ జీవిగళెల్లా

నిమ్మనెత్త బల్లరయ్య చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

ఆహారం కోసం తల్లడిల్లుతూ దుఃఖంతో కాలిపోతూ, తీవ్రమైన ఆశలతో అలసిపోతూ, ఐహిక విషయ భోగాల వైపు పరుగులు తీసే జీవులు నిన్ను తెలుసుకోలేరు. కాలం చేత నిర్మితమై ప్రళయంలో నశించిపోయే ఈ సామాన్య జీవులు నిన్ను ఎలా గ్రహించగలరయ్యా చెన్నమల్లికార్జునా

50.

తెలుగు లిపి:

అళిసంకులవె, మామరవె, బెళుదింగళె, కోగిలెయె

నిమ్మనెల్లరనూ ఒంద బేడువెను.

ఎన్నొడెయ చెన్నమల్లికార్జునదేవనెంటడడె కరెదు తోరిరె...

తెలుగు భావం:

ఓ తుమ్మెదలారా, మామిడి చెట్లారా, వెన్నెలా, కోకిలలారా! మీ అందరినీ ఒకే కోరిక వేడుకుంటున్నాను. నా ప్రభువైన చెన్నమల్లికార్జునదేవుడు మీకు కనిపిస్తే... దయచేసి ఆయనను పిలిచి నాకు చూపించండమ్మా!

51.

తెలుగు లిపి:

ఆకారవిల్లద నిరాకార లింగవ
కైయల్లి హిడిదు కట్టిదెవెంబరు అజ్ఞానిజీవిగళు.
హరిబ్రహ్మరు వేద పురాణ ఆగమంగళు
అరసి కాణద లింగ.
భక్తిగె ఫలవల్లదె లింగవిల్ల.
కర్మక్కె నరకవల్లదె లింగవిల్ల.
జ్ఞానక్కెపరిభ్రమణవల్లదె లింగవిల్ల.
వైరాగ్యక్కె ముక్తియల్లదె లింగవిల్ల.
ఇదు కారణ తన్న తానరిదు తానాదడె
చెన్నమల్లికార్జునతానే బేరిల్ల.

తెలుగు భావం:

ఆకారము లేని నిరాకార లింగాన్ని చేతిలో పట్టుకొని ధరించామని అజ్ఞానులైనజీవులు అంటారు. హరి, బ్రహ్మలు, వేదాలు, పురాణాలు, ఆగమాలు ఎంత వెతికినా కానరానిది ఆ లింగము. కేవలం బాహ్య కర్మలు, పొడి జ్ఞానము భక్తి లేని ఆచారాలతో లింగం దక్కదు. నిజమైనభక్తికి ఫలమే లింగం. నిష్కామ వైరాగ్యానికి లభించే ముక్తియే లింగం. అందుచేత తనను తాను తెలుసుకొని తానై నిలిస్తే, చెన్నమల్లికార్జునుడువేరుగా ఉండడు; తానే శివుడవుతాడు.

52.

తెలుగు లిపి:

ఆడబహుదు పాడబహుదల్లదె
నుడిదంతె నడెబారదు ఎలె తందె.
లింగక్కె శరణెన్నబహుదల్లదె
జంగమక్కె శరణెన్నబారదెలె తందె.
చెన్నమల్లికార్జునదేవా
నిమ్మ శరణరు నుడిదంతె నడెబల్లరు ఎలె తందె.

తెలుగు భావం:

మాటలు చెప్పవచ్చు, పాటలు పాడవచ్చు, కానీ చెప్పినట్లునడుచుకోవడం అందరికీ సాధ్యం కాదు తండ్రీ! రాతి లింగానికి నమస్కరించడం సులభమే, కానీ ఎదురుగా ఉన్న జంగమానికి (జీవించియున్న శరణునికి) శరణు అనడం అందరికీ చేతకాదు తండ్రీ! ఓ చెన్నమల్లికార్జున దేవా, నీ నిజమైనశరణులు మాత్రమే చెప్పినట్లునడుచుకోగల సమర్థులు

53.

తెలుగు లిపి:

ఆత్మ నిర్వాణ, కరణ విశ్రాంతి, అంగలేపన,
క్రియాజ్ఞాన సర్వాచార,
సహజసమరస నిరహంకార నిష్పత్తియిందిక్కన
నిజస్థల ఆత్మజ్ఞానదిందజ్యోతిర్లింగవ
కాణబహుదు. మాతి న మాతిగె సిలుకువనల్ల.
ధాతుగెడిసి మనవ నోడి కాడువను.
ఆత్మననరిదడె ఆతనె శివయోగి.
ఆతన పాదక్కె శరణెంబె చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

ఇంద్రియాల విశ్రాంతి, సర్వాచార సన్మార్గుడైఅహంకార రహితమైసహజ సమరస ఐక్య స్థితిలో ఆత్మజ్ఞానంతోనేజ్యోతిర్లింగాన్ని దర్శించవచ్చు. కేవలం పెదవుల మాటల మాయాజాలానికి శివుడు చిక్కడూ! దేహ వికారాలను తొలగించి, అంతరంగ మనస్సు నిశ్చలతను పరీక్షించే దేవుడతడు. తన ఆత్మను ఎరిగినవాడే నిజమైనశివయోగి. అలాంటి శరణుని పాదాలకు నేను శరణు అంటాను చెన్నమల్లికార్జునా

54.

తెలుగు లిపి:

ఆడువుదు హాడువుదు హేళువుదు కేళువుదు
నడెవుదు నుడివుదు
సరస సమ్మేళవాగిప్పుదయ్యా శరణరొడనె.
చెన్నమల్లికార్జునయ్యానీ కొట్ట ఆయుష్యవుళ్ళన్నక్కర
లింగసుఖిగళ సంగదల్లి దినగళ కళెవెను.

తెలుగు భావం:

ఆడుకోవడం, పాడుకోవడం, చెప్పడం, వినడం, కలిసి నడవడం, సంభాషించడం—ఇవన్నీ శరణులతో కలసి ఉన్నప్పుడే పరమానందకరమైనమేళవింపుగా ఉంటాయి. ఓ చెన్నమల్లికార్జునయ్యానీవు నాకు ప్రసాదించిన ఆయుష్షుఉన్నంతకాలం ఈ లింగసుఖులైన భక్తులసాంగత్యంలోనే నా రోజులను గడుపుతాను.

55.

తెలుగు లిపి:

ఆతురద ధ్యానదింద ధావతిగొండె;
జ్యోతిర్లింగవ కాణిసబారదు.

మాతిన మాలెగె సిలుకువనల్ల;
ధాతుగెడిసి మనవ నోడి కాడువను.
ఆతుమనంతర పరవనరిదడె ఆతనె యోగి;
ఆతన పాదక్కె శరణెంబెనయ్యా
చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

ఆతురతతో, ఆందోళనతో చేసే ధ్యానం వల్ల జ్యోతిర్లింగం ప్రత్యక్షం కాదు. ఊరికే మాట్లాడేమాటల దండలకు ఆ పరమశివుడు చిక్కడు. దేహ ధాతువుల వికారాన్ని తుడిచేసి, మనస్సు యొక్క పరిశుద్ధతను పరీక్షించేవాడు ఆయన. అంతరాత్మలోని పరమాత్మను ఎరిగినవాడే నిజమైన యోగి. ఓ చెన్నమల్లికార్జునాఆ యోగి పాదాలకు నేను నమస్కరిస్తున్నాను

56.
తెలుగు లిపి:

ఆది అనాది నిత్యాసత్యవ తిళియలరియదె
వాయక్కె పరబ్రహ్మవ నుడివ
వాయుప్రాణిగళవరెత్త బల్లరో,
ఆ పరబ్రహ్మద నిజద నిలవ?
అదెంతెందడె;
ఆదియె దేహ, అనాదియె నిర్దేహ,
ఆదియె సకల, అనాదియె నిష్కల,
ఆదియె జడ, అనాదియె అజడ.
ఆదియె కాయ, అనాదియె ప్రాణ.
ఈ ఎరడర యోగవ భేదిసి
తన్నింద తానే తిళిదు నోడలు,
ఆది సంబంధవప్ప భూతంగుళు నానల్ల.
దశవిధేంద్రియంగుళు నానల్ల, దశవాయుగళు నానల్ల.

అష్టమదంగుళు, సప్తవ్యసనంగుళు,
అరిషడ్వర్గంగుళు, షడూర్మిగళు, షడ్బ్రమెగళు
షడ్భావవికారంగుళు, షట్కర్మంగుళు, షడ్ధాతుగళు
తనుత్రయంగుళు, జీవత్రయంగుళు,
మలత్రయంగుళు, మనత్రయంగుళు,
గుణత్రయంగుళు, భావత్రయంగుళు,
తాపత్రయంగుళు, అంతఃకరణంగుళు
ఇంతివాదియాగి తోరువ తోరికేయేనూ
నానల్ల, నన్నవల్ల.
ఇంతివెల్లవూ నన్నాధీనవాగిప్పవు
నానివరాధీనదవనల్ల.
నాను తూర్య తూర్యాతీతవప్ప
సత్తుచిత్తానంద నిత్యపరిపూర్ణవస్తువెతన్నిరవెందు తిళియె,
ఆ తిళిద మాత్రదల్లియే అనిత్యద బెసుగె బిట్టు
నిరాళదల్లి నిజవనైదలరియదె
మత్తెయుం భౌతిక తత్వసంబంధియాగి ఇరుత్తిరలు,
ఇంతీ తత్వదాది తానెంతెనలు
ఆ పరబ్రహ్మవప్ప నిత్యనిరాళ నిఃశూన్యలింగవె
తన్న లీలావిలాసదింద తానే సునాద బిందు ప్రకాశ
తేజోమూర్తియాగి నిందు మహాలింగవెందెనిసిత్తు
ఆ మహాలింగవె పంచసాదాఖ్యవెందెనిసిత్తు
ఆ పంచసాదాఖ్యవె పంచలింగ ప్రకాశవెందెనిసిత్తు
ఆ పంచలింగ ప్రకాశవె పంచముఖవెందెనిసిత్తు
ఆ పంచముఖదిందవె పంచాక్షరియుత్పత్తి.
ఆ పంచాక్షరియిందవె పంచకళెగళుత్పత్తి.
ఆ పంచకళెగళిందవె జ్ఞానమన బుద్ధి చిత్త
అహంకారగళుత్పత్తి.
ఆ జ్ఞానమన బుద్ధి చిత్త అహంకారగళిందవె
పంచతన్మాత్రంగుళుత్పత్తి.

ಆ ಪಂಚತನ್ಮಾತ್ರಂಗುಳಿಂದವೆ ಪಂಚಭೂತಂಗುಳುತ್ಪತ್ತಿ.

ಆ ಪಂಚಭೂತಂಗುಳೇ ಪಂಚೀಕರಣವನೆಯ್ದಿ

ಆತ್ಮಂಗೆ ಅಂಗವಾಯಿತ್ತು

ಆ ಅಂಗಕ್ಕೆ ಜ್ಞಾನೇಂದ್ರಿಯಂಗುಳುಕರ್ಮೇಂದ್ರಿಯಾಗಳು

ಪ್ರತ್ಯಂಗವೆಂದೆನಿಸಿತ್ತು

ಇಂತು ದೇಹ ಸಂಬಂಧಮಂ

ಶಿವ ತನ್ನ ಚಿದಂಶಿಕನಪ್ಪ ಆತ್ಮಂಗೆ ಸಂಬಂಧಿಸಿದನಾಗಿ,

ಆ ಸಂಬಂಧಿಸಿದ ಕಾಯದ ಪೂರ್ವಾಶ್ರಯವು

ಎಲ್ಲಿಯಾಯಿತ್ತುಅಲ್ಲಿಯೆ ಅಡಗಿಸಿ

ಆ ಕಾಯದ ಪೂರ್ವಾಶ್ರಯವನಳಿದು

ಮಹಾ ಘನಲಿಂಗವ ವೇಧಿಸಿ ಕೊಟ್ಟು

ಶಿವ ತಾನೇ ಗುರುವಾಗಿ ಬಂದು

ಮಹಾಘನಲಿಂಗವ ವೇದಿಸಿ ಕೊಟ್ಟಪರಿ ಎಂತೆಂದಡೆ

ಆತ್ಮಗೂಡಿ ಪಂಚಭೂತಂಗುಳನೆ ಷಡ್ವಿಧ ಅಂಗವೆಂದೆನಿಸಿ,

ಆ ಅಂಗಕ್ಕೆ ಆ ಕಳೆಗಳನೆ ಷಡ್ವಿಧ ಶಕ್ತಿಗಳೆಂದೆನಿಸಿ,

ಆ ಶಕ್ತಿಗಳಿಗೆ ಷಡ್ವಿಧ ಭಕ್ತಿಯನಳವಡಿಸಿ,

ಆ ಭಕ್ತಿಗಳಿಗೆ ಭಾವ ಜ್ಞಾನಮನ ಬುದ್ಧಿ ಚಿತ್ತ ಅಹಂಕಾರಂಗಳನೆ

ಷಡ್ವಿಧ ಹಸ್ತಂಗುಳೆಂದೆನಿಸಿ,

ಆ ಹಸ್ತಂಗುಳಿಗೆ ಮಹಾಲಿಂಗವಾದಿಯಾದ

ಪಂಚಲಿಂಗಗಳನೆ ಷಡ್ವಿಧ ಲಿಂಗಂಗುಳೆಂದೆನಿಸಿ,

ಆ ಮುಖಂಗುಳಿಗೆ ತನ್ಮಾತ್ರಂಗುಳನೆ ದ್ರವ್ಯಪದಾರ್ಥಂಗುಳೆಂದೆನಿಸಿ,

ಆ ದ್ರವ್ಯಪದಾರ್ಥಂಗುಳು ಆಯಾಯ ಮುಖದ ಲಿಂಗಂಗುಳಲ್ಲಿ

ನಿರಂತರ ಸಾವಧಾನದಿಂದ ಅರ್ಪಿತವಾಗಿ ಬೀಗಲೊಡನೆ.

ಅಂಗಸ್ಥಲಂಗುಳಡಗಿ ತ್ರಿವಿಧ ಲಿಂಗಾಂಗಸ್ಥಲಂಗುಳುಳಿದು

ಕಾಯ ಗುರು, ಪ್ರಾಣ ಲಿಂಗ, ಜ್ಞಾನಜಂಗಮ

ಗುರುವಿನಲ್ಲಿ ಶುದ್ಧಪ್ರಸಾದ, ಲಿಂಗದಲ್ಲಿ ಸಿದ್ಧಪ್ರಸಾದ,

ಜಂಗಮದಲ್ಲಿ ಪ್ರಸಿದ್ಧಪ್ರಸಾದ.

ಇಂತೀ ತ್ರಿವಿಧ ಪ್ರಸಾದವು ಏಕಾರ್ಥವಾಗಿ,

ಮಹಾಘನ ಪರಿಪೂರ್ಣಪ್ರಸಾದವಳವಟ್ಟ ಶರಣ

జ్ఞానియల్ల అజ్ఞానిమున్నవే అల్ల.

శూన్యనల్ల, నిఃశూన్య మున్నవే అల్ల.

ద్వైతియల్ల అద్వైతి మున్నవే అల్ల.

ఇంతీ ఉభయాత్మక తానెయాగి ?

ఇదు కారణ, ఇదర ఆగుహోగు సకీలసంబంధవ చెన్నమల్లికార్జునయ్యా

నిమ్మ శరణరే బల్లరు.

తెలుగు భావం:

ఆది, అనాది, నిత్య, అనిత్యాల వ్యత్యాసం తెలియకుండా ఊరకనే పరబ్రహ్మం గురించి వాదించే మనుష్యులకు ఆ పరబ్రహ్మ నిజ తత్త్వం ఎలా బోధపడుతుంది? 'ఆది' అంటే దేహము, 'అనాది' అంటే దేహరహిత ఆత్మ. ఆది సకలము, అనాది నిష్కలము. ఆది జడము, అనాది చైతన్యము.

ఈ రెండింటి భేదాన్ని గ్రహించి ఆలోచిస్తే—పంచభూతాలు, పది ఇంద్రియాలు, పది వాయువులు, అష్టమదాలు, అరిషడ్వర్గాలు అష్టపాశాలు, అంతఃకరణాలు ఏవీ నేను కాను! ఇవన్నీ నా అధీనంలో ఉన్నాయి కానీ నేను వీటి అధీనంలో లేను. నేను సచ్చిదానంద నిత్య పరిపూర్ణ వస్తువుననితెలుసుకోవడమే జ్ఞానము

ఆ నిరాకార నిఃశూన్య పరబ్రహ్మమే తన లీలతో మహాలింగంగా, పంచసాదాఖ్యలుగా, పంచలింగ ప్రకాశంగా, పంచముఖాలుగా అవతరించింది. ఆ పంచముఖాల నుండి పంచాక్షరి (నమఃశివాయ), పంచకళలు, దాని నుండి జ్ఞానమన-బుద్ధి-చిత్త -అహంకారాలు, పంచతన్మాత్రలు, పంచభూతాలు పుట్టి జీవాత్మకు శరీరంగా మారాయి.

శివుడే గురువై వచ్చి, ఈ దేహ భావాన్ని (పూర్వాశ్రయాన్ని) తొలగించి, ఆత్మకు షడ్విధ లింగాంగ స్థలాల రహస్యాన్ని అనుగ్రహించాడు. దేహమే గురువు, ప్రాణమే లింగము, జ్ఞానమే జంగమముగా భావించి, గురు-లింగ-జంగమాల దివ్య ప్రసాదాన్ని పొందిన శరణుడు కేవలం జ్ఞానికాడు, అజ్ఞానిఅంతకన్నా కాడు; శూన్యుడు కాడు, ద్వైతి కాడు, అద్వైతి కాడు—ఈ రెంటినీ

దాటిన పరిపూర్ణ స్థితిలో ఉంటాడు. ఈ గూఢమైనలింగాంగ సమరస సంబంధం ఓ చెన్నమల్లికార్జునానీ నిజమైనశరణులకు మాత్రమే ఎరుక!

57.

తెలుగు లిపి:

ఆధార స్వాధిష్ఠానమణిపూరక
విశుద్ధి ఆజ్ఞేయవ నుడిదడేను
ఆది అనాదియ సుద్దియ
కేళిదడేను హేళిదడేను
తన్నల్లిద్దుదనరియదన్నక్కర.
ఉన్మనియ రభసద మన పవనద మేలె చెన్నమల్లికార్జునయ్యన
భేదిసలరియరు.

తెలుగు భావం:

ఆధార, స్వాధిష్ఠాన మణిపూరక, అనాహత, విశుద్ధి, ఆజ్ఞాచక్రాల గురించి గొప్పగా మాట్లాడితేఏమి లాభం? ఆది అనాదుల వార్తలను వింటేనేం, చెబితేనేం? తన అంతరంగంలో ఉన్న పరమాత్మను తాను తెలుసుకోనంత కాలం అదంతా వ్యర్థమే. ఉన్మని స్థితిలో మనస్సును, ప్రాణవాయువును నియంత్రించి చెన్నమల్లికార్జునుడితత్త్వాన్నిభేదించి తెలుసుకోలేరు.

58.

తెలుగు లిపి:

ఆను నొందెనయ్యా, ఆను బెందెనయ్యా,
ఆను బెంద బేగెయనరియదె కెట్టెనయ్యా

ಆನು ಕೆಟ್ಟ ಕೇಡನೇನೆಂದು ಹವಣಿಸುವೆನಯ್ಯಾ
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಯ್ಯಾನಿಮ್ಮ ಶರಣರ ನೋವ ಕಂಡು ಆನು ಬೆಂದೆನಯ್ಯಾ.

తెలుగు భావం:

అయ్యా, నేను వేదన చెందానయ్యా, నేను కాలిపోయాను! నాలో రగిలే ఈ విరహ వేదనను తట్టుకోలేకఉడిపోయాను. నాకొచ్చిన ఈ స్థితిని ఏమని వివరించనయ్యా? ఓ చెన్నమల్లికార్జునయ్యానీ నిజమైనశరణుల కష్టాలనుచూసి నా అంతరంగం తలడిల్లి కాలిపోయిందయ్యా.

59.

తెలుగు లిపి:

ಆಯತ ಸ್ವಾಯತ ಅನುಭಾವವ ನಾ ನೆತ್ತ ಬಲ್ಲೆನಯ್ಯಾ
ಗುರು ಲಿಂಗ ಜಂಗಮಕ್ಕೆ ಅರ್ಥಪ್ರಾಣಾಭಿಮಾನವಂ ಸಮರ್ಪಿಸಿ,
ಅಹಂಕಾರವಳಿದಿಹಂತಹ ಪುರಾತನರ ಮನೆಯಲ್ಲಿ
ಭೃತ್ಯರ ಭೃತ್ಯಳಾಗಿಪ್ಪೆನಯ್ಯಾ.
ಇದು ಕಾರಣ, ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಯ್ಯಾಗಣಂಗಳಲ್ಲದನ್ಯವ ನಾನರಿಯೆನಯ್ಯಾ.

తెలుగు భావం:

ఆయత, స్వాయత, అనుభావ స్థలాల గంభీర జ్ఞానంనాకేమి తెలుసయ్యా? గురు, లింగ, జంగమాలకు తమ ధనము, ప్రాణము, అభిమానములను సమర్పించి, అహంకారాన్ని పూర్తిగా వీడిన పురాతన భక్తులఇంట దాసులకే దాసిగా ఉంటానయ్యా. అందుచేత చెన్నమల్లికార్జునుని ప్రమథ గణాలను తప్ప వేరొకరిని నేను ఎరుగనయ్యా.

60.

తెలుగు లిపి:

ಆಯುಷ್ಯ ಹೋಗುತ್ತಿದೆ, ಭವಿಷ್ಯ ತೊಲಗುತ್ತಿದೆ,
ಕೂಡಿರ್ದ ಸತಿಸುತರು ತಮತಮಗೆ ಹರಿದು ಹೋಗುತ್ತಿದಾರೆ;
ಬೇಡ ಬೇಡವಲೆ ಬಂಜೆಯಾಗಿ ಕೆಡಬೇಡ ಬಯಲಿಂಗೆ ಮನವೆ,
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನನಶರಣರ ಸಂಗದಲ್ಲಿ, ಹೂಣಿ ಹೊಕ್ಕು ಬದುಕು
ಕಂಡಾ, ಮನವೆ.

తెలుగు భావం:

ఆయుష్షుకరిగిపోతోంది, భవిష్యత్తుజారిపోతోంది, అంతా మనవారనుకున్న భార్యాపిల్లలు ఎవరి దారిన వారు వెళ్ళిపోతున్నారు. ఓ మనస్సా! వ్యర్థమైనఆశలతో గొడ్రాలిలా మారి పాడుకాకు! చెన్నమల్లికార్జునునిశరణుల సాంగత్యంలో లీనమైనీ జీవితాన్ని తరింపజేసుకో ఓ మనస్సా!

61.
తెలుగు లిపి:

ಆರೂ ಇಲ್ಲದವಳೆಂದು ಆಳಿಗೊಳಲುಬೇಡ ಕಂಡೆಯಾ
ಎನ ಮಾಡಿಡೂ ಅನಂಜುವಳಲ್ಲ.
ತರಗೆಲೆಯ ಮೆಲಿದು ಆನಿಹೆನು,
ಸರಿಯ ಮೇಲೊರಗಿ ಆನಿಹೆನು.
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಯ್ಯಾಕರ ಕೇಡನೊಡ್ಡಿಡಡೆ ಒಡಲನು ಪ್ರಾಣವನು
ನಿಮಗರ್ಪಿಸಿ ಶುದ್ಧಳಹೆನು.

తెలుగు భావం:

నాకు ఎవరూ లేని ఒంటరిదాన్ని అని నన్ను తక్కువగా అంచనా వేయవద్దునన్నేమి చేసినా నేను భయపడేదాన్ని కాను. పండిన ఎండుటాకులను తిని జీవిస్తాను నేలపైనే పడుకుంటాను. ఓ చెన్నమల్లికార్జునయ్యాఎంతటి కష్టాలుఎదురైనా నా దేహాన్ని, ప్రాణాన్ని నీకే సమర్పించి పరిశుద్ధురాలినవుతాను

62.

తెలుగు లిపి:

ఆలిసెన్న బిన్నపవ, లాలిసెన్న బిన్నపవ, పాలిసెన్న బిన్నపవ.

ఏకెన్న మొరెయ కేళెయయ్యా తందె

నీనల్లదె మత్తిల్ల మత్తిల్ల.

నీనె ఎనగె గతి, నీనె ఎనగె మతియయ్యా, చెన్నమల్లికార్జునయ్యా

తెలుగు భావం:

నా విన్నపాన్ని ఆలకించు, నా వేడుకోలును చిత్తగించు, నా ప్రార్థనను పాలించు! ఓ తండ్రీ, నా మొరను ఎందుకు ఆలకించవు? నాకు నీవు తప్ప వేరొకరు లేరు, ఎంతమాత్రం లేరు. ఓ చెన్నమల్లికార్జునయ్యానీవే నా గతి, నీవే నా మతియయ్యా!

63.

తెలుగు లిపి:

ఆవ విద్యెయ కలితడేను

సావ విద్యె బెన్నబిడదు.

అశనవ తొరెదడేను, వ్యసనవ మరెదడేను

ఉసుర హిడిదడేను, బసుర కట్టిదడేను

చెన్నమల్లికార్జునదేవయ్యానెల తళవారనాడడె కళ్ళనెల్లిగె హోహను

తెలుగు భావం:

ఏ విద్యలు నేర్చినా మరణమనే విద్య వెంటపడక మానదు. ఆహారం మానెస్తేనేం, దుఃఖం మరిచిపోతేనేం, ప్రాణాయామంతో ఊపిరి బిగబడితేనేం, కడుపు కట్టుకుంటేనేఁ ఓ చెన్నమల్లికార్జునదేవా! నేల (రాజ్యమే) కావలివాడైతే దొంగ ఎక్కడికి పారిపోగలడు? (శివుడే సర్వవ్యాపి అయినప్పుడు చావు నుండి ఎవరూ తప్పించుకోలేరు).

64.

**తెలుగు లిపి:**

ఆవాగళూ ఎన్న మన ఉదరక్కె హరివుదు.
కాణలారనయ్య  నిమ్ముమవను, భేదిసలరియె.
మాయద సంసారదల్లి సిలుకిదెను.
ఎన్నదేవ చెన్నమల్లికార్జునయ్యానిమ్మ హొద్దువంతెమాడా, నిమ్మ ధర్మ.

**తెలుగు భావం:**

నా మనస్సు ఎప్పుడూ కడుపు నింపుకోవడానికే పరుగెత్తుతోంది నిన్ను చూడలేకపోతున్నానయ్యా, నీ తత్త్వాన్ని భేదించలేకపోతున్నాను. ఈ మాయా సంసారంలో చిక్కుకుపోయాను. నా దేవుడైన చెన్నమల్లికార్జునయ్యానన్ను నీ వద్దకు చేర్చుకో, అది నీ ధర్మమయ్యా.

65.

**తెలుగు లిపి:**

ఆశెయామిషవళిదు, హుసి విషయంగళెల్లాహింగి,
సంశయ సంబంధ విసంబంధవాయిత్తునోడా.
ఎన్న మనదొళగె ఘనపరిణామవ కండు
మన మగ్నవాయిత్తయ్యా.
చెన్నమల్లికార్జునానిమ్మ శరణ ప్రభుదేవర కరుణదింద బదుకిదెనయ్యా.

**తెలుగు భావం:**

ఆశాపాశాలు నశించి, అసత్యమైనవిషయభోగాలు తొలగిపోయి, సంశయాల బంధాలన్నీ విడిపోయాయి చూడండి! నా అంతరంగంలో దివ్యమైనఅనుభూతిని చూసి నా మనస్సు

అందులోనే లీనమైపోయిందిఓ చెన్నమల్లికార్జునానీ శరణుడైన ప్రభుదేవుల (అల్లమ ప్రభు) కృప వల్ల నేను తరించి బతికానయ్యా.

66.

తెలుగు లిపి:

ఆహారవ కిరిదు మాడిరణ్ణా ఆహారవ కిరిదు మాడి.
ఆహారదింద వ్యాధి హబ్బి బలివుదయ్యా.
ఆహారదిం నిద్రే, నిద్రెయిం తామస, అజ్ఞాన మైమరహు
అజ్ఞానదింకామవికార హెచ్చి,
కాయవికార, మనోవికార, ఇంద్రియవికార,
భావవికార, వాయువికారవనుంటుమాడి,
సృష్టిగె తహుదాద కారణ కాయద అతిపోషణ బేడ.
అతి పోషణె మృత్యువెందుదు.
జప తప ధ్యాన ధారణ పూజెగె సూక్ష్మదిం తనుమాత్రవిద్దరె సాలదె
తనువ పోషిసువ ఆసె యతిత్వక్కె విఘ్నవెందుదు.
తను పోషణెయింద తామస హెచ్చి, అజ్ఞానదింవిరక్తి హాని,
అరివు నష్ట, పరవు దూరం, నిరకె నిలవిల్లద కారణ.
చెన్నమల్లికార్జుననొలిసుంద కాయవ కెడిసదె ఉళిసికొళ్ళిరయ్యా.

తెలుగు భావం:

సోదరులారా! ఆహారాన్ని తగ్గించండి, ఆహారాన్ని మితం చేయండి. ఆహారం ఎక్కువైతే వ్యాధులు పెరుగుతాయి. ఆహారం వల్ల నిద్ర, నిద్ర వల్ల తామస గుణం, అజ్ఞానం మైమరపు కలుగుతాయి. అజ్ఞానంవల్ల కామ వికారం పెరిగి, దేహ-మనో-ఇంద్రియ-భావ-వాయు వికారాలు కలిగి సంసార బంధంలో పడేస్తాయి కాబట్టి దేహాన్ని అతిగా పోషించకండి, అతి పోషణే మృత్యువు. జప, తప, ధ్యాన, పూజలకు దేహం నిలవడానికి కావలసినంత మాత్రాన ఉంటే చాలదా? దేహ పోషణ ఆశ సన్యాసత్వానికి విఘ్నము. శరీర పోషణ వల్ల తమోగుణం పెరిగి, జ్ఞానంనశించి, పరమాత్మ

దూరమవుతాడు. కాబట్టి చెన్నమల్లికార్జునుడిని ప్రసన్నం చేసుకోవడానికి లభించిన ఈ దేహాన్ని పాడుచేసుకోకుండా కాపాడుకోండి.

67.

తెలుగు లిపి:

ఆళుతనద మాటనాడదిరెలవొ
మేలె కార్యదిమ్మిత్తణ్ణా
అలగిన మొనయ ధారె మించువాగ
కోడదె కొంకదె నిలబేకయ్య.
బంట బెట్ట భక్తి యొందె కండయ్య. చెన్నమల్లికార్జుననంతల్లదొల్ల

తెలుగు భావం:

ఓయీ! గొప్పలు చెప్పే వీరత్వపు మాటలు మాట్లాడకు ఆచరణలో చేసి చూపించడం ముఖ్యం. కత్తి కొన మెరుస్తున్నప్పుడు భయపడకుండా, వంగకుండా నిలబడాలి. వీరుడి త్యాగము, భక్తుడి భక్తి ఒకటే తండ్రీ! చెన్నమల్లికార్జునుడు అంతరంగంలో నిలకడ లేని సత్యహీనులను అంగీకరించడు.

68.

తెలుగు లిపి:

ఆళుతనద మాటనేరిసి నుడిదడె
ఆగళె కట్టిదెను గండుగచ్చెయ.
తిగురనేరిసి తిలకవనిట్టు
కైదువ కొండు కళనేరిద బళిక,
కట్టిద నిరి సడిలిదడె ఇన్ను నిమ్మాణె,
కాణా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

వీరత్వపు మాటలు పలికిన వెంటనే ధైర్యమనే వీరతాళాన్ని కట్టుకున్నానుశిరస్సుపై తిలకం దిద్ది, చేతిలో ఆయుధం పట్టి యుద్ధరంగానికి దిగిన తర్వాత... కట్టిన వీర వస్త్రం సడలితే నీ పైన ఒట్టు చూడు చెన్నమల్లికార్జునావెనకడుగు వేసే ప్రసక్తే లేదు!

69.

తెలుగు లిపి:

ఇందెన్న మనెగె ఒడెయరు బందడె
తనువెంబ కళశదలుదకవ తుంబి,
కంగళ సోనయొడనె పాదార్చనెయ మాదువె.
నిత్య శాంతియెంబ శైత్యదొడనె సుగంధవ పూసువె.
అక్షయ సంపదవెందరిదు అక్షతెయనేరిసువె.
హృదయకమల పుష్పదొడనె పూజెయ మాదువె.
సద్భావనయొడనె ధూపవ బీసువె.
శివజ్ఞానప్రకాశదొడనె మంగళారతియనెత్తువె
నిత్యతృప్తియొడనె నైవేద్యవ కైకొళిసువె.
పరిణామదొడనె కర్పూర వీళెయవ కొడువె.
పంచబ్రహ్మదొడనె పంచమహావాద్యవ కేళిసువె.
హరుషదొడనె నోడువె,
ఆనందదొడనె కుణికుణిదాడువె,
పరవశదొడనె హాడువె, భక్తి యొడనె ఎరగువె,
నిత్యదొడనె కూడి ఆడువె. చెన్నమల్లికార్జునానిమ్మ నిలవ తోరిద
గురువినడియల్లి అరనాగి కరగువె.

తెలుగు భావం:

ఈరోజు నా ఇంటికి నా ప్రభువు వేంచేస్తే –దేహమనే కలశంలో నీరు నింపి, కంటిపాపల ఆనందభాష్పాలతో పాదపూజ చేస్తాను నిత్య శాంతి అనే చల్లదనంతో సుగంధ ద్రవ్యాలు అలముతాను. అక్షయ సంపదగా అక్షతలు సమర్పిస్తాను హృదయకమలమనే పువ్వుతో పూజిస్తాను సద్భావన అనే ధూపం వేస్తాను శివజ్ఞానప్రకాశంతో మంగళహారతి పడతాను. నిత్య తృప్తితో నైవేద్యం అర్పిస్తాను పరిణామ గుణంతో తాంబూలం ఇస్తాను పవిత్ర పంచ బ్రహ్మ నాదాలతో పంచమహా వాద్యాలు వినిపిస్తాను సంతోషంతో చూస్తాను ఆనందంతో నాట్యమాడతాను, పరవశంతో పాడుతాను, భక్తి తో ప్రణమిల్లుతానుఓ చెన్నమల్లికార్జునానీ దివ్య స్వరూపాన్ని చూపిన నా గురువు పాదాల చెంత మైనంలాకరిగిపోతాను!

70.

తెలుగు లిపి:

ఇందెన్న మనెగె గండ బందహనెలెగవ్వా.
నిమనిమగెల్లాశృంగారవ మాడుకొళ్ళి.
చెన్నమల్లికార్జుననీగబందహను, ఇదిరుగొళ్ళి బన్నిరవ్వగళిరా..

తెలుగు భావం:

ఓ చెలియలారా! ఈరోజు నా ఇంటికి నా నాథుడు రాబోతున్నాడమ్మా! మీరందరూ చక్కగా అలంకరించుకోండి. చెన్నమల్లికార్జునుడిప్పుడే విచ్చేస్తున్నాడు రండి చెలులారా, ఆయనకు ఎదురెళ్ళి స్వాగతం పలుకుదాం!

71.

తెలుగు లిపి:

ఇంద్రనీలద గిరియనేవారికొండు
చంద్రకాంతద శిలెయనప్పికొండు
కొంబ బారిసుత్త ఎన్నిప్పెనొ శివనె?
నిమ్మ నెనెవుత్త ఎన్నిప్పెనొ?

ಅಂಗಭಂಗ ಮನಭಂಗವಳಿದು ನಿಮ್ಮನೆಂದಿಂಗೊಮ್ಮೆ ನೆರೆವೆನಯ್ಯಾ
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

**తెలుగు భావం:**

ఇంద్రనీల పర్వతాన్ని ఎక్కి, చంద్రకాంత శిలను కౌగిలించుకొని, కొమ్ము బూరా వాయిస్తూఎప్పుడు ఉంటానో శివుడా! నిన్ను తలచుకుంటూ ఎప్పుడు ఉంటానో? దేహ వికారాలు, మనో వికారాలు తొలగి నీతో ఎప్పుడు ఒక్కటవుతానయ్యా చెన్నమల్లికార్జునా

**72.**

**తెలుగు లిపి:**

ಇಂದ್ರಿಯವ ಬಿಟ್ಟುಕಾಯವಿರದು;
ಕಾಯವ ಬಿಟ್ಟುಇಂದ್ರಿಯವಿರದು.
ಎಂತು ನಿಃಕಾಮಿಯಂಬೆ, ಎಂತು ನಿರ್ದೋಷಿಯಂಬೆ
ನೀನೊಲಿದಡೆ ಸುಖಿಯಾಗಿಪ್ಪೆ,
ನೀನೊಲ್ಲದಿರೆ ದುಃಖಿಯಾಗಿಪ್ಪೆನಯ್ಯಾ, ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

**తెలుగు భావం:**

ఇంద్రియాలను వదిలి శరీరం ఉండలేదు, శరీరాన్ని వదిలి ఇంద్రియాలు ఉండలేవు. అలాంటప్పుడు నన్ను కామరహితుడినని, నిర్దోషినని ఎలా అనగలను? నీవు కరుణిస్తే సుఖంగా ఉంటాను, నీవు వద్దనుకుంటే దుఃఖంలో మునిగిపోతానయ్యా చెన్నమల్లికార్జునా

**73.**

**తెలుగు లిపి:**

ಇಹಕ್ಕೊಬ್ಬ ಗಂಡನೆ ಪರಕ್ಕೊಬ್ಬ ಗಂಡನೆ?
ಲೌಕಿಕ್ಕೊಬ್ಬ ಗಂಡನೆ ಪಾರಮಾರ್ಥಕ್ಕೊಬ್ಬ ಗಂಡನೆ?

ಎನ್ನ ಗಂಡ ಚೆನ್ನಮಲ್ಲಿಕಜುನದೇವರಲ్లదె ಮಿಕ್ಕಿನ ಗಂಡರెల్లా
ಮುಗಿಲಮರెಯ ಬೊಂಬెಯಂತె.

తెలుగు భావం:

ఇహలోకానికి ఒక భర్త, పరలోకానికి ఒక భర్తా? లౌకికానికి ఒక భర్త, పారమార్థికానికి ఒక భర్తా? నా భర్త చెన్నమల్లికార్జునదేవుడు తప్ప మిగిలిన భర్తలందరూ మేఘాల వెనుక దాగున్న బొమ్మల లాంటివారయ్యా.

74.

తెలుగు లిపి:

ఇదనారయ్య బల్లరు
హమ్మళిద శరణర మేలిహ పరవ బల్ల శరణ.
పంచేంద్రియద ఇంగితవ బల్ల శరణ.
ఒడల బిట్ట శరణనల్లదె, ఉళిద ప్రాణఘాతక పాతకరివరెత్తలు,
శ్రీశైల చెన్నమల్లికార్జునయ్య

తెలుగు భావం:

ఈ మర్మాన్ని ఎవరు తెలుసుకోగలరయ్యా? అహంకారాన్ని వీడిన శరణుడి పరమ స్థితీ, పంచేంద్రియాల రహస్యాన్ని ఎరిగిన శరణుడి అంతరంగమూ దేహభావం వదిలిన శరణుడికే ఎరుక! అది లేని మిగతా ప్రాణఘాతకులు, పాతకులు శ్రీశైల చెన్నమల్లికార్జునుడితత్త్వానికి ఎంత దూరమో కదా!

75.

తెలుగు లిపి:

ఈళె నింబె మావు మాదలకె హుళినీరనెరెదవరార?

కబ్బు బాళె అలను నారివాళక్కె సిహినీరనెరెదవరార?
కళవె రాజాన్న శాల్యాన్నక్కె ఓగరద ఉదకవనెరెదవరార?
మరుగ మల్లిగె పచ్చె ముడివాళక్కె
పరిమళదుదకవనెరెదవరార?
ఇంతీ జలవు ఒందే, నెలను ఒందే, ఆకాశవు ఒందే.
జలవు వు ద్రవ్యంగళ కూడి
తన్న పరిబేరాగిహ హాంగె,
ఎన్నదేవ చెన్నమల్లికార్జునయ్యను
హలవు జగంగళ కూడికొండిర్దడేను తన్న పరి బేరె.

తెలుగు భావం:

దెబ్బ, నిమ్మ, మామిడి, మాతులుంగ వృక్షాలకు పుల్లటి నీళ్ళు పోసినవారెవరు? చెరకు, అరటి, పనస, కొబ్బరి చెట్లకు తియ్యటి నీళ్ళు పోసినవారెవరు? వివిధ రకాల వరి పంటలకు రుచికరమైన నీళ్ళు పోసినవారెవరు? మరువము, మల్లె, సంపంగి, కురువేరు పూలకు సువాసనల నీళ్ళు పోసినవారెవరు? పంచభూతాలైన నీరు ఒకటే, నేల ఒకటే, ఆకాశం ఒకటే! ఆ నీరు వేర్వేరు పదార్థాలతోకలిసినప్పుడు తన స్వభావాన్ని వేర్వేరుగా మార్చుకున్నట్లే, నా దేవుడైన చెన్నమల్లికార్జునుడుఅనేక జగత్తులలోనిండియున్నా తన ప్రత్యేక దివ్య స్వభావాన్ని వేరుగానే నిలుపుకుంటాడు.

76.

తెలుగు లిపి:

ఉడువె నాను లింగక్కెందు,
తొడువె నాను లింగక్కెందు,
మాడువె నాను లింగక్కెందు,
నోడువె నాను లింగక్కెందు,
ఎన్నంతరంగ బహిరంగగళు లింగాక్కాగి.
మాడియు మాడుదంతిప్పె నోడా.

ఆనెన్న చెన్నమల్లికార్జుననొళగాగి
హత్తరొడనె హన్నోండాగిప్పుదునేన హేళువెనవ్వా?

తెలుగు భావం:

నేను వస్త్రాలుధరించేది లింగం కోసమే, ఆభరణాలు వేసుకునేది లింగం కోసమే, పని చేసేది లింగం కోసమే, చూసేది లింగం కోసమే! నా అంతరంగము, బహిరంగము సమస్తము ఆ లింగం కోసమే సమర్పితం. పనులు చేస్తూకూడా ఏమీ చేయనిదానిలా ఉంటాను. నా చెన్నమల్లికార్జునుడిలోఐక్యమైనదిమందితో ఉంటూనే పదకొండో దానిలా భిన్నంగా ఉండడాన్ని ఏమని చెప్పనమ్మా!

77.

తెలుగు లిపి:

ఉణలెందు బంద సుఖ ఉండల్లదె హరియదు.
కాణలెందు బంద దుఃఖ కండల్లదె హరియదు.
తనువింగె బంద కర్మ హరివ కాలక్కె
చెన్నమల్లికార్జునదేవరుకడెగణ్ణినింద నోడిదరు.

తెలుగు భావం:

అనుభవించడానికి వచ్చిన సుఖం అనుభవిస్తే తప్ప తొలగిపోదు. చూడటానికి వచ్చిన దుఃఖం చూసి భరిస్తే తప్ప సమసిపోదు. ఈ దేహానికి పట్టిన కర్మలన్నీ తొలగిపోయే సమయం వచ్చినప్పుడు, చెన్నమల్లికార్జునదేవుడు తన కరుణా కటాక్ష వీక్షణలతో నన్ను చూశాడు.

78.

తెలుగు లిపి:

ఉరియ ఫణియనుట్టుఊరింద హొరగిరిసి,

కరెయలట్టిద సఖియ నెరెద నోడెలెగవ్వా.
తూర్యావస్థెయల్లి తూగి తూగి నోడి
బెరగాగి నిలలారెనవ్వా.
ఆరవస్థె కర హిరిదు వెల తాయె.
గిరి బెందు తరువుళిదు హొన్నరళెయ మరనులివాగ
హిరియతనగొడిసి నెరెవెను చెన్నమల్లికార్జునన

తెలుగు భావం:

మండే సర్పాలను ధరించి, ఊరి బయట నివసించే శివుడిని పిలవడానికి పంపిన చెలికత్తె ఆయనతో కలిసిన వింతను చూడవే అమ్మా! తూర్యావస్థలో తూగి తూగి చూసి ఆశ్చర్యంతో నిలబడలేకున్నాను. ఈ అవస్థ చాలా గొప్పది ఓ తల్లీ! పర్వతం కాలిపోయి చెట్టుమిగిలి, బంగారు పత్తి చెట్టుశబ్దం చేస్తున్నవేళ, నా అహంకారాన్ని (అధిపత్యాన్ని) వదులుకొని చెన్నమల్లికార్జునుడిని కలుసుకుంటాను.

79.
తెలుగు లిపి:

ఉరియొడ్డిదడె సీతళవెనగె.
గిరిమేలే బిద్దర పుష్పవెనగె.
సముద్రమేలువాయిదర కాలువెయెనగె.
చెన్నమల్లికార్జునానిమ్మాణెయంబుదు తలయెత్తి
బారద భారవెనగె.

తెలుగు భావం:

నాపై నిప్పులు చల్లితే అది నాకు చల్లదనమవుతుంది. కొండ వచ్చి నాపై పడితే అది నాకు పూలవాన అవుతుంది. సముద్రం పొంగి వస్తే అది నాకు చిన్న కాలువ అవుతుంది. కానీ ఓ

చెన్నమల్లికార్జునానీపై ఒట్టుఅని పలికే నిష్ఠఉందే, అది నా తల ఎత్తుకోలేనంతగొప్ప బాధ్యతాన భూయిష్టమైఘోరమయ్యా!

80.

తెలుగు లిపి:

ఉసురిన పరిమళవిరలు
కుసుమద హంగేకయ్యా
క్షమె దమె శాంతి సైరణయిరలు
సమాధియ హంగేకయ్యా లోకవె తానాద బళిక
ఏకాంతద హంగేకయ్యా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

శ్వాసలోనే పరిమళం ఉన్నప్పుడు పూలతో పని ఏముందయ్యా? ఓర్పు, దమము, శాంతి, సహనము తనలో నిండి ఉన్నప్పుడు సమాధి స్థాయితోపని ఏముందయ్యా? లోకమంతా తానై నిండిన తర్వాత ప్రత్యేక ఏకాంతంతో పని ఏముందయ్యా చెన్నమల్లికార్జునా

81.

తెలుగు లిపి:

ఉళుహువ, కరవ నేహవుంటె నిమ్మల్లి
సంసారక్కెడెయా [ద] భక్తి యొళవె
ఎన్నదేవ చెన్నమల్లికార్జునయ్యా
ఏన హేళువెనయ్య లజ్జెయ మాటను

తెలుగు భావం:

నన్ను కాపాడే, ఆదుకునే నిశ్చలమైనప్రేమ నీలో ఉందా? సంసారంలో చిక్కుకోకుండా ఉండే నిజమైనభక్తి నాలో ఉందా? నా దేవుడైన చెన్నమల్లికార్జునయ్యా!నా లజ్జాకరమైనస్థితిని నీతో ఏమని చెప్పనయ్యా?

**82.**

**తెలుగు లిపి:**

ఉళ్ళుదొందు తను, ఉళ్ళుదొందు మన.
నానిన్నావ మనదల్లి ధ్యానవ మాడువెనయ్యా?
సంసారవనావ మనదల్లి తల్లీయవాహెనయ్యా?
అకటకటా, కెట్టె కెట్టె ? సంసారక్కల్లా పరమార్థక్కల్లా!
రదక్కె బిట్ట కరువినంతె?
బిల్వ బెళవలకాయనొందాగి హిడిబహుదె
చెన్నమల్లికార్జునా?

**తెలుగు భావం:**

నాకున్నది ఒకే శరీరం, ఒకే మనస్సు. నేనిప్పుడు ఏ మనస్సుతో నిన్ను ధ్యానించనయ్యా? ఏ మనస్సుతో సంసారంలో లీనమవ్వనయ్యా? అయ్యో! నేను చెడిపోయాను! సంసారానికీ కాక, పరమార్థానికీకాక రెంటికీ చెడ్డ పశువులా అయ్యాను. మారేడు కాయను, వెలగకాయను ఒకే చేత్తో పట్టుకోవడంసాధ్యమవుతుందా చెన్నమల్లికార్జునా?

**83.**

**తెలుగు లిపి:**

ఊడిదడుణ్ణదు, నీడిదడొలియదు.
కాదదు బేదదు ఒలియదు నోడా.
ఊడిదడుండు నీడిదడొలిదు బేడిద వరవ కొడువ
జంగమలింగద పాదవ హిడిదు బదుకిదె,

కాణా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

బాహ్యమైనటువంటి లింగానికి నైవేద్యం పెడితే తినదు, అర్పించినా స్పందించదు. అది నిన్ను కోరదు, వేడదు, ప్రసన్నం కాదు. కానీ భోజనం పెడితే తిని, అర్పిస్తే సంతోషించి, అడిగిన వరాలను ప్రసాదించే జంగమలింగానికి (శరణునికి) పాదాభివందనం చేసి నేను తరించాను చూడు చెన్నమల్లికార్జునా

84.

తెలుగు లిపి:

ఊర నడువె ఒందు బేంటె బిద్దిత్తు
ఆరు కండవరు తోరిరయ్యా.
ఊరిగె దూరువెనగుసెయనిక్కువె
అరసువెనెన్న బేంటెయ.
అరితు అరియదె ఒందు బేంటెయనాడిదెను.
అరసికొడా, చెన్నమల్లికార్నా .

తెలుగు భావం:

ఊరి మధ్య ఒక వేట దొరికింది. చూసినవారు ఎవరైనా నాకు చూపించండి! ఊరందరికీ చాటింపు వేసి, తలుపులు మూసి నా వేటను నేను వెతుకుతాను. తెలిసి తెలియక ఒక వేటను ఆడాను. దానిని వెతికి నాకందించు చెన్నమల్లికార్జునా

85.

తెలుగు లిపి:

ఊర ముందె హాలతొరె ఇరలు

ನೀರಡಸಿ ಬಂದೆನಲ್ಲಯ್ಯ ನಾನು.
ಬರುದೊರೆವೋದವಳೆನ್ನನಪ್ಪದಿರಯ್ಯಾ.
ನೀನೊತ್ತಿದ ಕಾರಣ ಬಂದೆನಯ್ಯ.
ಹೆರಿಗೆ ಕೂತವಳ ತೊಗೆದಪ್ಪುವನೆಗ್ಗ ನೋಡಾ ?
ಈ ಸೂನೆಗಾರಂಗೆ ಕುರಿಯ ಮಾರುವರೆ?
ಮಾರಿದರೆಮ್ಮವರೆನ್ನ ನಿನಗೆ.
ಎನ್ನತ್ತ ಮುಂದಾಗಿದೊರು, ಎನ್ನಮೇಲೆ ಕಾಲನಿಡದಿರು.
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಂಗೆಸಲೆ ಮಾರುವೋದವಳಾನು.

తెలుగు భావం:

ఊరి ముందే పాల ఏరు ప్రవహిస్తుంటేదాహంతో నేను వచ్చానయ్యా. వ్యర్థంగా కొట్టుకుపోయే నన్ను కౌగిలించుకోవద్దునీవు వత్తిడి చేసినందుకే నేను వచ్చానయ్యా. ప్రసవ వేదనలో ఉన్న స్త్రీని పట్టుకొనికౌగిలించుకుంటారా ఏ మూఢుడైనా? ఈ కటికవాడికి గొర్రెను అమ్ముతారా? నన్ను నీకు అమ్మేశారయ్యా నావారు. నా వైపు రాకు, నాపై అడుగు పెట్టకు. నేను చెన్నమల్లికార్జునుడికినన్ను నేను అమ్ముకున్నదాన్ని!

**86.**

తెలుగు లిపి:

ಊರ ಸೀರೆಗೆ ಅಸಗ ತಡಬಡಗೊಂಬಂತೆ
ಹೊನ್ನೆನ್ನದು, ಮಣ್ಣೆನ್ನದು ಎಂದು ನೆನೆನೆನೆದು ಬಡವಾದೆ.
ನಿಮ್ಮನರಿಯದ ಕಾರಣ ಕೇಮ್ಮನೆ ಕೆಟ್ಟೆನಯ್ಯಾ
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ನಾ .

తెలుగు భావం:

ఊరి చీరలన్నిటికీ చాకలివాడు ఆరాటపడి శ్రమపడినట్లు—ఈ పొన్ను నాది, ఈ మన్ను నాది అని రాత్రింబవళ్ళు తలచి తలచి క్షీణించిపోయాను. నిన్ను తెలుసుకోని కారణంగా ఊరకనే చెడిపోయానయ్యా చెన్నమల్లికార్జునా

**87.**

**తెలుగు లిపి:**

ఉదయదలెద్దునిమ్మ నెనెవెనయ్యా.
కసదెగెదు చళెయ కొట్టు
నిమ్మ బరవ హారుతిర్దెనయ్యా.
హసె హందరవనిక్కి నిమ్మడిగళిగెదెమాదుకొండిర్దెనయ్యా.
చెన్నమల్లికార్జునయ్యానీనావాగ బందెయా ఎన్న దేవా?

**తెలుగు భావం:**

ఉదయాన్నే లేచి నిన్ను తలచుకుంటానయ్యా. ఇల్లంతా తుడిచి, నీళ్ళు చల్లి, నీ రాక కోసం ఎదురుచూస్తున్నానయ్యా కల్యాణ మంటపం వేసి నీ దివ్య పాదాలకు చోటు సిద్ధం చేశానయ్యా. ఓ చెన్నమల్లికార్జునయ్యానా దేవుడా, నీవు ఎప్పుడు వస్తావయ్యా?

**88.**

**తెలుగు లిపి:**

ఉదయాస్తమానవెంబెరడు కొళగదల్లి,
ఆయుష్యవెంబ రాశి అళెదు తీరద మున్న
శివన నెనెయిరె! శివ   నెనెయిరె! ఈ జన్మ బళికిల్లా
చెన్నమల్లికార్జునదేవరదేవనెనెదు
పంచమహాపాతకరెల్లరు ముక్తి పడెదరందు?

**తెలుగు భావం:**

సూర్యోదయము, సూర్యాస్తమయము అనే కొలమానాలతో ఆయుష్షుఅనే ధాన్యపు రాశి కరిగిపోకముందే శివుడిని తలచుకోండి! శివుడిని స్మరించండి! ఈ మానవ జన్మ మళ్ళీ రాదు. ఆ చెన్నమల్లికార్జునదేవుడిని తలచుకొని పంచమహాపాతకులు సైతం ఆనాడే ముక్తి ని పొందారు కదా!

89.

తెలుగు లిపి:

ఉపమాతీతరు రుద్రగణంగుళు,
అవరెన్న బంధుబళగంగుళు.
నమ్మ శ్రీశైల చెన్నమల్లికార్జున
ఒలిదడె మరళిత్త బారెనమ్మా తాయె.

తెలుగు భావం:

పోలికలకు అతీతులైన రుద్రగణాలు నా బంధువులు, నా చుట్టాలు మా శ్రీశైల చెన్నమల్లికార్జునుడునన్ను కరుణిస్తే, నేను మళ్ళీ ఈ లౌకిక లోకానికి తిరిగి రానమ్మా ఓ తల్లీ!

90.

తెలుగు లిపి:

ఉరక్కె జవ్వనగళు బారద మున్న,
మనక్కె నాచికాగళు తోరద మున్న,
నమ్మవరందే మదువెయ మాడిదరు
సిరిశైల చెన్నమల్లికార్జునంగె
హెంగూసెంబ భావ తోరద మున్న నమ్మవరందే
మదువెయ మాడిదరు ..

తెలుగు భావం:

వక్షస్థలానికి యవ్వన వికారాలు రాకముందే, మనస్సుకు లౌకిక సిగ్గుబిడియాలు తెలియకముందే, చిన్నతనంలోనే నావారు నన్ను ఆ శ్రీశైల చెన్నమల్లికార్జునుడికిఇచ్చి వివాహం చేశారు. నేను ఒక స్త్రీని అనే ఐహిక భావన నాలో కలగకముందే, నన్ను ఆ పరమశివునికి అప్పగించి పెళ్ళి చేశారు!

91.

తెలుగు లిపి:

ఎనగేకయ్యా నా ప్రపంచి న పుత్థళి.
మాయికద మలభాండ, ఆతురద భవనిళయ.
జలకుంభద ఒడెయల్లి ఒసరువ నెలెవనెగేకయ్యా?
బెరళు తాళెహణ్ణ హిసుకిదడె మెలలుంటే?
బిత్తెల్లాజీవ అదరొప్పద తెర ఎనగె.
ఎన్న తప్పనొప్పగొళ్ళి,
చెన్నమల్లికార్జునదేవరదేవివె అణ్ణగళిరా.

తెలుగు భావం:

ఈ లౌకిక ప్రపంచపు బొమ్మ నాకెందుకయ్యా? ఇది మాయతో కూడిన అశుచికరమైనపాత్ర, ఆత్రుతతో కూడిన సంసార గృహం. నీటి కుండ పగిలి నీరు కారిపోయే ఇల్లునాకెందుకయ్యా? తాటి పండును వేళ్ళతో పిండితే తినడానికి ఏమైనాదొరుకుతుందా? నా జీవమంతా ఈ సంసారానికి తగనిదైపోయింది. ఓ చెన్నమల్లికార్జునదేవా, ఓ సోదరులారా! నా తప్పులను మన్నించి స్వీకరించండి.

92.

తెలుగు లిపి:

ಎನ್ನ ಕಾಯ ಮಣ್ಣುಜೀವ ಬಯಲು,
ಆವುದ ಹಿಡಿವೆನಯ್ಯಾ. ದೇವಾ,
ನಿಮ್ಮನಾವ ಪರಿಯಲ್ಲಿ ನೆನೆವೆನಯ್ಯಾ?
ಎನ್ನ ಮಾಯೆಯನು ಮಾಣಿಸಯ್ಯಾ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

తెలుగు భావం:

నా దేహమేమో మన్ను, నా జీవుడేమో శూన్యం (బయలు); నేనే దేనిని పట్టుకోగలనయ్యా? ఓ దేవా! నిన్ను ఏ విధంగా స్మరించగలనయ్యా? నాలోని ఈ మాయను తొలగించయ్యా చెన్నమల్లికార్జునా

93.
తెలుగు లిపి:

ಎನ್ನ ತುಂಬಿದ ಜವ್ವನ, ತುಳುಕುವ ಮೋಹನವ,
ನಿನಗೆ ಇಂಬು ಮಾಡಿಕೊಂಡಿರ್ದೆನೆಲ್ಲಾಪೆಲೆಯಯ್ಯಾ.
ಎನ್ನ ಲಂಬಿಸುವ ಲಾವಣ್ಯದ ರೂಪುರೇಖೆಗಳ
ನಿನ್ನ ಕಣ್ಣಿಂಗೆ ಕೈವಿಡಿದಂತೆ ಮಾಡಿರ್ದೆನೆಲ್ಲಯ್ಯ.
ನಿನ್ನ ಮುಂದಿರಟ್ಟಲನ್ಯರು ಕೊಂಡೊಯಿವಾಗಲೆಂತು
ಸೈರಿಸಿದೆ ಹೇಳಾ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

తెలుగు భావం:

నా నిండు యవ్వనాన్ని, ఉప్పొంగే నా సౌందర్యాన్ని నీ కోసమే దాచి ఉంచానయ్యా. నన్ను ఆకర్షించే ఈ లావణ్యాన్ని, రూపురేఖలను నీ చూపులకే కానుకగా అర్పించానయ్యా. నీ సమక్షంలోనే ఇతరులు నన్ను లాక్కొని పోతుంటే ఎలా ఓర్చుకుని ఊరుకున్నావో చెప్పయ్యా చెన్నమల్లికార్జునా

94.

తెలుగు లిపి:

ఎన్న నానరియదల్లి ఎల్లిర్ద హేళయ్యా
చిన్నదొళగణ బణ్ణదంతె ఎన్నొళగిర్ద.
అయ్యా ఎన్నొళగె ఇనితిర్దుమైదోరద
భేదవ నిమ్మల్లి కండె కాణా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

నన్ను నేను తెలుసుకోలేని స్థితిలో నీవు ఎక్కడ ఉన్నావో చెప్పయ్యా? బంగారంలో కాంతి దాగి ఉన్నట్లునాలోనే నీవు ఉన్నావు. అయ్యా! నాలోనే అంతగా ఉండి కూడా ప్రత్యక్షం కాకపోవడం అనే ఈ భేదాన్ని నీలోనే చూశాను సుమా చెన్నమల్లికార్జునా

95.

తెలుగు లిపి:

ఎన్న నాలగెగె బప్పరుచి నిమగర్పిత.
ఎన్న నాసికక్కె బప్ప పరిమళ నిమగర్పిత.
ఎన్న కాయక్కె బప్ప సుఖ నిమగర్పిత.
చెన్నమల్లికార్జునయ్యానిమగర్పిసద మున్న ముట్టలమ్మెనయ్యా.

తెలుగు భావం:

నా నాలుకకు లభించే రుచి నీకే అర్పితం. నా ముక్కుకు సోకే సువాసన నీకే అర్పితం. నా శరీరానికి లభించే సుఖం నీకే అర్పితం. ఓ చెన్నమల్లికార్జునయ్యానీకు అర్పించకుండా నేను దేనినీ తాకనయ్యా.

96.

తెలుగు లిపి:

ಎನ್ನ ಪ್ರಾಣ ಜಂಗಮ, ಎನ್ನ ಜೀವ ಜಂಗಮ,
ಎನ್ನ ಪುಣ್ಯದ ಫಲವು ಜಂಗಮ
ಎನ್ನ ಹರುಷದ ಮೆರೆ ಜಂಗಮ
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾಜಂಗಮ ತಿಂಥಿಣಿಯಲೋಲಾಡುವೆ.

తెలుగు భావం:

నా ప్రాణము జంగమమే, నా జీవము జంగమమే, నా పుణ్యఫలము జంగమమే, నా ఆనందపు హద్దుకూడా జంగమమే! చెన్నమల్లికార్జునానేను ఆ జంగమ సమూహపు సాంగత్యంలోనే తేలియాడుతాను.

97.

తెలుగు లిపి:

ಎನ್ನ ಮನ ಪ್ರಾಣ ಭಾವ ನಿಮ್ಮಲ್ಲಿ ನಿಂದಬಳಿಕ
ಕಾಯದ ಸುಖವ ನಾನೇನೆಂದರಿಯೆನು.
ಆರು ಸೋಂಕಿದರೆಂದರಿಯೆನು.
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನನಮನದೊಳಗೆ ಒಚ್ಚತವಾದ ಬಳಿಕ
ಹೊರಗೇನಾಯಿತ್ತೆಂದರಿಯೆನು.

తెలుగు భావం:

నా మనస్సు, ప్రాణము, భావము నీలో నిలిచిపోయిన తర్వాత దేహ సుఖం అంటే ఏమిటో నాకు తెలియదు. నన్ను ఎవరు తాకుతున్నారో కూడా ఎరుగను. చెన్నమల్లికార్జునుడూ మనస్సులో పరిపూర్ణంగా నిండిన తర్వాత బయట ఏమి జరుగుతుందో నాకు అసలే తెలియదు.

98.

తెలుగు లిపి:

ಎನ್ನ ಮನವ ಮಾರುಗೊಂಡನವ್ವಾ,

ಎನ್ನ ತನುವ ಸೂರೆಗೊಂಡನವ್ವಾ,

ಎನ್ನ ಸುಖವನೊಪ್ಪುಗೊಂಡನವ್ವಾ.

ಎನ್ನ ಇರವನಿಂಬುಗೊಂಡನವ್ವಾ.

ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನನೊಲುಮೆಂಬೆವಳಾನು.

తెలుగు భావం:

ఆయన నా మనస్సును గెలుచుకున్నాడమ్మా, నా శరీరాన్ని దోచుకున్నాడమ్మా, నా సుఖాన్ని తనదిగా స్వీకరించాడమ్మా, నా ఉనికినే తనలో కలుపుకున్నాడమ్మా! నేను ఆ చెన్నమల్లికార్జునుడి అనుగ్రహానికి పాత్రురాలినమ్మా.

99.

తెలుగు లిపి:

ఎన్న మాయద మదవ మురియయ్యా.

ఎన్న కాయద కత్తెలెయ కళెయయ్యా.

ఎన్న జీవద జంజడవ మాణిసయ్యా.

ఎన్న దేవ చెన్నమల్లికార్జునయ్యా

ఎన్న సుత్తిద ప్రపంచవ బిడిసా నిమ్మ ధర్మ

తెలుగు భావం:

నా మాయ అనే అహంకారాన్ని తుంచివేయి. నా దేహమనే చీకటిని తొలగించు. నా జీవుడి గందరగోళాన్ని (జంజటాన్ని) మాన్పించు. నా దేవుడైన చెన్నమల్లికార్జునయ్యానన్ను చుట్టుముట్టిన ఈ ప్రపంచ బంధాల నుండి నన్ను విడిపించడం నీ ధర్మమయ్యా.

100.

తెలుగు లిపి:

ఎన్న మీసల బీసర మాడిదెయల్లయ్య.
ఎన్న మీసల బీసాది కళెదెయల్లయ్య.
ఎన్న భాషెయ పైసరమాడిదెయల్లయ్య.
ఎన్న భాషెగె దోషవ తోరిసిదెయల్లయ్య.
ఎన్న మీసల కాయవ నిమగెందిరిసికొండిద్దడె,
బీసాది కళెవరె హేళా తందె?
ఏను కాల నిమగె నాను మాడిద తప్ప
ఈ సమయదల్లి హోరిసి కొందెయల్లాచెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

నీ కోసం కేటాయించిన నా జీవితాన్ని వ్యర్థం చేశావయ్యా! నా పవిత్రతను పక్కకు నెట్టివేశావయ్యా! నా ప్రతిజ్ఞను విఫలం చేశావయ్యా! నా మాటకే దోషం తెచ్చావయ్యా! నా ఈ పవిత్ర దేహాన్ని నీ కోసమే దాచుకుంటే, నన్ను ఇలా విసిరికొడతారా తండ్రీ? నేను నీకు చేసిన ఏ ప్రాచీన తప్పిదానికి ఈ సమయంలో నన్ను ఇలా బలిచేసి చంపావయ్యా చెన్నమల్లికార్జునా

101.

తెలుగు లిపి:

ఎన్నంతె పుణ్యగైదవరుంటె,
ఎన్నంతె భాగ్యంగైదవరుంటె,
కిన్నరనంతప్ప సోదరరెనగె,
ఏళేళు జన్మదల్లి శివభక్తరె బంధుగళెనగె.
చెన్నమల్లికార్జుననంతప్పగండ నోడా ఎనగె.

తెలుగు భావం:

నా అంత పుణ్యం చేసుకున్నవారు ఉన్నారా? నా అంత భాగ్యవంతులు ఉన్నారా? కిన్నరయ్య లాంటి మహానుభావుడు నాకు సోదరుడు, ఏడేడు జన్మల శివభక్తులేనాకు బంధుమిత్రులు! చూడండి, ఆ చెన్నమల్లికార్జునుడేనాకు భర్తగా లభించాడు!

102.

తెలుగు లిపి:

ఎన్ననిరిదడె సైరిసువె, ఎన్న కొరెదడె సైరిసువె,
ఎన్న కడిదు హరహిదడె మనక్కె తారెను.
చెన్నమల్లికార్జునయ్యానిమ్మ శరణరనొదనెన్న
కణ్ణ ముందె కండు మొగెదుండమృతదంతె ఆదెనయ్యా.

తెలుగు భావం:

నన్ను పొడిచినా ఓర్చుకుంటాను, నన్ను కోసినా ఓర్చుకుంటాను, నన్ను నరికి ముక్కలు చేసినా మనస్సుకు తీసుకోను. చెన్నమల్లికార్జునయ్యానీ శరణులను నా కళ్ళముందు చూడగానే అమృతాన్ని దోసిళ్లతో తాగినట్లుపరవశించిపోతానయ్యా!

103.

తెలుగు లిపి:

ఎమ్మెగొందు చింతె సమ్మగారగొందు చింతె.
ధర్మిగొందు చింతె కర్మిగొందు చింతె.
ఎనగె ఎన్న చింతె, తనగె తన కామద చింతె.
ఒల్లెహోగు, సెరగ బిదు మరుళె.
ఎనగె చెన్నమల్లికార్జునదేవరఒలివరో
ఒలియరొ ఎంబు చింతె?

తెలుగు భావం:

ఎనుముకు ఒక చింత అయితే, తోలు కుట్టేవాడికి మరొక చింత. ధర్మాత్ముడికి ఒక చింత అయితే, పాపికి మరొక చింత. నాకు నా చింత ఉంటే, వీడికేమో వీడి కామవికారపు చింత! పో అవతలికి, నా చెంగు వదులు ఓ పిచ్చివాడా! నాకు ఆ చెన్నమల్లికార్జునదేవుడు ప్రసన్నుడవుతాడో కాడో అనే ఆరాటపు చింతలో నేను ఉంటే నీకేమిటిది?

**104.**

**తెలుగు లిపి:**

ఎరద ముళ్ళినంతె పరగండరెనగవ్వా.
సోంకలమ్మె సుళియలమ్మెద
నంబి నచ్చి మాతాదలమ్మెనవ్వా.
చెన్నమల్లికార్జుననల్లదుళిదండరిగె ఉరదల్లి
ముళ్ళుంటెందు నానప్పలమ్మెనవ్వా.

**తెలుగు భావం:**

పరాయి పురుషులు నాకు కత్తి ముళ్ళ లాంటివారమ్మా! వారిని తాకలేను, వారి దరిదాపులకు వెళ్ళలేను, నమ్మి మాట్లాడలేనమ్మా.ఆ చెన్నమల్లికార్జునుడుతప్ప మిగిలిన పురుషుల గుండెల్లో ముళ్ళు ఉన్నాయమ్మా, అందుకే నేను వారిని కౌగిలించుకోలేను.

**105.**

**తెలుగు లిపి:**

ఎన్న భక్తి బసవణ్ణన ధర్మ, ఎన్న జ్ఞానప్రభువిన ధర్మ,
ఎన్న పరిణామ చెన్నబసవణ్ణన ధర్మ.
ఈ మూవరు ఒందొంద కొట్టోదెనగె
మూరు భావవాయిత్తు
ఆ మూరను నిమ్మల్లి సమర్పిసిద బళిక

ಎನಗಾವ ಜಂಜಡವಿಲ್ಲ. ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

తెలుగు భావం:

నా భక్తి బసవణ్ణ ఇచ్చిన ప్రసాదం, నా జ్ఞానంఅల్లమప్రభు ఇచ్చిన ప్రసాదం, నా పరిణామ గుణం చెన్నబసవణ్ణ ఇచ్చిన ప్రసాదం. ఈ ముగ్గురూఒక్కొక్కటి ఇవ్వడం వల్ల నాకు మూడు భావాలు ఏర్పడ్డాయి ఆ మూడింటినీ నీకే సమర్పించిన తర్వాత నాకు ఏ జంజటం (సంసార తాపత్రయం) లేదు చెన్నమల్లికార్జునా

106.

తెలుగు లిపి:

ಎರೆಯಂತೆ ಕರಕರಗಿ, ಮಳಲಂತೆ ಜರಿಜರಿದು,
ಕನಸಿನಿಲ್ಲಿ ಕಳವಳಿಸಿ, ಆನು ಬೆರಗಾದೆ.
ಆವಿಗೆಯ ಕಿಚ್ಚು ನಂತೆ ಸುಳಿಸುಳಿದು ಬೆಂದೆ
ಆಪತ್ತಿಗೆ ಸಖಿಯರನಾರನೂ ಕಾಣೆ.
ಅರಸಿ ಕಾಣದ ತನುವ, ಬೆರಸಿ ಕೂದದ ಸುಖವ,
ಎನಗೆ ನೀ ಕರುಣಿಸಾ, ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

తెలుగు భావం:

మట్టి పెళ్ళలా కరిగిపోయాను, ఇసుక తిన్నెలా జారిపోయాను, కలల్లోకలవరపడి ఆశ్చర్యపోయాను. కుండలు కాల్చే కొలిమి మంటలా రగిలి కాలిపోయాను. ఈ ఆపద సమయంలో ఆదుకునే చెలికత్తె ఒక్కరు కూడా కనిపించలేదు. వెతికినా దొరకని ఈ దేహాన్ని, లీనం కాకుండా పొందని పరమ సుఖాన్ని నాకు ప్రసాదించు చెన్నమల్లికార్జునా

107.

తెలుగు లిపి:

ಎಲುವಿಲ್ಲದನಾಲಗೆ ಹೌದಕುಳಿಗೊಂಡಾದುದು,
ಎಲೆ ಕಾಲಂಗೆ ಗುರಿಯಾದ ಕರ್ಮಿ.
ಉಲಿಯದಿರು, ಉಲಿಯದಿರು ಭವಭಾರಿ ನೀನು.
ಹಲವು ಕಾಲದ ಹುಲುಮನುಜಂಗೆ
ಹುಲುಮನುಜ ಹೆಂಡತಿ ಇವರಿಧ್ದರೆ ಅದಕ್ಕದು ಸರಿ.
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನನೊಂಡನೆನಗೆ
ಲೋಕದೊಳಗ್ವೆಂಡಿರುಂಟಾದರೆ ಮಾದಿಕೊ, ಎನ್ನ ಬಿದು ಮರುಳೆ.

తెలుగు భావం:

ఎముక లేని నాలుక అని అడ్డదిడ్డంగా పేలుతున్నావు ఓ కాలానికి గురయ్యే పాపీ! వ్యర్థంగా అరవకు, అరిచి సంసార భారాన్ని పెంచుకోకు. తుచ్ఛుడైన మానవుడికి తుచ్ఛమైనస్త్రీ భార్యగా ఉంటే సరిపోతుంది. కానీ ఆ చెన్నమల్లికార్జునుడేనా భర్త! లోకంలో భార్య కావాలంటే వేరొకరిని పెళ్ళి చేసుకో, నన్ను వదిలిపెట్టుకు వెర్రివాడా!

108.

తెలుగు లిపి:

ఎలె అణ్ణాఅణ్ణా, నీవు మరుళల్లాఅణ్ణా,
ఎన్న నిన్నళవె?
పదినాల్కు లోకవ నుంగిద కామన బాణద గుణ
ఎన్న నిన్నళవె?
వారువ ముగ్గిదదె, మిదిహయ హౌయ్వరె?
ముగ్గిద భంగవ ముందె రణదల్లి తెలివుదు.
నిన్న నీ సంవరిసి కైదువ కొళ్ళిరణ్ణా,
చెన్నమల్లికార్జునెంబూగెగె బెంగొదదిరణ్ణా

తెలుగు భావం:

ఓ సోదరా! నీవు పిచ్చివాడివి కావు సోదరా, నా శక్తి నీ శక్తి ఎంతటిది? పద్నాలుగు లోకాలను మింగే కాముడి బాణ గుణం మన శక్తికి లొంగేదా? గుర్రం తడబడితే దాన్ని కొడతారా? ఆ తడబాటు ఏంటో ముందర యుద్ధరంగంలో తేలుతుంది. నిన్ను నీవు నిగ్రహించుకొని ఆయుధాన్ని పట్టుకోసోదరా, చెన్నమల్లికార్జునుడనేప్రత్యర్థికి వీపు చూపించి పారిపోకండి సోదరా!

109.

తెలుగు లిపి:

వెలె కాలంగె సూరెయాద కర్మి,
వెలె కామంగె గురియాద మరుళె,
బిడు బిడు కైయ
నరకవెందరియదె తడెవరె మనుజా?
చెన్నమల్లికార్జునన్నపూజెయ వేళె తప్పిదరె
నాయక నరక కాణా నినగె.

తెలుగు భావం:

ఓ కాలానికి బలికాబోతున్న పాపీ! కామానికి గురైన ఓ పిచ్చివాడా! నా చేయి వదులు, వదులు! ఇది నరకానికి దారితీస్తుందనితెలియక నన్ను అడ్డుకుంటున్నావామానవుడా? చెన్నమల్లికార్జునుడి పూజా సమయం దాటిపోతే నీకు ఘోరమైననరకం తప్పదు చూడు!

110.

తెలుగు లిపి:

వెలె తాయి నీనంతిరు,
వెలె తందె నీనంతిరు,
వెలె బంధువె నీనంతిరు,
వెలె కులవె నీనంతిరు,
వెలె బలవె నీనంతిరు.

చెన్నమల్లికార్జుననకూడువ భరదింద
హోగుత్తిద్దేనె. నిమగె శరణార్థి శరణార్థి..

తెలుగు భావం:

ఓ తల్లీ నీవు అక్కడే ఉండు, ఓ తండ్రీ నీవు అక్కడే ఉండు, ఓ బంధువులారా మీరు అక్కడే ఉండండి, ఓ కులమా నీవు అక్కడే ఉండు, ఓ బలం (అహంకారం) నీవు అక్కడే ఉండు! నేను చెన్నమల్లికార్జునుడినితెలుసుకునే ఆత్రుతతో వెళుతున్నాను. మీ అందరికీ నా శరణార్థి, శరణార్థి!

111.

తెలుగు లిపి:

ఎలె దేవా, సకల కరణంగళ ఉపటళక్కంజి
నిమ్మ శరణర మరెలొక్కు కారుణ్యమం పడెదు,
బందు నిమ్మ శ్రీ మూర్తి య కండె. ఇన్ను ఎన్న
నిమ్మొళగె ఐక్యవ మాడికొళ్ళా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

ఓ దేవా! సమస్త ఇంద్రియాల వేధింపులకు భయపడి, నీ శరణుల ఆశ్రయం పొంది వారి కరుణను సంపాదించాను. వచ్చి నీ దివ్య మూర్తి ని దర్శించుకున్నాను. ఇక నన్ను నీలో ఐక్యం చేసుకో చెన్నమల్లికార్జునా

112.

తెలుగు లిపి:

ఏళుకోటి మహామంత్ర. ఉపమంత్రగళిగె లెక్కవిల్ల.

చిత్తవ్యాకులనాగి భ్రమిసదిరా మనవె. శివశివ
నమో నమో. శివశివా. శివాశరణెంజదె సాలదె,
అదేంతెంజదె శివధర్మ- శివేతి మంగలం నామ
యస్యవాచి ప్రవర్తతే భస్మీ భవంతి తథ్యాశుమహాపాతక
కోటియః ఇంతెం దుదాగి ఎనగిదే మంత్ర ఎనగిదే తంత్ర
ఎనగదె గతిమతి చైతన్యవయ్య చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

ఏడు కోట్ల మహామంత్రాలు, లెక్కలేనన్ని ఉపమంత్రాలు ఉన్నాయి. ఓ మనస్సా! చిత్తవ్యాకులతతో భ్రమపడకు. "శివ శివ నమో నమో, శివ శివా శరణు" అని పలికితే చాలదా? శివుని మంగళ నామాన్ని స్మరిస్తే కోట్లాదిమహాపాతకాలు భస్మమైపోతాయికాబట్టి నాకిదే మంత్రం, నాకిదే తంత్రం, నాకిదే గతి, మతి, చైతన్యమయ్య చెన్నమల్లికార్జునా

113.
తెలుగు లిపి:

ఎల్ల ఎల్లవనరిదు ఫలవేనయ్యా,
తన్న తానరియబేకల్లదె?
తన్నల్లి అరివు స్వయవాగిరలు అన్యర కేళలుంటే?
చెన్నమల్లికార్జునానీనరివాగి ముందుదోరిద
కారణ నిమ్మింద నిమ్మనరిదేనయ్యా ప్రభువె.

తెలుగు భావం:

సమస్తాన్నితెలుసుకొని ఏమి లాభమయ్యా? తనను తాను తెలుసుకోవాలి గాని! తనలోనే జ్ఞానం స్వయంప్రకాశంగా వెలుగుతుంటే ఇతరులను అడగడం ఎందుకు? చెన్నమల్లికార్జునానీవే జ్ఞానమై నాకు బాట చూపడం వల్ల నీ ద్వారానే నిన్ను తెలుసుకున్నానయ్యా ప్రభువా!

114.

తెలుగు లిపి:

ఎల్లేర గండర శృంగారద పరియల్ల,
ఎన్న నల్లన శృంగారద పరి బేరె.
శిరదల్లి కంకణ, ఉరదమేలందుగె, కివియల్లి హావుగె,
ఉభయ సిరివంతన మొళకాలల్లి జళవట్టిగె.
ఉంగుటదల్లి మూకుతి – ఇదు జాణిరిగె జగుళికె.
చెన్నమల్లికార్జునయ్యన శృంగారద పరి బేరె.

తెలుగు భావం:

అందరి భర్తల శృంగార ధోరణి వేరు, నా ప్రియుడి శృంగార వైఖరి వేరు! శిరస్సుపై కంకణం, వక్షస్థలంపై అందెలు, చెవికి పావుకోళ్ళు, మోకాళ్ళకు నీటి పాత్ర, కాలి బొటనవేలికి ముక్కుపుడక—ఇదంతా లౌకికులకు విడ్డూరంగా అనిపించవచ్చు. నా చెన్నమల్లికార్జునయ్య శృంగార లీల అత్యంత విచిత్రమైనది

115.

తెలుగు లిపి:

ఎల్లర ప్రాణవంగైయలదె
ఎన్న ప్రాణ జంగమదలదె.
ఎల్లర ఆయుష్య శిరదల్లి బరెదిదె
ఎన్న ఆయుష్య నిమ్మల్లి సందిదె.
చెన్నమల్లికార్జునా
నిమ్మ శరణరెన్న ప్రాణలింగవెందు ధరిసిదెను.

తెలుగు భావం:

అందరి ప్రాణం వారి అరచేతిలో ఉంటే, నా ప్రాణం జంగమునిలో ఉంది. అందరి ఆయుష్షు నొసట రాసి ఉంటే, నా ఆయుష్షునీలో లీనమైఉంది. చెన్నమల్లికార్జునా నీ శరణులను నా ప్రాణలింగంగా భావించి ధరించాను.

116.

తెలుగు లిపి:

ఎల్లి హోదదె కలిగె భయవిల్ల,
హందెగె సుఖవిల్ల కాణిరణ్ణా
ఈవంగవగుణవిల్ల, కరుణవుళ్ళవంగె పాపవిల్ల.
నిమ్మ ముట్టి పరధన పరస్త్రీయ తొరెదాతంగె ముందే
భవవిల్ల చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

ధీరుడికి ఎక్కడికి వెళ్ళినా భయం ఉండదు, పిరికివాడికి ఎక్కడా సుఖం ఉండదన్నా! దాతకు దుర్గుణాలుఉండవు, కరుణ గలవాడికి పాపం అంటదు. నీ సేవలో లీనమైపరధనాన్ని, పరస్త్రీని వీడినవాడికి పునర్జన్మ అనేది ఉండదు చెన్నమల్లికార్జునా

117.

తెలుగు లిపి:

ఎళెవరదల్లి మోహమొళె హుట్టిత్తు
గురుహస్తదల్లి అంకురవాయిత్తు
ఏళెలె హోయిత్తుబళెగద నడువె.
కేళెలెయవ్వా, నీను కేళు తాయె.
ఒంబత్తెలె ఎన్నింగె పరిపూర్ణవాయిత్తునోదవ్వా.
చెన్నమల్లికార్జుననొండనెనగె
లోకదవర సంబంధవిల్లెండు బిట్టుతొలగిదెను కాణా వెలెయవ్వా.

తెలుగు భావం:

చిన్నతనంలోనే మోహమనే విత్తనం నాటుకుంది, గురు కరుణాహస్తంతో అది మొలకెత్తింది. బంధుమిత్రుల నడుమ అది ఏడకుల మొక్కలా ఎదిగింది. విను తల్లీ, తొమ్మిది ఆకులతో అది పరిపూర్ణమైందిచెన్నమల్లికార్జునుడేా భర్త, ఇక ఈ లోక బంధాలతో నాకు సంబంధం లేదని వదిలి వచ్చేశానమ్మా!

118.

తెలుగు లిపి:

ఐదు పరియ బణ్ణవ తందు కొట్టదె
నాలుకు మొలెయ హసువాయిత్తు
హసువిన బసిరల్లి కరువు హుట్టిత్తు
కరువు ముట్టలీయదె హాలు కరెదుకొండదె
కర రుచియాయిత్తు
మధుర తలెగేరి అర్థవ నీగాది
ఆ కరువిన బెంబళివిడిదు భవహరియిత్తుచెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

పంచభూతాల రంగుల కలయికతో చతుర్వేదాలనే నాలుగు పొదుగుల ఆవు ఏర్పడింది. ఆ ఆవు కడుపులో జీవుడనే దూడ పుట్టింది. దూడను ముట్టుకోనివ్వకుండాపితికిన భక్తి రసపు పాలు ఎంతో రుచికరమైనవిఆ మధురమైనఆనందం శిరస్సునకెక్కి అజ్ఞానాన్నితరిమివేసి, సంసార బంధాలను తుంచివేసింది చెన్నమల్లికార్జునా

119.

తెలుగు లిపి:

ಒಂದರಳ ಶಿವಂಗೆಂದ ಫಲದಿಂದ
ಶಿವಪದಂಗಳಾದುದ ಕೇಳಿಯರಿಯಾ?
ಒಂದರಳನೇರಿಸುವಲ್ಲಿ ಅಡ್ಡವಿಸಿದರೆ
ಗೊಂದಣದ ಕುಲಕೋಟಿಗೆ ನರಕ ಕಾಣಾ.
ಇಂದು ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನನೋಳೆ ತಡೆದಡೆ
ಮುಂದೆ ಬಹ ನರಕಕ್ಕೆ ಕಡೆಯಿಲ್ಲ ಮರುಳೆ.

తెలుగు భావం:

శివునికి ఒక్క పువ్వు అర్పించిన పుణ్యంతో శివపదాన్ని పొందిన కథలు వినలేదా? పూజించే సమయంలో అడ్డుపడితేఅటువంటి కులానికి నరకం తప్పదు. ఈరోజే చెన్నమల్లికార్జునుని పూజించే సమయాన్ని అడ్డుకుంటేనీకు కలిగే నరకానికి అంతం ఉండదు పిచ్చివాడా!

120.
తెలుగు లిపి:

ఒందల్ల ఎరదల్ల మూరల్ల నాల్కల్ల
ఎంబత్తునాల్కులక్షయోనియొళగెబారద
భవంగళల్లి బందె బందె. ఉండె ఉండె
సుఖాసుఖంగళ. హిందణ జన్మ తానేనాదయ్యా
ఆగలి ముందె నీ కరుణిసా, చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

ఒకటి కాదు, రెండు కాదు, మూడు కాదు, నాలుగు కాదు… ఎనభై నాలుగు లక్షల జీవరాశుల యోనులలో రాని జన్మలంటూ లేకుండా మళ్ళీ మళ్ళీ పుట్టాను సుఖదుఃఖాలను అనుభవించాను. గడిచిపోయిన జన్మలలో ఏమైతేనేంఇకపై నన్ను కరుణించు చెన్నమల్లికార్జునా

121.

తెలుగు లిపి:

ఒడెల కళవళక్కాగి అడవియ పొక్కెను.
గిడుగిడుడప్పదె బేడిదెనెన్నంగక్కెందు.
అవు నీడిదవు తమ్మ లింగక్కెందు.
ఆను బేడి భవియాదెను; అవు నీడి భక్తరదవు.

తెలుగు భావం:

శరీరపు ఆకలి బాధ తాళలేక అడవిలోకి వెళ్ళాను. ప్రతి చెట్టునూనా దేహపోషణ కోసం బిచ్చమెత్తాను. ఆ చెట్లుతమ లింగార్చన కోసమని ఫలాలను అందించాయి. నేను అడిగి భవిని (లౌకికురాలిని) అయ్యాను, అవి అర్పించి భక్తులయ్యాయి ఇకపై అడిగితే నీపై ఒట్టు చెన్నమల్లికార్జునా

122.

తెలుగు లిపి:

ఒడళిల్లద నుడియిల్లద కడెయిల్లద
నల్లన ఒడగూడి సుఖియాదె కేళిరయ్యా.
భాషె పైసరవిల్ల ఓసరిసెనన్యక్కె,
ఆసె మాడెను మత్తె భిన్న సుఖక్కె.
అరళిదు మూరాగి, మూరళిదు ఎరడాగి,
ఎరడళిదు ఒందాగి నిందెనయ్యా,
చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

రూపం లేని, మాటలేని, అంతం లేని నా నాథునితో కూడి సుఖంగా ఉన్నాను వినండి! ఏ విధమైన వ్యర్థ భాషణలు లేవు, అన్యుల వైపు చూడను, వేరే సుఖాలను ఆశించను. త్రిగుణాలు నశించి రెండుగా, ఆ రెండూ నశించి ఏకమైనిలిచానయ్యా చెన్నమల్లికార్జునా

**123.**

**తెలుగు లిపి:**

ఒప్పువ విభూతియ నొసలల్లి ధరిసి,
దృష్టివారి నిమ్మనోడెలొదనె
బెట్టదష్టుతప్పుళ్ళుదెయూ ముట్టలమ్మవు నోదా.
దురిత అన్యాయవ పరిహరిసబల్లదే
'ఓం నమః శివాయ' శరణెంబుదె మంత్ర.
అదేంతెంజదె
'నమః శివాయేతి మంత్రం యః కరోతి త్రిపుండ్రకం
సప్తజన్మకృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి'
ఇంతెండుదాగి,
సింహద మరియ సీళ్నాయి తింబదె భంగవిన్నారదొ
చెన్నమల్లికార్జునా?

**తెలుగు భావం:**

నుదుట విభూతి ధరించి, ప్రేమపూర్వక దృష్టితో నిన్ను దర్శించగానే కొండంత తప్పులున్నా అవి దరిచేరవు. సకల పాపాలను పరిహరించే 'ఓం నమః శివాయ' అనే మంత్రమే శరణు. విభూతి త్రిపుండ్ర ధారణతో నమఃశివాయ మంత్రాన్ని జపిస్తే ఏడు జన్మల పాపాలు తక్షణమే నశిస్తాయి అలాంటప్పుడు సింహపు పిల్లని వీధి కుక్క తింటే అవమానం ఎవరికయ్యా చెన్నమల్లికార్జునా

**124.**

**తెలుగు లిపి:**

ఒబ్బంగె ఇహవుంటు ఒబ్బంగె పరవుంటు,
ఒబ్బంగె ఇహవిల్ల ఒబ్బంగె పరవిల్ల.
ఒబ్బంగె ఇహపరవెరదూ ఇల్ల.
చెన్నమల్లికార్జునదేవశరణరిగె ఇహపరవెరదూ ఉంటు.

తెలుగు భావం:

ఒకడికి ఇహలోక సుఖాలు ఉంటాయి, ఒకడికి పరలోక సుఖాలు ఉంటాయి. ఒకడికి ఇహలోకం ఉండదు, మరొకడికి పరలోకం ఉండదు. కొందరికి ఇహపరాలేవీ ఉండవు. కానీ చెన్నమల్లికార్జున దేవుని శరణులకు ఇహపర సుఖాలు రెండూ సిద్ధంగా ఉంటాయి!

125.

తెలుగు లిపి:

ఒబ్బన మనెయలుండు, ఒబ్బన మనెయలుట్టు
ఒబ్బన బాగిల కాదదె నమగేనయ్యా?
నీనారిగొలిదదూ నమగేనయ్యా?
చెన్నమల్లికార్జునయ్యాభక్తి య బేది బాయి బూతాయిత్తు

తెలుగు భావం:

ఒకడి ఇంట్లోతిని, ఒకడి ఇంట్లోబట్టలు కట్టి, మరొకడి గుమ్మం దగ్గర కాపలా కాస్తే మాకేమిటయ్యా? నీవు ఎవరిని కరుణిస్తే మాకేమిటయ్యా? ఓ చెన్నమల్లికార్జునయ్యాభక్తి ని అడుక్కుని నా నోరు వ్యర్థమైపోయిందయ్యా

126.

తెలుగు లిపి:

ఒమ్మె కామన కాల హిడివె,

మత్తొమ్మె చంద్రమంగె సెరగొడ్డి బేదువె.
సుదలీ విరహవ, నానారిగె ధృతిగెడువె?
చెన్నమల్లికార్జునకారణ ఎల్లరిగె హంగుగిత్తియాదేనవ్వా.

తెలుగు భావం:

ఒకసారి మన్మథుని కాళ్ళు పట్టుకుంటానుమరోసారి చంద్రుని ముందు కొంగు చాచి వేడుకుంటాను. ఈ విరహ వేదన తగలడిపోను! ఎవరి కోసం నా ధైర్యాన్ని కోల్పోతున్నాను? చెన్నమల్లికార్జునునివిరహం వల్ల అందరి ముందు పరాధీనురాలినయ్యానమ్మా!

127.
తెలుగు లిపి:

ఒలుమె ఒచ్చతవాదవరు కులఛలవనరసువరె?
మరుళుగొండవరు లజ్జెనాచికెయ బల్లరె?
చెన్నమల్లికార్జునదేవగొలిదవరులోకాభిమానవ బల్లరె?

తెలుగు భావం:

నిజమైనప్రేమలో మునిగినవారు కుల పట్టింపులను వెతుకుతారా? మైమరచినమెచ్చివారు సిగ్గుబిడియాలనుపాటిస్తారా? చెన్నమల్లికార్జునదేవునికి అంకితమైనవారులోకాభిమానాన్ని, లౌకిక మర్యాదలను లెక్కిస్తారా?

128.
తెలుగు లిపి:

ఒలెయ హొక్కు ఉరియ మరెదవళ,
మలెయ హొక్కు ఉలుహ మరెదవళ నోదు నోదా.
సంసార సంబంధవ నోదా.

సంసార సంబంధ భవభవదల్లి బెన్నింద బిదదు.
సరవు నిస్సరవు ఒందాదవళను, ఎన్నలేన నోదువిరయ్యా,
చెన్నమల్లికార్జునయ్య

తెలుగు భావం:

పొయ్యిలో ఉండి మంటను మరచినదానిని, కొండ కోనల్లోఉండి శబ్దాన్నిమరచినదానిని చూడండి! ఈ సంసార బంధాన్ని చూడండి, ఇది ప్రతి జన్మలోనూ వెంటాడుతూనే ఉంటుంది. సారాన్ని, నిస్సారాన్ని ఒకేలా చూసే నన్ను మీరేం చూస్తారయ్యాచెన్నమల్లికార్జునా

129.
తెలుగు లిపి:

ఒళగ శోధిసి హొరగ శుద్ధయిసి
ఒళహొరగాంబ ఉభయ శంకెయ కళెదు,
స్ఫటికద శలాకెయంతె తళవెళగు మాడి
సుక్షేత్రవనరిదు బీజవ బిత్తువంతె
శిష్యన సర్వ ప్రపంచ నివృత్తియం మాడి నిజోపదేశవనిత్తు
ఆ శిష్యన నిజదాదియనైదిసువనీగ జ్ఞానగురు
ఆ సహజ గురువీగ జగదారాధ్యను,
అవన శ్రీపాదక్కె నమో నమో ఎంబె కాణా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

అంతరంగాన్ని శోధించి, బహిరంగాన్ని శుద్ధి చేసి, లోపల-బయట అనే సందేహాన్ని తొలగించి, స్ఫటికంలా ప్రకాశింపజేసి, మంచి పొలాన్ని చూసి విత్తనం విత్తినట్లు—శిష్యుడికల ప్రపంచ తాపత్రయాన్ని నివృత్తి చేసి తత్త్వోపదేశం ఇచ్చి, అతడిని ముక్తి మార్గంలో నడిపించేవాడే సద్గురువుఆ సహజ గురువే జగదారాధ్యుడు, ఆయన దివ్య పాదాలకు నమస్కరిస్తాను చెన్నమల్లికార్జునా

130.

తెలుగు లిపి:

ఒళగణ గండనయ్యా, హొరగణ మిండనయ్యా.
ఎరదనూర్ నడెసలు బారదయ్యా.
లౌకిక పారమార్థవెంబేరదనూర్ నడెసలు బారదయ్యా.
చెన్నమల్లికార్జునయ్యాబిల్వ బెళవలకాయి
ఒందాగి హిడియలు బారదయ్యా.

తెలుగు భావం:

లోపలేమో భర్త, బయటేమో విటుడు—ఈ రెండింటినీ ఒకేసారి నిర్వహించడం సాధ్యం కాదయ్యా. లౌకికం, పారమార్థికం అనే రెంటినీ కలిపి సాగించడం కుదరదయ్యా. చెన్నమల్లికార్జునయ్యామారేడు కాయను, వెలగకాయను ఒకే చేతితో పట్టుకోవడఁసాధ్యం కాదు కదా!

131.

తెలుగు లిపి:

ఓది ఓది వేద వాదక్కిక్కిత్తు
కేళి కేళి శాస్త్ర సందేహక్కిక్కిత్తు
అరిదేహె అరిదేహెనెందు ఆగమ అరెయాగి హోయిత్తు
పూరైసిహె పూరైసిహెనెందు
పురాణ పూర్వద బట్టెగెహోయిత్తు
నానెత్త తానెత్త? బొమ్మ బట్టబయలు చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

వేదాలను చదివి చదివి వాదోపవాదాల్లోపడిపోయారు. శాస్త్రాలనువిని విని సందేహాల సుడిగుండంలో చిక్కుకున్నారు. "తెలుసుకుంటాను, తెలుసుకుంటాను" అంటూ ఆగమాలు సగం సగంగా ఉండిపోయాయి. "పూర్తి చేస్తాను పూర్తి చేస్తాను" అంటూ పురాణాలు పాత బాటలోనే ఉండిపోయాయి. నేను ఎక్కడ? ఆ పరబ్రహ్మం ఎక్కడ? చెన్నమల్లికార్జునానీవు శూన్య స్వరూపమైనుట్టబయలువి!

132.

తెలుగు లిపి:

కంగళ కళెదు కరుళ కిత్తుకామన మూగ కొయ్దు
భంగద బట్టెయ భవ గెలిదవళిగంగవెల్లియదు హేళా?
శృంగారవెంబ హంచిగె హల్ల తెరదదేనుంటు?
అంగవె లింగవహ పరియనెనగె హేళా శ్రీగిరి చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

కళ్ళను కోల్పోయి, పేగులను పితికి, మన్మథుని ముక్కు కోసి, అవమానాల దారిలో సంసారాన్ని జయించినదానికి ఇక దేహము ఎక్కడ ఉంది చెప్పు? శృంగారమనే దగా కోసము పళ్ళు ప్రదర్శిస్తే ఏమిటి ప్రయోజనం? దేహమే లింగంగా మారే మార్గాన్నినాకు తెలియజెప్పు శ్రీగిరి చెన్నమల్లికార్జునా

133.

తెలుగు లిపి:

కంగళల్లి కాంబెనెందు
కత్తెలెయ హొక్కదేంతహుదయ్యా?
బెట్టద తుదియ మెట్టలెందు
హాళ్ళకొళ్ళంగళల్లి ఇళిదదేంతహుదయ్యా?

నీనిక్కిద సయదానవనొల్లదె
బేరె బయసిదొదేంతహుదయ్యా?
చెన్నమల్లికార్జునన్నునవనరియలెందు
కిరుకుళక్కె సందిదేంతహుదయ్యా?

తెలుగు భావం:

కళ్ళతో చూద్దామనిచీకట్లోకివెళితే ఏమొస్తుంది? కొండ శిఖరాన్ని చేరుకోవాలని గోతుల్లో, లోయల్లో దిగితే ఏమవుతుంది? నీవు ప్రసాదించిన అమృతాన్ని కాదని వేరేది ఆశిస్తే ఏమవుతుంది? చెన్నమల్లికార్జునుని మహిమను తెలుసుకోవడానికి చిల్లర విషయాల్లోచిక్కుకుంటే ఎలా సాధిస్తానయ్యా?

134.
తెలుగు లిపి:

కంగళొళగె తొళగి బెళగువ
దివ్య రూపవ కండు మైమరెదెనవ్వా
మణిముకుటద ఫణికంకణద నగెమొగద
సులిపల్ల సొబగన కండు మనసోతెనవ్వా.
ఇంతాగి చెన్నమల్లికార్జుననెన్నమదువణిగ,
ఆను మదువణిగి కేళా తాయె.

తెలుగు భావం:

కళ్ళలో ప్రకాశిస్తున్నదివ్య రూపకాంతిని చూసి మైమరిచానమ్మా!రత్నకిరీటం, పాముల కంకణం, చిరునవ్వులు చిందించే ముఖం, మెరిసే పళ్ళ సౌందర్యాన్ని చూసి మనసు పారేసుకున్నాను. అందుకే చెన్నమల్లికార్జునుడేనా పెళ్ళికొడుకు, నేను ఆయన పెళ్ళికూతురిని విను తల్లీ!

135.

తెలుగు లిపి:

కండదె ఒందు సుఖ, మాతాడిదదే అనంత సుఖ.
నెచ్చి మెచ్చిదదే కడెయిల్లద హరుష.
మాడిద సుఖవనగలిదరె ప్రాణద హోకు కందయ్యా.
చెన్నమల్లికార్జునదేవయ్యానిమ్మ తోరిద
శ్రీగురువిన పాదవ నీనెందు కాంబెను.

తెలుగు భావం:

చూస్తే ఒక ఆనందం, మాట్లాడితేఅనంతమైనఆనందం. నమ్మి మెచ్చితే హద్దులులేని సంతోషం. అనుభవించిన ఆ ఆనందానికి దూరమైతేప్రాణమే పోయేలా ఉందయ్యా! చెన్నమల్లికార్జునదేవా, నిన్ను చూపించిన శ్రీ గురువు పాదాలను నేను ఎప్పుడు దర్శించుకుంటానో?

136.

తెలుగు లిపి:

కటిహోద బిదిరినల్లి మరళి కళలెల మూదబల్లుదె
సుట్ట మదకె మున్నినంతె మరళి ధరెయనప్పబల్లుదె
తొట్ట బిట్టబిద్ద హణ్ణుమరళి తొట్టనప్పబల్లుదె
కష్టకర్మి మనుజరు కాణదె ఒంద నుడిదరె,
నిష్ఠెయుళ్ళశరణరు మరళి మత్ర్యక్కె బప్పరె చెన్నమల్లికార్జునా?

తెలుగు భావం:

ఎండిన వెదురులో మళ్ళీ మొలక వస్తుందా? కాలిన కుండ మళ్ళీ పూర్వపు మట్టిగా మారుతుందా? తొడెమ నుండి ఊడిపడిన పండు మళ్ళీ తొడెమను అంటుకుంటుందా? మూఢులైన మానవులు తెలియక ఏదో పేలితే, నిష్ఠగల శరణులు మళ్ళీ ఈ మర్త్యలోకానికి తిరిగి వస్తారాచెన్నమల్లికార్జునా?

137.

తెలుగు లిపి:

కట్టిద కేరెగె కోడి మాణదు.
హుట్టిద ప్రాణిగె ప్రళయ తప్పదిన్నేంతయ్యా?
అరుహిరియరెల్లావృథా కేట్టుహోదరిన్నేంతయ్యా?
చెన్నమల్లికార్జునదేవరిగేతుముట్టిదవరెల్లానిశ్చింతరాదరు.

తెలుగు భావం:

నిండిన చెరువుకి అలుగు పారక మానదు. పుట్టిన ప్రాణికి మరణం తప్పుదు, ఇదెంత సత్యం? తెలివిలేని పెద్దలంతా వృథాగా నశించిపోయారు. కానీ చెన్నమల్లికార్జునదేవుని శరణుజొచ్చి తాకిన వారంతా ప్రశాంతంగా, నిశ్చింతగా మారిపోయారు.

138.

తెలుగు లిపి:

కడెగె మాడిద భక్తి దృఢవిల్లదాళ్వృతన,
మృదనొలియ హేళిదరె ఎంతొలివనయ్యా?
మాదలాగదు అళిమనవ,
మాడిదరె మనదొడెయ బల్లనైసె?
విరళవిల్లదె మణియ పవణిసిహెనెందదె మరుళా,
చెన్నమల్లికార్జునయ్యనెంతొలివనయ్యా?

తెలుగు భావం:

చివరలో చేసే భక్తి, దృఢత్వం లేని సేవతో శివుడు మెచ్చాలంటే ఎలా మెచ్చుతానయ్యా? చంచల మనస్సుతో పూజలు చేయకూడదు. అలా చేస్తే అంతర్యామికి తెలియదా ఏమిటి? దారంలో

సందు లేకుండా పూసలు గుచ్చుతానంటే కుదురుతుందా పిచ్చివాడా? చెన్నమల్లికార్జునుడు ఎలా ప్రసన్నుడవుతానయ్యా?

139.

తెలుగు లిపి:

కణ్ణిగె శృంగార గురుహిరియర నోడువుదు.
కర్ణక్కె శృంగార పురాతనర సుగీతంగళ కేళువుదు.
వచనక్కె శృంగార సత్యవ నుడివుదు.
సంభాషణెగె శృంగార సద్భక్తర నుడిగడణ.
కరక్కె శృంగార సత్పాత్రక్కీవుదు.
జీవిసువ జీవనక్కె శృంగార గణమేళాప
ఇవిల్లద జీవియ బాళువె ఏతక్కె బాతెయయ్యా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

కళ్ళకు అందం గురువృద్ధులనుదర్శించడం. చెవులకు అందం పురాతన శరణుల దివ్య గీతాలను వినడం. వాక్కుకు అందం సత్యం మాట్లాడడం సంభాషణకు అందం సద్భక్తుల మాటల కలయిక. చేతులకు అందం సత్పాత్ర దానం చేయడం. జీవితానికి అందం భక్త జనుల కలయిక. ఇవి లేని జీవి బ్రతుకు వ్యర్థమైనభారం కాదా చెన్నమల్లికార్జునా

140.

తెలుగు లిపి:

కదళి ఎంబుదు తను, కదళి ఎంబుదు మన,
కదళి ఎంబుదు విషయంగళు.
కదళి ఎంబుదు భవఘోరారణ్య.
ఈ కదళి ఎంబుద గెద్దుతవె బదుకి బందు
కదళియ బనదల్లి భవహరన కండెను.

ಭವ ಗೆದ್ದುಬಂದ ಮಗಳೆ ಎಂದು
ಕರುಣದಿ ತೆಗೆದು ಬಿಗಿಯಪ್ಪಿದಡೆ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನನ
ಹೃದಯಕಮಲದಲ್ಲಿ ಅಡಗಿದೆನು.

తెలుగు భావం:

'కదళి' (అరటి వనం/చిక్కని అడవి) అంటే శరీరం, కదళి అంటే మనస్సు, కదళి అంటే విషయేచ్ఛలు, కదళి అంటే ఈ భయంకరమైనసంసార అరణ్యం! ఈ కదళిని జయించి, బ్రతికి బయటపడి కదళీ వనంలో భవహరుడైన శివుడిని చూశాను. "సంసారాన్ని జయించి వచ్చిన నా కూతురా" అని కరుణతో నన్ను దగ్గరకు తీసి గట్టిగా అలింగనం చేసుకోగా చెన్నమల్లికార్జునుని హృదయ కమలంలో లీనమైపోయాను

141.
తెలుగు లిపి:

కాయమీసలాగి నినగర్పితవాయిత్తు
కరణ మీసలాగి నిమగర్పితవాయిత్తు
ఆనొందరియెనయ్యా.
ఎన్న గతి నీనాగి, ఎన్న మతి నీనాగి,
ప్రాణ నినగర్పితవాయిత్తు
నీనల్లదె పెరతొంద నెనెదదె ఆణె, నిమ్మాణె చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

నా దేహాన్ని నీకే అర్పించాను, నా ఇంద్రియాలను నీకే నివేదించాను. నాకు వేరే ఏమీ తెలియదయ్యా! నా గతి నీవై, నా మతి నీవై, నా ప్రాణం నీకే అర్పితమైందినీవు తప్ప వేరొకటి తలిస్తే నీపై ఒట్టునీ శరణులపై ఒట్టుచెన్నమల్లికార్జునా

142.

తెలుగు లిపి:

కాయముట్టువదేాణబారద ఘన,
నిమ్మనెంతు కరస్థలదల్లి ధరిసువెనయ్య?
క్రీగళు ముట్టలరియవు నిమ్మనెంతు పూజిసువెనయ్య?
నాద బిందుగళు కాణలరియవు నిమ్మనెంతు హాడువెనయ్య.
చెన్నమల్లికార్జునయ్యనానేనెందరియధె
నిమ్మ నోది నోది సైవెరగాగుత్తిర్దెను

తెలుగు భావం:

శరీరం తాకడానికి వీలులేని గొప్పదానా, నిన్ను నా అరిచేతిలో ఎలా ధరించనయ్యా? నా క్రియలు నిన్ను తాకలేవు, నిన్ను ఎలా పూజించనయ్యా? నాదబిందువులు నిన్ను కాంచలేవు, నిన్ను ఎలా కీర్తించనయ్యా? చెన్నమల్లికార్జునానేనేమీ తోచక నిన్ను చూస్తూచూస్తూఆశ్చర్యంలో మునిగిపోతున్నాను!

143.

తెలుగు లిపి:

కరస్థలక్కె లింగస్వాయతవాద బళిక
కాయక నివృత్తియాగబేకు.
అంగదలళవట్టిలింగ,
లింగైక్యంగె అంగసంగ మత్తెల్లియదొ?
మహాఘనవనరిత మహాంతంగె మాయవెల్లియదొ
చెన్నమల్లికార్జునా?

తెలుగు భావం:

చేతిలో లింగం స్థిరపడిన తర్వాత భౌతిక కర్మల నుండి నివృత్తి కలగాలి. దేహంలో లింగం లీనమై లింగైక్యుడైనవానికి దేహాభిమానం ఎక్కడ ఉంటుంది? ఆ పరమ సత్యాన్ని గ్రహించిన మహాత్మునికి మాయ ఎక్కడుంటుంది చెన్నమల్లికార్జునా

144.

తెలుగు లిపి:

కరువిన రూహు అరగిళియనోదిసువంతె,
ఓదిసువుదక్కె జీవవిల్ల కేళువుదక్కె జ్ఞానవిల్ల
చెన్నమల్లికార్జునదేవయ్యా
నిమ్మనరియదవన భక్తి కరువిన రూహు ఆ అరగిళియనోదిసువంతె.

తెలుగు భావం:

బొమ్మ దూడ చిలుకకు పాఠాలు నేర్పించినట్లుంది చెప్పే దానికి జీవం లేదు, వినే దానికి జ్ఞానం లేదు. చెన్నమల్లికార్జునదేవా, నిన్ను తెలుసుకోనివాని భక్తి బొమ్మ దూడ చిలుకకు చదువు చెప్పినట్లే వ్యర్థం!

145.

తెలుగు లిపి:

కర్మ సెరగొ హిడిదవరేకెక్కి బిట్టపె తందె.
కర్మ ఘాయఇమ్మెగొండొందె నోదయ్యా.
నిమ్మ నంబిద నెచ్చిహ మగళ బెంబిట్టిరె ఎంతు
బదుకువెనయ్య, చెన్నమల్లికార్జునా?

తెలుగు భావం:

నా కర్మలు నా కొంగు పట్టుకుంటేనీవు ఎందుకు వదిలేశావు తండ్రీ? కర్మ గాయాలు నా ఒంటికి తగిలి నలిగిపోతున్నానయ్యా. నిన్నే నమ్ముకున్న నీ ముద్దుకూతురిని నీవు చేయి విడిస్తే నేను ఎలా బ్రతకాలయ్యా చెన్నమల్లికార్జునా

146.

తెలుగు లిపి:

కర్మవెంబ కదళి ఎనగె, కాయవెంబ కదళి నిమగె.
మాటవెంబ కదళి బసవణ్ణంగె,
భావవెంబ కదళి చెన్నబసవణ్ణంగె.
బంద బంద భావ సలె సందిత్తు
ఎన్నంగద అవసానవ హేళా, చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

కర్మ అనే కదళి (బంధం) నాకు, దేహమనే కదళి నీకు, ఆచరణ అనే కదళి బసవణ్ణకు, భావమనే కదళి చెన్నబసవణ్ణకు పరిణమించాయి. కలిగిన భావాలన్నీ నీలోనే లీనమయ్యాయి. నా దేహ ముగింపును (ముక్తి ని) ఆజ్ఞాపించుచెన్నమల్లికార్జునా

147.

తెలుగు లిపి:

కల్యాణకైలాసవెంబ నుడి హసనాయిత్తు
ఒళగూ కల్యాణ హొరగు కల్యాణ.
ఇదరంతవునారు బల్లరయ్యా?
నిమ్మ సత్య శరణర సుళ్ళుహు తోరుత్తిదెయయ్యా.
నిమ్మ శరణర కాంబెనెంబ తవకవెనగాయిత్తుకేళా
చెన్నమల్లికార్నా .

తెలుగు భావం:

"కల్యాణమే కైలాసం" అనే మాట నిజమైందిలోపలా కల్యాణమే, బయటా కల్యాణమే! దీని అంతరార్థం ఎవరికి తెలుసయ్యా? నీ సత్య శరణుల జాడ నాకు కనిపిస్తోంది నీ శరణులను చూడాలనే ఆత్రుత నాకు ఎక్కువవుతోంది చెన్నమల్లికార్జునా

148.

తెలుగు లిపి:

కల్ల తాగిద మిట్టె కెలక్కె సారువంతె
ఆను బల్లెనెంబ నుడి సల్లదు.
లింగదల్లి మరెదు మచ్చిర్ద మనవు
హొరగె బీసరవోగదె?
ఉరె తాగిద కోలు గరి తోరువుదె?
మొరెదు బీసువ గాళి పరిమళవనుందంతె బెరసబేకు
చెన్నమల్లికార్జునయ్యన

తెలుగు భావం:

రాతికి తగిలిన రాయి పక్కకు తప్పుకున్నట్లు'నాకు తెలుసు" అనే అహంకారపు మాట చెల్లదు. లింగంలో లీనమైనమనస్సు బయటకు చెదిరిపోతుందా? విల్లుకుతగిలి వెళ్ళిన బాణం ఈకలను చూపుతుందా? ఉధృతంగా వీచే గాలి పరిమళాన్ని తనలో నింపుకున్నట్లుచెన్నమల్లికార్జునయ్యలో ఐక్యం కావాలి.

149.

తెలుగు లిపి:

కల్ల హొక్కదె కల్ల బరిసిదె,
గిరియ హొక్కదె గిరియ బరిసిదె.

భావు సంసారవె, బెన్నింద బెన్న హత్తి బందె.
చెన్నమల్లికార్జునయ్యాఇన్నేవెనిన్నేవె?

తెలుగు భావం:

రాతి గుహలోకి వెళితే రాళ్ళతో కొట్టావు కొండల్లోకివెళితే కొండలతో నెట్టావు బళా సంసారమా! నా వెంటే పడి నన్ను తరుముకు వచ్చావు. చెన్నమల్లికార్జునాఇక నేనేం చేయను? నేనేం చేయను?

150.
తెలుగు లిపి:

కల్లహొత్తుకదళొళగె ముళ్ళుగిదదె
ఎదరింగె కదెయుంతె అవ్వా?
ఉండు హసివాయిత్తెందదె భంగవెంబె.
కండు కండు తావినల్లి మన బెందదె గండ
చెన్నమల్లికార్జునయ్యనెంతొలివనవ్వా?

తెలుగు భావం:

రాయిని ఛాతీకి కట్టుకునిసముద్రంలో మునిగితే ఒడ్డుకుచేరడం సాధ్యమా అమ్మా? తిన్న తర్వాత కూడా ఆకలేస్తోందంటేఅది అవమానకరం. చూసిన ప్రతి చోటా మనసు పారేసుకుంటే, నా భర్తయిన చెన్నమల్లికార్జునుడునన్ను ఎలా కరుణిస్తాడమ్మా?

151.
తెలుగు లిపి:

కళనేరి ఇళివుదు వీరంగె మతవల్ల.

శివశరణంగె హిమ్మెట్టువుదుపథవల్ల.
మనదొడెయ మనవనింబుగొంబనయ్యా.
ఇరలాగదు శ్రీపర్వదవ ఇళిదదె వ్రతక్కె భంగ.
కళనేరి కైదు మరెదదె మారంక చెన్నమల్లికార్జుననిమ్మెగాణలిరివమ

తెలుగు భావం:

యుద్ధరంగంలోకి దిగి వెనుకంజ వేయడం వీరుడి లక్షణం కాదు. శివశరణునికి వెనక్కి తగ్గడం మార్గం కాదు. అంతర్యామి మనసులోని నిశ్చలత్వాన్ని స్వీకరిస్తాడు. శ్రీశైల పర్వతాన్ని అధిరోహించి కిందకు దిగితే వ్రత భంగమవుతుంది. రంగానికి వచ్చి ఆయుధాన్ని మరచిపోతే చెన్నమల్లికార్జునుడునిన్ను వెనుక నుండి పొడుస్తాడు

152.
తెలుగు లిపి:

కళవళద మన తలెక్కెళగాదుదవ్వా;
సుళిదు బీసువ గాళి ఉరియాదుదవ్వా;
బెళుదింగళు బిసియాయిత్తుకెళది.
హొళల సుంగిగనంతె తొళలుత్తిద్దెనవ్వా;
తిళుహా, బుద్ధియ హేళి కరెతారెలగవ్వా;
చెన్నమల్లికార్జునంగెరదర మునిసవ్వా.;

తెలుగు భావం:

వ్యాకులపడిన నా మనస్సు తలకిందులైపోయింది అమ్మా! వీచే చల్లని గాలి మంటలా మారుతోంది. వెన్నెల వేడిగా తాకుతోంది చెలియా! సుంకం వసూలు చేసేవాడిలా అల్లాడిపోతున్నానమ్మా ఆయనకు నచ్చజెప్పి, బుద్ధి చెప్పి ఇక్కడికి తీసుకురారేమ్మా! చెన్నమల్లికార్జునునికినాపై కోపం వచ్చిందమ్మా!

**153.**

**తెలుగు లిపి:**

కాణుత్త కాణుత్త కంగళ ముచ్చిదె నోడవ్వా.
కేళుత్త కేళుత్త మైమరెదొరగిదో దవ్వా.
హాసిద హాసిగెయ హంగిల్లాదెహోయిత్తుకేళవ్వా.
చెన్నమల్లికార్జునదేవరదేవనకూడువ కూటవ
నానేనెందరియదె మరెదె కాణవ్వా.

**తెలుగు భావం:**

చూస్తూచూస్తూనేకళ్ళు మూసుకున్నాను చూడమ్మా! వింటూ వింటూనే మైమరచిపడిపోయాను చూడమ్మా! పరిచిన పరుపు అవసరమే లేకుండా పోయింది వినమ్మా! దేవాదిదేవుడైన చెన్నమల్లికార్జునునితోకలిసే ఆ దివ్యానుభవాన్ని మాటల్లోవర్ణించలేక నన్ను నేను మరచిపోయాను చూడమ్మా!

**154.**

**తెలుగు లిపి:**

కామ బల్లిదనెందదె ఉరుహి భస్మవ మాదిద.
కాల బల్లిదనెందదె కెదహి తుళిద.
ఎలె అవ్వా, నీను కేళా తాయె.
బ్రహ్మ బల్లిదనెందదె శిరవ చివుటియాదిద.
ఎలె అవ్వా నీను కేళా తాయె.
విష్ణుబల్లిదనెందదె ఆకళ కాయ్దిరిసిద
త్రిపురద కోటె బల్లిత్తెందదె
నొసలకంగళలురుహిదనవ్వా.
ఇదు కారణ, చెన్నమల్లికార్జుననొండనెనగె,
జనన మరణక్కొళగాగద బలుహనేన బణ్ణిపెనవ్వా.

తెలుగు భావం:

మన్మథుడు బలవంతుడంటే అతడిని భస్మం చేశాడు. యముడు బలవంతుడంటే తొక్కి పడేశాడు. బ్రహ్మ బలవంతుడంటే ఆయన ఐదవ శిరస్సును గోటితో తుంచేశాడు. విష్ణువు బలవంతుడంటే ఆవులను కాచేలా చేశాడు. త్రిపురాల కోట బలమైందంటేనుదుటి కంటి మంటతో కాల్చేశాడు. అందువల్లనే, జనన మరణాలు లేని ఆ చెన్నమల్లికార్జునుడేనా భర్త! ఆయన అనంత మహిమను నేనేమని వర్ణించనమ్మా?

155.

తెలుగు లిపి:

కామన తలెయ కొరెదు, కాలన కణ్ణ కళెదు,
సోమ సూర్యర హురిదు హుడిమాడి తింబవళింగె
నామవనిదబల్లవపూరు హేళిరె?
నీ మదవళిగనాగె నా మదవళిగిత్తియాగె
యమన కూదువ మరుతనంతె నోదా శ్రీగిరి చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

మన్మథుని తలను తుంచి, యముని కంటిని తీసి, సూర్యచంద్రులను కాల్చి బూడిద చేసి తినేదానికి పేరు పెట్టగలవారెవరు చెప్పండి? నీవు పెళ్ళికొడుకువై, నేను పెళ్ళికూతురినైతే యముడిని తాకే గాలిలాంటిదాన్ని చూడయ్యా శ్రీగిరి చెన్నమల్లికార్జునా

156.

తెలుగు లిపి:

కామవుళ్ళవరిగె కాయసంగ మచ్చు నోదా.
కామవిల్లదవరిగె లింగసంగ మచ్చు నోదా.

ಕಾಮವಿಕಾರಿ ಕಾಯದತ್ತ ಮುಂತಾದದೆ,
ನಾ ನಿಮ್ಮತ್ತ ಮುಂತಾದೆ. ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಯ್ಯಾ
ಕಾಮವಿಕಾರಿಯ ಸಂಗವ ಹೊದ್ದಿದದೆ ನಿಮ್ಮಾಣೆ.

తెలుగు భావం:

కామం ఉన్నవారికి దేహ సంబంధం ప్రీతికరం. కామం లేనివారికి లింగ సంబంధం ప్రీతికరం. ఆ కామవికారి శరీరసుఖం వైపు అడుగులేస్తే, నేను నీ దివ్య మార్గం వైపు అడుగులు వేశాను. చెన్నమల్లికార్జునాఆ కామవికారి సాంగత్యం చేస్తే నీపై ఒట్టు

157.

తెలుగు లిపి:

ಕಾಮಿಸಿ ಕಲ್ಪಿಸಿ ಕಂದಿ ಕುಂದಿದೆನವ್ವಾ.
ಮೋಹಿಸಿ ಮುದ್ದಿಸಿ ಮರುಳಾದೆನವ್ವಾ.
ತೆರೆಯದೆ ತೊರೆಯದೆ ನಲಿದು ನಂಬಿದೆ ನಾನು.
ಎನ್ನ ದೇವ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನೆನ್ನನೊಲ್ಲದಡೆಏನೆವೆನವ್ವಾ?

తెలుగు భావం:

ఆశించి, ఊహించుకుని నలిగి కృంగిపోయాను అమ్మా! మోహించి, మురిసిపోయి పిచ్చిదాన్నయ్యాను. విడిపోకుండా, వదలకుండా ఆనందంతో నమ్మాను. నా దేవుడైన చెన్నమల్లికార్జునుడునన్ను అంగీకరించకపోతే నేను ఏమైపోవాలమ్మా

158.

తెలుగు లిపి:

ಕಾಯ ಕರ್ರನೆ ಕಂದಿದಡೇನಯ್ಯಾ?
ಕಾಯ ಮಿರ್ರನೆ ಮಿಂಚಿದಡೇನಯ್ಯಾ?

ಅಂತರಂಗ ಶುದ್ಧವಾದ ಬಳಿಕ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಯ್ಯಾ
ನೀನೊಲಿದ ಕಾಯವು ಹೇಗಿದ್ದಡೇನಯ್ಯಾ ?

తెలుగు భావం:

దేహం నల్లగా కందిపోతే ఏమిటయ్యా? దేహం మెరిసిపోతే ఏమిటయ్యా? అంతరంగం శుద్ధమైన తర్వాత చెన్నమల్లికార్జునా నీవు మెచ్చిన శరీరం ఏ రూపంలో ఉంటే ఏమిటయ్యా?

159.

తెలుగు లిపి:

ಕಾಯ ಪ್ರಸಾದವೆಂಣ, ಜೀವ ಪ್ರಸಾದವೆಂಣ, ಪ್ರಾಣ
ಪ್ರಸಾದವೆಂಣ, ಮನಪ್ರಸಾದವೆಂಣ, ಧನ ಪ್ರಸಾದವೆಂಣ,
ಭಾವ ಪ್ರಸಾದವೆಂಣ, ಸಯದಾನ ಪ್ರಸಾದವೆಂಣ,
ಸಮಭೋಗ ಪ್ರಸಾದವೆಂಣ. ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಯ್ಯಾ
ನಿಮ್ಮ ಪ್ರಸಾದವ ಹಾಸಿ ಹೊದೆದುಕೊಂಡಿಪ್ಪೆನು.

తెలుగు భావం:

నా దేహం, జీవం, ప్రాణం, మనస్సు, ధనం, భావం, అమృతం, సమభోగం—సమస్తమూ నీ ప్రసాదమే! చెన్నమల్లికార్జునా నీ ప్రసాదాన్నే శయ్యగా, కప్పుకునే వస్త్రంగా చేసుకొని ఉన్నాను.

160.

తెలుగు లిపి:

ಕಾಯಕ್ಕೆ ನೆಳಲಾಗಿ ಕಾಡಿತ್ತುಮಾಯೆ.
ಪ್ರಾಣಕ್ಕೆ ಮನವಾಗಿ ಕಾಡಿತ್ತುಮಾಯೆ.
ಮನಕ್ಕೆ ನೆನಹಾಗಿ ಕಾಡಿತ್ತುಮಾಯೆ.
ನೆನಹಿಂಗೆ ಅರುಹಾಗಿ ಕಾಡಿತ್ತುಮಾಯೆ.

ಅರುಹಿಂಗೆ ಮರಹಾಗಿ ಕಾದಿತ್ತುಮಾಯೆ.
ಜಗದ ಜಂಗುಳಿಗೆ ಬೆಂಗೋಲನೆತ್ತಿ ಕಾದಿತ್ತುಮಾಯೆ.
ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾನೀನೊಡ್ಡಿದ ಮಾಯೆಯನಾರಿಗೂ ಗೆಲಬಾರದು.

తెలుగు భావం:

శరీరానికి నీడలా, ప్రాణానికి మనస్సులా, మనస్సుకు తలపులా, తలపుకు జ్ఞానంగా, జ్ఞానానికి మరపులా మాయ వేధిస్తోంది లోక సమూహం వెనుక కర్ర పట్టుకునితరుముతోంది. చెన్నమల్లికార్జునానీవు సృష్టించిన ఈ మాయను జయించడం ఎవరికీ సాధ్యం కాదు.

**161.**

తెలుగు లిపి:

ಕಾಯದ ಕಳವಳವ ಕೆದಿಸಿ, ಮನದ ಮಾಯೆಯ ಮಾಣಿಸಿ,
ಎನ್ನ ಹರಣವ ಮೇಲೆತ್ತಿ ಸಲಹಿದೆಯಯ್ಯಾ.
ಶಿವಶಿವಾ, ಎನ್ನ ಭವಬಂಧನವ ಬಿದಿಸಿ,
ನಿಮ್ಮತ್ತ ತೋರಿದ ಘನವನುಪಮಿಸಬಾರದಯ್ಯಾ.
ಇರುಳೋಸರಿಸಿದ ಜಕ್ಕವಕ್ಕಿಯಂತೆ
ನಾನಿಂದು ನಿಮ್ಮ ಶ್ರೀಪಾದವನಿಂಬುಗೊಂಡು
ಸುಖದೊಳೋಲಾದುವೆನಯ್ಯಾ, ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

తెలుగు భావం:

శరీరపు కలవరాలను పోగొట్టి, మనసులోని మాయను మాన్పి, నా ప్రాణాలను పైకెత్తి కాపాడావయ్యా! శివశివా, నా భవబంధాలను తెంపి, నిన్ను పొందే దారి చూపిన నీ మహిమ ఉపమానాతీతమైనదిరేయి గడిచిన చక్రవాక పక్షిలాగా, నేడు నీ శ్రీపాదాలను ఆశ్రయించి ఆనందంలో తేలియాడుతున్నానయ్యా చెన్నమల్లికార్జునా

**162.**

తెలుగు లిపి:

కాయద కార్పణ్యవరతిత్తు కరణంగళ కళవళవళిదిత్తు
మన తన్న తార్కణెయ కండు తళెవెళగాదుదు.
ఇన్నేవెనిన్నేవెనయ్యా? నిమ్మ శరణర శ్రీపాదవ
కండల్లదె బయకె బయలాగదు.
ఇన్నేవెనిన్నేవెనయ్యా చెన్నమల్లికార్జునా?

తెలుగు భావం:

దేహ వైపరీత్యం నశించింది, ఇంద్రియాల అలజడి సమసిపోయింది. మనస్సు తన మూలాన్ని కనుగొని ప్రకాశించింది. ఇక నేనేం చేయను? నీ శరణుల శ్రీపాదాలను దర్శిస్తే తప్ప నా కోరిక నెరవేరదు. ఇక నేనేం చేయనయ్యా చెన్నమల్లికార్జునా

163.

తెలుగు లిపి:

కాయద నుంపనొబ్బ కండు బయసిదను.
అవంగె మాంసవ బెలెమాడికొడువెను.
ఎన్న ప్రాణదొడెయంగె ఎన్న హృదయవ సూరెగొడువెను
చెన్నమల్లికార్జునదేవయ్యను
మునిదు భవిగె మారిదడే హొలబుగెడదిరా మనవె.

తెలుగు భావం:

ఈ దేహపు కాంతిని చూసి ఒకడు ఆశపడ్డాడు; అతడికి దేహమాంసాన్ని అమ్మేస్తాను; నా ప్రాణనాథునికి మాత్రం నా హృదయాన్ని దోచి ఇస్తాను; ఒకవేళ చెన్నమల్లికార్జునదేవుడు నాపై కోపగించి అన్యులకు నన్ను అమ్మివేసినా, ఓ మనస్సా! నీవు దారి తప్పకు.

164.

తెలుగు లిపి:

కాయదొళగె అకాయవాయిత్తు
జీవదొళగె నిర్జీవవాయిత్తు
భావదొళగె నిర్భావవాయిత్తు
ఎన్న మనదొళగె ఘన నెనహాయిత్తు
ఎన్న తలె మొలెక్కళ నోడి సలహిదిరాగి
చెన్నమల్లికార్జునయ్యనుఘర్మదవళాను.

తెలుగు భావం:

దేహంలో విదేహ స్థితి ఏర్పడింది. జీవంలో నిర్జీవత్వం, భావంలో నిర్భావత్వం నెలకొన్నాయి. నా మనస్సులో నిత్యం పరమాత్మ ధ్యానమే నిండింది. నా శిరస్సును, వక్షస్థలాన్ని (నా రూపాన్ని) చూసి నన్ను రక్షించిన చెన్నమల్లికార్జునయ్యఘర్మంబడిన దానను నేను!

165.

తెలుగు లిపి:

కాయవికారిగె కాయక్కె మెచ్చిదె.
వాయద సుఖ నినగె ముందే నరకవెందరియె.
దేవర దేవంగె వందిసహోదరె బాయబిదదిరు,
కైవిదిదు సెళెయదిరు. చెన్నమల్లికార్జుననపాదక్కెరగువ
భరవెనగె మరుళె.

తెలుగు భావం:

ఓ కాముకుడా! నీవు దేహ సౌందర్యానికే మెచ్చావు. ఈ తాత్కాలిక సుఖం నీకు ముందు ముందు నరకమని తెలుసుకోలేకపోతున్నావు. దేవాదిదేవుడికి నమస్కరించడానికి వెళ్తుంటేనన్ను

అడ్డుకోకు చేయి పట్టుకుని లాగకు. చెన్నమల్లికార్జునుని పాదాలకు ప్రణమిల్లే తొందరలో ఉన్నాను పిచ్చివాడా!

166.

తెలుగు లిపి:

కిచ్చిల్లద బేగెయల్లి బెందెనవ్వా.
ఏరిల్లద గాయదల్లి నొందెనవ్వా.
సుఖవిల్లదె ధావతిగొందెనవ్వా.
చెన్నమల్లికార్జునదేవంగొలిదు ఈరద భవంగళల్లి బందెనవ్వా.

తెలుగు భావం:

నిప్పు లేని సెగలో కాలిపోయాను అమ్మా! గాయం కనిపించకుండానే నొప్పితో నలిగిపోయాను. సుఖం లేక తల్లడిల్లాను చెన్నమల్లికార్జునదేవుని పై ఉన్న ప్రేమ కొద్దీ, పడరాని జన్మలన్నింటిలోనూ పుట్టి అనుభవించానమ్మా!

167.

తెలుగు లిపి:

కిది కిది కెదరిదదె ఎనగె హసివు తృషెయదగిత్తెంబెను.
ముగిలు హరిదు బిద్దదె ఎనగె మజ్జనక్కెరెదరెంబెను.
గిరి మేలె బిద్దదె ఎనగె పుష్పవెంబెను.
చెన్నమల్లికార్జునయ్యా శిర హరిదు బిద్దదె ప్రాణ నిమగర్పితవెంబెను.

తెలుగు భావం:

నిప్పు కణాలు చెలరేగితే నా ఆకలి దప్పులు తీరాయని భావిస్తాను మేఘాలు పగిలి వర్షిస్తే నా శివాభిషేకానికి నీళ్ళు పోశారనుకుంటాను. కొండ నాపై పడితే నాపై పువ్వులు చల్లారనుకుంటాను చెన్నమల్లికార్జునా నా శిరస్సు తెగిపడితే నా ప్రాణం నీకే అర్పితమైందనిఅనుకుంటాను!

168.

తెలుగు లిపి:

కిరియరహుదరిదల్లదె, హిరియరహుదరిదల్ల
నోడా ! [భవినహుదరిదల్లదె] భక్తనహుదరిదల్ల
నోడా. కురుహహుదరిదల్లదె, నిరాళవహుదరిదల్ల
చెన్నమల్లికార్జునయ్యా

తెలుగు భావం:

అల్పంగా ఉండటం కష్టంగాని, గొప్పగా మారడం కష్టం కాదు చూడయ్యా! లౌకికుడిగా మిగలడం కష్టంగాని, భక్తుడిగా మారడం కష్టం కాదు. ఆకారాన్ని పట్టుకునిఉండటం కష్టంగాని, నిరాకార బ్రహ్మంలో లీనం కావడం కష్టం కాదయ్యా చెన్నమల్లికార్జునా

169.

తెలుగు లిపి:

కీడి తుంబియ హంబలదింద తుంబియాగి
తన్న బిదలుంటే అయ్యా? ఆను నిమ్మ నెనెదు
ఎన్న కరతుంబి, ఎన్న మనతుంబి, ఎన్న భావతుంబి, మత్తిల్లదె నిన్న
కూటద సవిగెలెయనెంతు కాణువెనయ్యా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

పురుగు తుమ్మెద ధ్యానంలో తాను స్వయంగా తుమ్మెదగా మారి తన పూర్వరూపాన్ని వదిలిపెట్టదా? అలాగే నేను నిన్నే స్మరిస్తూనా చేతులు, నా మనస్సు, నా భావం సమస్తమూ నీతోనే నిండిపోయాయి. ఇక వేరేది ఏదీ లేకుండా నీతో ఐక్యమయ్యే అమృతానందాన్ని అనుభవిస్తున్నానయ్యాచెన్నమల్లికార్జునా

170.

తెలుగు లిపి:

కులగిరియ శిఖరద మేలె బాళె బెళెవుదయ్యా ఎందదె,
బాళె బెళెవుదయ్యా ఎనబేకు.
ఓరెగల్ల నుగ్గుగుట్టిమెలబహుదయ్యా ఎందదె,
అదు అత్యంత మృదు మెలబహుదయ్యా ఎనబేకు.
సిక్కద తావినల్లి ఉచితవ నుడివుదె కారణ
చెన్నమల్లికార్జున[య్యా] మత్ర్యక్కె బందుదక్కిదె గెలవు.

తెలుగు భావం:

పర్వత శిఖరంపై అరటిచెట్టుపండుతుందయ్యా అంటే "అవును పండుతుంది" అని చెప్పాలి. కఠినమైనకషప్రాణ రాయిని నమిలి తినవచ్చు అంటే "అవును, అది చాలా మెత్తటిది తినవచ్చు" అని అనాలి. వ్యర్థులైనమూఢుల వద్ద తర్కించకుండా సర్దుకుపోవడమే చెన్నమల్లికార్జునాఈ మానవ జన్మకు దక్కిన నిజమైనవిజయం!

171.

తెలుగు లిపి:

కులమదవెంబుదిల్ల అయోనిసంభవనాగి,
ఛలమదవెంబుదిల్ల ప్రతిదోరనాగి,
ధనమదవెంబుదిల్ల త్రికరణ శుద్ధనాగి,
విద్యామదవెంబుదిల్ల అసాధ్యవ సాధిసిదనాగి.

మత్తావమదవెంబుదిల్ల నీనవగ్రహిసిద కారణ,

చెన్నమల్లికార్జునయ్యానిమ్మ శరణను అకాయ చరిత్రనాగి.

తెలుగు భావం:

అయోనిజుడై పుట్టడం వల్ల కులమదం లేదు; ఎవరికీ ఎదురు చెప్పకపోవడం వల్ల ఛలమదం లేదు; త్రికరణ శుద్ధుడైఉండడం వల్ల ధనమదం లేదు; అసాధ్యాన్ని సాధించడం వల్ల విద్యామదం లేదు. నీవు అనుగ్రహించడం వల్ల అతడికి ఏ విధమైనమదమూ లేదు. చెన్నమల్లికార్జునానీ శరణుడు దేహాభిమానం లేని దివ్య చరిత్ర గలవాడు!

172.

తెలుగు లిపి:

కూడి కూదువ సుఖదింద
ఒప్పచ్చి ఆగలి కూదువ సుఖ లేసు, కెళది?
ఒచ్చొత్త గలిదదె కాణదిరలారె. ఎన్న
దేవు చెన్నమల్లికార్జుననగలియగలదసుఖవెందప్పుదొ ?

తెలుగు భావం:

నిత్యం కలిసి ఉండే సుఖం కంటే, కాసేపు విడిపోయి మళ్ళీ కలిసే సుఖమే మేలు కదా చెలీ! క్షణం విడిపోయినా చూడకుండా ఉండలేను. నా దేవుడైన చెన్నమల్లికార్జునునితోఎడబాటు లేని శాశ్వత ఐక్య సుఖం నాకు ఎప్పుడు లభిస్తుందో

173.

తెలుగు లిపి:

కెందద శవదంతె, సూత్ర తప్పిద బొంబెయంతె,

జలవరత తతాకదంతె, బెంద నులియంతె

మత్తె హిందణంగవుంటె అణ్ణా చెన్నమల్లికార్జుననంగవె
ఆశ్రయవాదవళిగె ?

తెలుగు భావం:

మంటల్లోకాలిన శవంలా, దారం తెగిన బొమ్మలా, నీరు ఎండిపోయిన చెరువులా, కాలిన తాడులా—ఒక్కసారి చెన్నమల్లికార్జునుడిదివ్య దేహాన్ని ఆశ్రయించిన దానికి మళ్ళీ పాత భౌతిక దేహంతో సంబంధం ఉంటుందా అన్నా?

174.
తెలుగు లిపి:

కెచ్చిల్లద మరన క్రిమి ఇంబుగొంబంతె,
ఒడెయనిల్లద మనెయ శునక సంచుగొంబంతె,
నృపతియిల్లాదదేశవ మన్నెవరింబుగొంబంతె,
నిమ్మ నెనహిల్లాదశరీరవ భూత ప్రేత
పిశాచిగళింబుగొంబంతె చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

సారము లేని చెట్టునుపురుగులు తొలిచేస్తున్నట్లుయజమాని లేని ఇంట్లోకికుక్కలు జొరబడినట్లు రాజు లేని దేశాన్ని సామంతులు దోచుకున్నట్లు—నీస్మరణ లేని శరీరాన్ని భూత, ప్రేత, పిశాచాలు ఆవహిస్తాయిచెన్నమల్లికార్జునా

175.
తెలుగు లిపి:

కెదదిరె కెదదిరె మృదనదియ హిదియిరే.
దృఢవల్ల నోదిరె నిమ్మొదలు.

దృఢవల్ల నోదిరె సంసారసుఖవు.
చెన్నమల్లికార్జునురెద అక్షరవు తొడెయద మున్న
బేగ బేగ శివశరణెంని.

తెలుగు భావం:

చెడిపోకండి, చెడిపోకండి! పరమశివుని పాదాలను పట్టుకోండిమీ దేహం శాశ్వతం కాదు చూడండి; సంసార సుఖం స్థిరం కాదు చూడండి. చెన్నమల్లికార్జునుడునొసట రాసిన ఆయుష్షు అక్షరాలు చెరిగిపోకముందే, త్వరగా 'శివశరణు' అని వేడుకోండి!

176.

తెలుగు లిపి:

కెత్తిద తిగుదు హత్తూదెమున్నినంతె?
ఎరిణ తప్పిదల్లి గుణవనరసువరె?
సక్కరె హాలు తుప్ప ఎంతెరె
కప్ప కందిల్లి మన హిదివుదె?
కర్తృవె చెన్నమల్లికార్జునయ్యాసత్తవరు మరళి తక్కైసికొంబరె .

తెలుగు భావం:

చెక్కబడిన చెక్క ముక్క మళ్ళీ పాత చెట్టులాఅంటుకుంటుందా? నేల సారం తప్పిన చోట మంచి పంటను వెతుకుతారా? చక్కెర, పాలు, నెయ్యి అని విన్న తర్వాత చేదును చూస్తే మనస్సు అంగీకరిస్తుందా? సృష్టికర్తయిన చెన్నమల్లికార్జునాచనిపోయినవారు మళ్ళీ వెనక్కి వచ్చి దేహాన్ని స్వీకరిస్తారా?

177.

తెలుగు లిపి:

కేళవ్వా కేళవ్వా కెళదీ నానొందు కనసకండె.
గిరియమేలొబ్బ గొరవ కుళ్ళిర్దుదకండె.
గిరియెంబుదు సిరిశైల గొరవనె చెన్నమల్లికార్జునను

తెలుగు భావం:

వినవే, వినవే చెలీ! నేనొక కల కన్నాను. కొండ పైన ఒక శివయోగి (గొరవుడు) కూర్చుని ఉండడం చూశాను. ఆ కొండే శ్రీశైలం, ఆ యోగే నా చెన్నమల్లికార్జునుడు

178.
తెలుగు లిపి:

కేళవ్వా కేళవ్వా కెళదీ నానొందు కనసువ కండె.
గిరియమేలొబ్బ గొరవ కుళ్ళిర్దుదకండె చిక్క
చిక్క జడెగళ సులిపల్ల గొరవను బందెన్న నెరెద నోదవ్వా
ఆతననప్పిగొందు తళవెళగాదెను. చెన్నమల్లికార్జునన
కండు కణ్ణుముచ్చి తెరెదు తళవెళగాదెను.

తెలుగు భావం:

లింగానుభవం సిద్ధించిన తర్వాత ఇతరులతో మాకు పొత్తు/కూటమి ఎందుకయ్యా? నా దేవుడైన చెన్నమల్లికార్జునుడునన్ను అనుగ్రహించిన తర్వాత చెప్పండయ్యా!

342.

తెలుగు లిపి:

లేసు హాసు, నోటవాభరణ, ఆలింగన వస్తు చుంబనవారోగణె, లల్లెవాతు తాంబూల, లవలవికెయ అనులేపనవెనగె. చెన్నమల్లికార్జుననకూట పరమసుఖవవ్వా.

తెలుగు భావం:

ఆయన మంచితనమే నా పరుపు, ఆయన చూపే నా ఆభరణం, ఆయన ఆలింగనమే నా సంపద, ఆయన ముద్దుయేనా భోజనం, ఆయన ముద్దుముద్దుమాటలే నా తాంబూలం, ఆయనపై నా ఆరాటమే నా అలంకారం! చెన్నమల్లికార్జునుడితోఐక్యం పరమానందమమ్మా!

343.

తెలుగు లిపి:

లోకద చేష్టెగె రవి బీజవాదంతె, కరణంగళ చేష్టెగె మనవే బీజ. ఎనగుళ్ళుదొందు మన. ఆ మన నిమ్మల్లి సిలుకిద బళిక ఎనగె భవవుంటే చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

లోకంలోని సమస్త వ్యవహారాలకు సూర్యుడు ఎలా మూలమో, ఇంద్రియాల చేష్టలకు మనస్సే మూలం. నాకు ఉన్నది ఒకే ఒక్క మనస్సు. ఆ మనస్సు నీ యందే చిక్కుకున్నాక నాకు జన్మబంధాలు ఉంటాయా చెన్నమల్లికార్జునా

344.

తెలుగు లిపి:

లోకవ హిడిదు లోకద సంగదంతిప్పె. ఆకారవిడిదు సాకారసహిత నడెవె. హొరగె బళసి ఒళగె మరెదిప్పె. బెందనులియంతె హురిగుందదిప్పె. ఎన్న దేవ చెన్నమల్లికార్జునయ్యాహత్తరొళగె హన్నొందాగి నీరతావరెయంతిప్పె.

తెలుగు భావం:

లోకంలో ఉంటూ లోకపు మనుషులతో ఉన్నట్లే ఉంటాను. దేహాన్ని ధరించి ఆకారంతోనే నడుచుకుంటాను. బయటకు తిరుగుతూ లోపల దేనికీ అంటకుండా ఉంటాను. కాలిన తాడులా ఆకారం ఉన్నా బంధించే శక్తి లేకుండా ఉంటాను. నా దేవుడైన చెన్నమల్లికార్జునా పదిమందిలో పదకొండోదానిగా ఉంటూ నీటి తామరాకులా అంటిఅంటకుండా ఉంటాను!

345.

తెలుగు లిపి:

వటవృక్షదొళదగిద సమరస బీజ బిన్నభావక్కె బప్పుదె? కంగళ నోట, కరువిట్ట మనద సొగసు అనంగన దాళియ గెలిదవు కాణా. ఈ మరీచికాజలదొళదగిద ప్రాణి వ్యాధన బలెగె సిలుకువుదె? నిన్న కైవశక్కె సిక్కిహళెంబుద మరెయా మరుళె. చెన్నమల్లికార్జుననల్లదుళిద పరపురుష నమగాగద మోరె నోదణ్ణా

తెలుగు భావం:

మర్రిచెట్టువిత్తనంలో దాగి ఉన్న ఏకత్వ భావం ద్వైతానికి వస్తుందా? కళ్ల చూపు, నిశ్చల మనస్సు మన్మథుని దండయాత్రను గెలిచాయి చూడు. ఎండమావుల్లోదాక్కునే జీవి వేటగాడి వలలో చిక్కుతుందా? నేను నీ వశమయ్యాననే అపోహను విడిచిపెట్టు మూర్ఖుడా! చెన్నమల్లికార్జునుడు తప్ప వేరే ఏ పరపురుషుని ముఖం చూడడం కూడా నాకు తగదన్నా!

346.

తెలుగు లిపి:

వనవెల్లానీనె, వనదొళగణ దేవతరువెల్లానీనె, తరువినొళగాదువ ఖగమృగవెల్లానీనె. చెన్నమల్లికార్జునాసర్వభరితనాగి ఎనగేకె ముఖదోరె?

తెలుగు భావం:

అడవి అంతా నీవే, అడవిలోని దేవవృక్షాలన్నీ నీవే, ఆ చెట్లలో సంచరించే పక్షులు, మృగాలన్నీ నీవే! చెన్నమల్లికార్జునాఅంతటా నిండి ఉన్న నీవు నాకొక్కదానికే రూపంతో ఎందుకు దర్శనమివ్వవు?

347.

తెలుగు లిపి:

వానరంగళిగె భైత్రతప్పిబందదె ముత్తుమాణిక్య నవరత్నద పెట్టిగెగళు సారిదవు. సారిదదె ఆ వానరంగళు బల్లవె ముత్తిన రక్షెయ? నవరత్నద పెట్టిగెయ తెరెదు నోది, కైయికొండు, వానరంగళు మెద్దునోది, హణ్ణల్లవెందుబిట్టుకళెదవు. లోకదొళగె శరణ సుళిదదె, ఆ శరణన నదె నుది చారిత్రవ కర్మిగళెత్త బల్లరు? చెన్నమల్లికార్జునయ్యానిమ్మ శరణర ఇరవను నిమ్మ శరణరు బల్లరల్లదెఆ వానరనంతహ మనుజరెత్త బల్లరు.

తెలుగు భావం:

కోతులకు ఓడ పగిలి ముత్యాలు, మాణిక్యాలు, నవరత్నాల పెట్టెలు ఒడ్డుకుకొట్టుకొచ్చాయి కొట్టుకొస్తేఆ కోతులకు ముత్యాల విలువ తెలుస్తుందా? నవరత్నాల పెట్టెను తెరిచి చూసి, చేతిలోకి తీసుకుని, కొరికి చూసి పండు కాదని పారేశాయి. ఈ లోకంలో శరణుడు తిరుగుతుంటే, ఆ శరణుని నడక, నుడి, చరిత్రను కర్మబంధీలకు ఎలా తెలుస్తుంది? చెన్నమల్లికార్జునానీ శరణుల స్థితి నీ శరణులకే తెలుస్తుందితప్ప ఆ కోతుల లాంటి మనుషులకు ఎలా తెలుస్తుంది?

348.

తెలుగు లిపి:

విరక్తి విరక్తి ఎంబురు విరక్తియ పరి ఎంతుంటు హేళిరయ్యా. కట్టిద లింగవ కైయల్లి హిడిదిద్దరె విరక్తనె? హుట్టుకేత్తువదోంబనంతె బిట్టమండెయ కేశవ నుణ్ణిసి బణ్ణిసి, ఎణ్ణెయ గంటా హాకిదదె విరక్తనె? కట్టుహారిదుమంజినంతె, బిట్టమండెయ కట్టదిర్దదె విరక్తనె? హారదనంతె హేసియాగిర్దదె విరక్తనె? మూగనంతె మాటనాదదిర్దదె విరక్తనె? హొన్ను హెణ్ణుమణ్ణుబిట్టు అదవియారణ్యదల్లిర్దదె విరక్తనె? అల్ల. విరక్తన పరియెంత్తెందొదె ఒదల హుదిగుట్టి, మృదనొళెదెదెరహిల్లాదిరబల్లదెవిరక్తనప్పను. అల్లదిర్దదె మైలారుమల్లి గొరవియల్లవె చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

విరక్తి విరక్తి అంటుంటారు, విరక్తి అంటే ఏమిటో చెప్పండయ్యా! మెడలో కట్టుకున్నలింగాన్ని చేతిలో పట్టుకున్నంతమాత్రాన విరక్తుడా? విన్యాసాలు చేసే దొంబరిలా విరబోసుకున్న జుట్టును రంగులేసి నూనె రాయకపోతే విరక్తుడా? ఊడిపోయిన దివిటీలా విరబోసుకున్న జుట్టు ముడివేయకపోతే విరక్తుడా? అపవిత్రంగా అసహ్యంగా ఉంటే విరక్తుడా? మూగవాడిలా మాట్లాడకపోతేవిరక్తుడా? బంగారం, స్త్రీ, భూమి వదిలేసి అడవులకు వెళ్లిపోతే విరక్తుడా? కాదు! విరక్తి అంటే దేహాభిమానాన్ని చంపుకుని, పరమేశ్వరునిలో ఎడబాటు లేకుండా లీనమైపోవడమే అలా కాకపోతే వేషధారణ చేసే మైలారమల్లి రవి (నాటక వేషధారి) మాత్రమే అవుతాడు చెన్నమల్లికార్జునా

349.

తెలుగు లిపి:

విరక్తి విరక్తియెంబవరు విరక్తియ పరియెంతుటు హేళిరయ్యా? కత్తిద్ద లింగవ కైయల్లి హిడిదు బత్తెలెయిర్దదె విరక్తనె? ఉట్టుడతొరద మత్తె కట్టిద లింగవ కైయల్లి హిడియలేబేకు. ఉట్టుద తొరెయదె కట్టిద లింగవ కైయల్లి హిడిద భ్రష్టరనేనెంబె చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

విరక్తి విరక్తి అనేవారు విరక్తి స్వభావం ఎలా ఉంటుందో చెప్పండయ్యా! మెడలోని లింగాన్ని చేతిలో పట్టుకుని దిశంబరంగా ఉంటేనే విరక్తుడా? దేహాభిమానాన్ని వదిలేసిన తర్వాత కూడా లింగాన్ని చేతిలో పట్టుకుని ఉపాసించాలి. బట్టలు వీడినా దేహాభిమానం వదలకుండా లింగాన్ని పట్టుకునే భ్రష్టులను ఏమనాలో చెప్పయ్యా చెన్నమల్లికార్జునా

350.

తెలుగు లిపి:

విరక్తియే అవిరక్తి, విరక్తనెన్నదిరణ్ణా నోటద కరుళ కొయ్యదన్నక్కర, క్రియద కరబోనగళొ దయదన్నక్కర, అష్టమదాదిగళెంబవ హొట్టుహరియదన్నక్కరబేకుబేదాయెందు

పరివ సర్వసందేహవ హూళదన్నక్కర విరక్త విరక్తనెన్నదిరణ్ణా శ్రీశైలచెన్నమల్లికార్జునదేవనొబ్బనె విరక్త కాణిరణ్ణా

తెలుగు భావం:

బాహ్య విరక్తి అసలైన అవైరాగ్యమే, అటువంటి వారిని విరక్తులనిఅనకండన్నా! కామం అనే ప్రేగులను కోయనంతవరకు, క్రియా రూపమైనపాప-పుణ్యాలను పగలగొట్టనంతవరకు, అష్టమదాలను కాల్చి బూడిద చేయనంతవరకు, కావాలి-వద్దుఅనే అన్ని సందేహాలను పాతిపెట్టనంతవరకు ఎవరినీ విరక్తుడుఅని అనకండన్నా! శ్రీశైల చెన్నమల్లికార్జునదేవుడు ఒక్కడే నిజమైనవిరక్తుడుచూడండన్నా!

351.

తెలుగు లిపి:

విషయద సుఖ విషవెందరియద మరుళె, విషయక్కె అంగవిసదిరా. విషయదింద కెడనె రావణను విషయదింద కెడనె దేవేంద్రను? విషయదిందారు కెడరు మరుళె? విషయ నిర్విషయవాయిత్తెనగె నిన్నల్లి. చెన్నమల్లికార్జుననంగెులిదవళ నీనప్పిహెనెందదె ఒణగిద మరనప్పువంతె కాణా.

తెలుగు భావం:

లౌకిక విషయ సుఖాలు విషంతో సమానమని తెలియని ఓ మూర్ఖుడా విషయ వాంఛలకు లొంగిపోకు! విషయ వాంఛల వల్లే రావణాసురుడు చెడిపోలేదా? దేవేంద్రుడు భ్రష్టుడుకాలేదా? విషయ వాంఛల వల్ల చెడిపోనివారు ఎవరున్నారు ఓ అజ్ఞానీ కానీ నాకు చెన్నమల్లికార్జునునిశ్చల భక్తి లో ఆ విషయ వాంఛలన్నీ విషరహితమైపోయాయి(నశించాయి). చెన్నమల్లికార్జునునికి

అంకితమైననన్ను నీవు కౌగిలించుకోవాలనుకోవడం, ఎండిపోయిన మోడు చెట్టును కౌగిలించుకోవడమే సుమా!

352.

తెలుగు లిపి:

వృషభన హిందె పశువాను బందేను; నంబి నచ్చి పశువానుబందేను. సాకి సలహిహనెందు సెలె నచ్చి బందేను. ఒలిదహ ఒలిదహనెందు బళియల్లి బందేను. చెన్నమల్లికార్జునయ్యానిమ్మ నంబి బంద హెంగూస హిందోబ్బరెళదొయ్యడెంతు సైరిసిదె హేళా,ఎన్న దేవరదేవా?

తెలుగు భావం:

నంది వెనుక పశువునై నేను వచ్చాను; నిన్నే నమ్ముకుని నీ దాసినై వచ్చాను. నన్ను పెంచి పోషిస్తావనిపూర్తి నమ్మకంతో వచ్చాను. నన్ను అనుగ్రహిస్తావనేఆశతో నీ దగ్గరకు వచ్చాను. చెన్నమల్లికార్జునానిన్నే నమ్ముకుని వచ్చిన ఒక స్త్రీని వెనుక నుంచి వేరొకరు ఈడ్చుకెళ్తుంటేనీవు ఎలా సహిస్తున్నావోచెప్పయ్యా, నా దేవాతిదేవా!

353.

తెలుగు లిపి:

వేద శాస్త్ర ఆగమ పురాణగళెల్లవు కొట్టణవ కుట్టిద నుచ్చు తౌడు కాణిభో. ఇవ కుట్టలేకె కుసుకలేకె? అత్తిలిత్త హరివ మనద శిరవనరిదదె బచ్చబరియ బయలు చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

వేదాలు, శాస్త్రాలు ఆగమాలు, పురాణాలు ఇవన్నీ ధాన్యాన్ని దంచగా వచ్చిన నూకలు, పొట్టు లాంటివి సుమా! వాటిని మళ్లీ మళ్లీ దంచడం, రుబ్బడం ఎందుకు? అటూ ఇటూ చంచలంగా పరిగెత్తే మనస్సు యొక్క శిరస్సును నరికివేస్తే లభించేది నిర్మలమైనిఃశూన్య బయలే (పరబ్రహ్మమే) చెన్నమల్లికార్జునా

354.

**తెలుగు లిపి:**

శరణర మన నోయ నుడిదెనాగి, హరజన్మవళిదు నరజన్మక్కె బందేను. హరనట్టిద బసన శిరదొళగాంతొడె, గిరిగళ భారవెనగాదుదయ్య. చెన్నమల్లికార్జుననుధర్మదింద సంసార కర్మద హొరెయనిళుహి, నడుదొరెయ హాయిదు హోదేను.

**తెలుగు భావం:**

పూర్వజన్మలో శివశరణుల మనస్సు నొచ్చుకునేలా మాట్లాడటంవల్ల, నా శివజన్మ పోయి ఈ నరజన్మకు వచ్చాను. పరమేశ్వరుడు విధించిన ఆదేశాన్ని శిరసావహించగా, అది కొండలంత బరువై కూర్చుంది. కానీ చెన్నమల్లికార్జునుని కృపాధర్మం వల్ల సంసార కర్మల భారాన్ని దించేసి, సంసారమనే నడియేటిని దాటి అవతలి ఒడ్డుకుచేరుకున్నాను.

355.

**తెలుగు లిపి:**

శివంగె తప్పిద కాల భస్మవాదుదనరియా? శివంగె తప్పిద కామనురిదుదనరియా? శివంగె తప్పిద బ్రహ్మన శిర హోదుదనరియా? చెన్నమల్లికార్జుననపాదక్కె తప్పిదదె, భవఘోరనరకవెందరియా, మరుళె?

**తెలుగు భావం:**

శివునికి ఎదురుతిరిగిన కాలయముడు భస్మమైపోవడంనీకు తెలియదా? శివునికి ద్రోహం చేసిన మన్మథుడు కాలి బూడిదవడం నీకు తెలియదా? శివాజ్ఞను ధిక్కరించిన బ్రహ్మదేవుని శిరస్సు తెగిపోవడం నీకు తెలియదా? అటువంటప్పుడు చెన్నమల్లికార్జునునిపాదాలను విస్మరిస్తే ఘోరమైనసంసార నరకం దాపురిస్తుందనితెలియదా ఓ మూర్ఖుడా!

356.

తెలుగు లిపి:

శివగణంంగళ మనెయంగళ వారణాసియంబుదు హుసియె, పురా◌ాతనర మనెయంగళదల్లి అష్టాషష్టితీర్థంగళు నెలెసిప్పవాగి. అదెంతెందడె అదక్కె ఆగమ సాక్షి 'కేదారస్యోదకె పీతే వారణాస్యా మృతే సతీ' శ్రీశైలశిఖరే దృష్టే పునర్జన్మ న విద్యతే ||అళ ఎంబు శబ్దక్కధికవు. సుత్తిబరలు శ్రీశైల, కెలబలదల్లి కేదార, అల్లిందహొరగె వారణాసి. విరక్తి బెదెయాగి, భక్తి మొళెయాగె, ఎన్న దేవ చెన్నమల్లికార్జుననిమ్మ భక్తర మనెయంగళ ప్రయాగదింద గురుగంజియధిక నోడా?

తెలుగు భావం:

శివభక్తులఇంటి ప్రాంగణమే వారణాసి (కాశి) అనడం అబద్ధమా? పురాతన శరణుల ఇంటి ముంగిట డెబ్బైరెండు (అష్టాషష్టి(౬౮) పుణ్యతీర్థాలునెలకొని ఉన్నాయి. దానికి ఆగమ ప్రమాణమే సాక్షి: "కేదారంలో నీళ్లుతాగినా, కాశిలో మరణించినా, శ్రీశైల శిఖరాన్ని దర్శించినా పునర్జన్మ ఉండదు." విరక్తి విత్తనమైభక్తి మొలకై నిలిచినచోట... నా దేవుడైన చెన్నమల్లికార్జునానీ భక్తుల ఇంటి ముంగిలి కాశి, కేదారాల కంటే, ప్రయాగ తీర్థం కంటే గురిగింజంత ఎక్కువ పవిత్రమైనదయ్యా

357.

తెలుగు లిపి:

శివను తానే గురువాగి బందు మహాఘనలింగవ వేదిసికొట్ట పరియెంతెందొడె త ఆత్మగూడి పంచభూతంగళనె షడంగవెందెనిసి, ఆ అంగక్కె కెలగళనె షడుశక్తి గళెనిసి, ఆ శక్తి గళిగె షడ్విధ భక్తి యనళవడిసి, ఆ భక్తి గళిగె భావజ్ఞానమనబుద్ధిచిత్తఅహంకారగళనె హస్తంగళెందెనిసి, ఆ హస్తంగళిగె మహాలింగవాదియాద పంచలింగంగళనె షడ్విధ లింగంగళెందెనిసి, ఆ మంత్రలింగంగళిగె హృదయగూడి పంచేంద్రియంగళనె ముఖంగళెందెనిసి, ఆ ముఖంగళిగె తన్మాత్రంగళనె ద్రవ్య పదార్థగళెందెనిసి, ఆ ద్రవ్యపదార్థంగళు ఆయా ముఖద లింగగళల్లి నిరంతర సావధానిదింద అర్పితవాగి బీగలొడనె

ಅಂಗಸ್ಥಲಂಗಳದಗಿ, ತ್ರಿವಿಧ ಲಿಂಗಾಂಗ ಸ್ಥಲಂಗುಳಿದು, ಕಾಯಗುರು, ಪ್ರಾಣಲಿಂಗ, ಜ್ಞಾನಜಂಗಮ, ಗುರುವಿನಲ್ಲಿ ಶುದ್ಧ ಪ್ರಸಾದ ಲಿಂಗದಲ್ಲಿ ಸಿದ್ಧಪ್ರಸಾದ ಜಂಗಮದಲ್ಲಿ ಪ್ರಸಿದ್ಧ ಪ್ರಸಾದ ಇಂತೀ ತ್ರಿವಿಧ ಪ್ರಸಾದ ಏಕಾರ್ಥವಾಗಿ ಮಹಾಘನ ಪರಿಪೂರ್ಣ ಪ್ರಸಾದವಳವಟ್ಟ ಶರಣ ಜ್ಞಾನಿಯಲ್ಲ ಅಜ್ಞಾನಿಮುನ್ನವೆ ಅಲ್ಲ, ಶೂನ್ಯನಲ್ಲ, ನಿಶ್ಶೂನ್ಯನಲ್ಲ, ದ್ವೈತಿಯಲ್ಲ ಅದ್ವೈತಿಯಲ್ಲ ಇಂತೀ ಉಭಯಾತ್ಮಕ ತಾನೇಯಾಗಿ ಇದು ಕಾರಣ, ಇದರಾಗುಹೋಗು ಸಕಲಸಂಬಂಧವ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನದೇವಾನಿಮ್ಮ ಶರಣರೆ ಬಲ್ಲರು.

తెలుగు భావం:

శివుడే స్వయంగా గురువై వచ్చి మహాఘన లింగాన్ని ప్రసాదించిన విధానం ఎలాంటిదంటే: ఆత్మతో కూడిన పంచభూతాలను షడంగాలుగా (ఆరు అంగాలుగా) చేసి, ఆ అంగానికి కళలను షట్శక్తులుగా చేసి, ఆ శక్తులకు షట్విధ భక్తులను అమర్చి, ఆ భక్తులకు భావ-జ్ఞాన-మనస్సు-బుద్ధి-చిత్త-అహంకారాలను హస్తాలుగా చేసి, ఆ హస్తాలకు మహాలింగాది పంచలింగాలను షట్విధ లింగాలుగా చేసి, ఆ మంత్రలింగాలకు హృదయంతో కూడిన పంచేంద్రియాలను ముఖాలుగా చేసి, ఆ ముఖాలకు తన్మాత్రలను ద్రవ్య పదార్థాలుగా చేసి... ఆ పదార్థాలను ఆయా ముఖాలలోని లింగాలకు సావధానంగా నిరంతరం అర్పిస్తూ అంగస్థలాలు లీనమై త్రివిధ లింగాంగ స్థలాలు మిగిలి; దేహమే గురువు, ప్రాణమే లింగం, జ్ఞానమే జంగమమై గురువు నందు శుద్ధ ప్రసాదం, లింగము నందు సిద్ధ ప్రసాదం, జంగము నందు ప్రసిద్ధ ప్రసాదములను పొంది, ఈ త్రివిధ ప్రసాదాలు ఏకమై మహాఘన పరిపూర్ణ ప్రసాదాన్ని పొందిన శరణుడు జ్ఞానీ కాడు, అజ్ఞానీ కాడు, శూన్యుడు కాడు, నిశ్శూన్యుడూ కాడు, ద్వైతీ కాడు, అద్వైతీ కాడు. ఈ రెండింటికీ అతీతుడైన శరణుని అంతరంగ స్థితిని, ఆ పరమాత్మ సంబంధాన్ని ఓ చెన్నమల్లికార్జునా నీ శరణులు మాత్రమే ఎరుగగలరు!

358.

తెలుగు లిపి:

ಶಿವಭಕ್ತರ ರೋಮನೊಂದದೆ, ಶಿವನು ನೊವ ನೋಡಾ. ಶಿವಭಕ್ತರು ಪರಿಣಾಮಿಸಿದದೆ, ಶಿವನು ಪರಿಣಾಮಿಸುವ ನೋಡಾ. ಭಕ್ತದೇಹಿಕದೇವನೆಂದು ಶ್ರುತಿ ಹೊಗಳುವ ಕಾರಣ, ಶಿವಭಕ್ತರ ಲೇಸು ಹೊಲ್ಲೆಹ ಶಿವನ ಮುಟ್ಟುವುದು ನೋಡಾ. ತಾಯಿನೊಂದದೆ ಒಡಲಶಿಶು ನೊವತೆರನಂತೆ, ಭಕ್ತರು ನೊಂದದೆ ತಾ ನೊವ ನೋಡಾ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನ

తెలుగు భావం:

శివభక్తులఒక వెంట్రుక నొచ్చినా శివుడు బాధపడతాడు సుమా! శివభక్తులుఆనందిస్తే శివుడు ఆనందిస్తాడుసుమా! 'భక్తునిదేహమే దేవుని ఆలయం' అని వేదాలు పొగిడినందువల్ల, శివభక్తులమంచిచెడులు శివునికే తగులుతాయి సుమా! తల్లి నొచ్చుకుంటే కడుపులోని బిడ్డ నొచ్చుకున్నట్లుభక్తులుబాధపడితే ఆ చెన్నమల్లికార్జునుడుతాను బాధపడతాడు!

359.

తెలుగు లిపి:

శివశివా, కర్మక్షయవాదల్లి కర్మద మాత కేళిసిదెయయ్యా? పాపలేపవళిదల్లి పాపద మాత కేళిసిదెయల్లయ్యా? శివశివా, భవద బట్టెయనగలిదల్లి? బంధనద నుడియనాడిసిదేయల్లయ్యా? చెన్నమల్లికార్జునయ్యానీనె గండనెందిద్దల్లి పరపురుషర మాట్లాడిసిదెయల్లయ్యా?

తెలుగు భావం:

శివశివా! నా పూర్వకర్మలు నశించిన వేళ మళ్లీ కర్మల మాటలను వినిపిస్తున్నావుకదయ్యా? నా పాపపు లేపనం తొలగిపోయాక మళ్లీ పాపపు మాటలు వినేలా చేస్తున్నావుకదయ్యా? శివశివా, సంసార మార్గాన్నిదాటివచ్చాక మళ్లీ బంధనాల మాటలు మాట్లాడిస్తున్నావుకదయ్యా? చెన్నమల్లికార్జునానీవే నా పతి అని నిన్నే నమ్ముకుని ఉంటే, ఇతరులైన పరపురుషుల మాటలు నాకు వినిపించేలా చేస్తున్నావుకదయ్యా!

360.

తెలుగు లిపి:

శివశివా, శ్రీగురులింగయ్యదేవరు తన్న కరస్థలవ తందు ఎన్న శిరస్థలద మేలిరిసిద బళిక ఎన్న భవం నాస్తియాయిత్తు ఎన్న తన్నంతె మాడిద, తన్న ఎన్నంతె మాడిద; ఎన్నల్లి తన్నల్లి తెరహిల్లాదె మనక్కె తోరిద. తన్న కరస్థలదొళగిద్ద శివలింగదేవరను ఎన్న కరస్థలదొళగె మూర్తి గొళిసిద. ఎన్న కరస్థలదొళగిద్దశివలింగదేవరను ఎన్న తనువిన మేలె మూర్తి గొళిసిద. ఎన్న తనువిన మేలణ

శివలింగదేవరను ఎన్న మనవెంబ మంటపదొళగె మూర్తి గొళిసిద. ఎన్న మనవెంబ మంటపదొళగె మూర్తి గొళిసిద శివలింగదేవరను ఎన్న జ్ఞానవెంబమంటపదొళగె మూర్తి గొళిసిద. ఎన్న జ్ఞానవెంబమంటపదొళగణ శివలింగదేవరను మహాఘనదల్లి మూర్తి గొళిసిద. కబ్బిన తనిరసవ కొండు సిప్పెయ బిడువంతె, మనద మేలణ శివలింగదేవరిరలు తనువిన మేలణ శివలింగదేవరు హోయిత్తెందు ఆత్మఘాతవ మాడికొంబ బ్రహ్మేతి సూనెగారర నోదయ్యా, చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

శివశివా! శ్రీ గురులింగదేవుడు తన అమృత హస్తాన్నినా శిరస్సుపై ఉంచిన తర్వాత నా సంసార బంధాలు నశించిపోయాయి. నన్ను తనలా చేసుకున్నాడు, తనను నాగా చేసుకున్నాడు; నాకూ తనకూ తేడా లేకుండా అంతరంగంలో దర్శనమిచ్చాడు. తన చేతిలో ఉన్న శివలింగాన్ని నా కరస్థలంలో నిలిపాడు. కరస్థలంలో ఉన్న లింగాన్ని దేహంలో నిలిపాడు. దేహంలో ఉన్న లింగాన్ని నా మనస్సనే మంటపంలో ప్రతిష్ఠించాడు. మనస్సనే మంటపంలోని లింగాన్ని నా జ్ఞానమనేమంటపంలో నిలిపాడు. జ్ఞానమనేమంటపంలోని లింగాన్ని మహాఘన పరబ్రహ్మంలో ఐక్యం చేశాడు! చెరుకు రసాన్ని తాగి పిప్పిని పడేసినట్లుఅంతరంగ మనస్సులో శివలింగముండగా... కేవలం బాహ్య దేహం మీది లింగం పోయిందని ఆత్మహత్య చేసుకునే అజ్ఞానులైనఆత్మఘాతకులను చూడయ్యా చెన్నమల్లికార్జునా

**361.**

తెలుగు లిపి:

శీల శీల ఎంతెంబిరయ్య. శీలద నెలెయ బల్లరె హేళిరె? అరియదిర్దద కేళిరే. కామ ఒందనెయ భవి, క్రోధ ఎరడనెయ భవి, లోభ మూరనెయ భవి, మోహ నాల్కనెయ భవి. మద ఐదనెయ భవి, మత్సర ఆరనెయ భవి, ఆమిష ఏళనెయ భవి. ఇంతీ ఏళు భవిగళ తమ్మొళగిట్టుకొండు లింగవిల్లదవన భవి భవి ఎంబరు తమ్మ అంతరంగదల్లిద్దలింగాంగద సుద్దియనరియదె అచ్చప్రసాది నిచ్చ ప్రసాది సమయ ప్రసాదిగళెందు జలక్కె కన్నవనిక్కి ఉదకవ తందు లింగక్కె మజ్జనక్కెరెవ హగలుకళ్ళర మెచ్చువనె నమ్మ చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

మంచి శీలం, ఆచారం అని అంటుంటారు కదయ్యా! శీలం యొక్క నిజమైనమర్మం మీకు తెలిస్తే చెప్పండి, తెలియకపోతే వినండి. కామం మొదటి భవి (అజ్ఞాని/అపవిత్రుడు), క్రోధం రెండో భవి, లోభం మూడో భవి, మోహం నాలుగో భవి, మదం ఐదో భవి, మత్సరం ఆరో భవి, ఆమిషం (పేరాస) ఏడో భవి. ఈ ఏడు దుర్గుణాలనేభవులను తమలోనే పెట్టుకునిబయట లింగధారణ లేనివారిని 'భవి భవి' అని దూషిస్తారు తమ అంతరంగంలో ఉండే లింగాంగ సంబంధాన్ని ఎరుగక, మేము అచ్చ ప్రసాదులం, నిత్య ప్రసాదులం అని చెప్పుకుంటూ, దొంగతనంగా నీటిని తెచ్చి లింగానికి అభిషేకం చేసే ఈ పగటి దొంగలను మన చెన్నమల్లికార్జునుడుమెచ్చుకుంటాడా?

362.

తెలుగు లిపి:

సంగదిందల్లదె అగ్ని హుట్టదు, సంగదిందల్లదె బీజ మొళెదోరదు, సంగదిందల్లదె హూవాగదు. సంగదిందల్లదె సర్వసుఖదోరదు. చెన్నమల్లికార్జునయ్యానిమ్మ మహానుభావిగళ సంగదిందలాను పరమసుఖియాదెనయ్యా.

తెలుగు భావం:

రాపిడి (సాంగత్యం) లేకపోతే నిప్పు పుట్టదు, మట్టి-నీటి సాంగత్యం లేకపోతే విత్తనం మొలకెత్తదు, సాంగత్యం లేకపోతే పువ్వు పూయదు. నల్లని మబ్బుల సాంగత్యం లేకపోతే సర్వసుఖాలూ సిద్ధించవు. చెన్నమల్లికార్జునానీ మహానుభావులైన శరణుల సాంగత్యం వల్లే నేను పరమానందం పొందినదాన్ని అయ్యాను!

363.

తెలుగు లిపి:

సంసారవెంబ హగెయయ్యా ఎన్న తందే. ఎన్న వంశవంశదప్పదె అరసికొండు బరుత్తిదెయయ్యా. ఎన్నువనరసియరసి హిడిదు కొలుత్తిదెయయ్యా. నిన్న నా మరెహొక్కె కాయయ్యా. ఎన్న బిన్నపవనవధరిసా, చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

సంసారమనేది నాకు పెద్ద శత్రువయ్యా నా తండ్రీ! అది నా వంశ పరంపరను వదలకుండా నన్ను వెతుక్కుంటూ వస్తోంది నన్ను వెంటాడి పట్టుకునిచంపుతోంది. నిన్నే శరణు వేడుతున్నాను, నన్ను కాపాడు తండ్రీ! నా విన్నపాన్ని ఆలకించు చెన్నమల్లికార్జునా

364.

తెలుగు లిపి:

సంసారసంగదల్లిర్దె నోడా నాను. సంసార నిస్సారవెందు తోరిదనెనగె శ్రీగురు. అంగవికారద సంగవ నిలిసి, లింగవనంగద మేలె స్థాప్యమమాడిదనెన్న గురు, హిందణ జన్మవ తొడెదు, ముందణ పథవ తోరిదనెన్న తందె. చెన్నమల్లికార్జుననొజవ తోరిదనెన్న గురు.

తెలుగు భావం:

నేను సంసార బంధాల్లోచిక్కుకుని ఉన్నాను చూడండి. ఆ సంసారం సారం లేనిది అని నా శ్రీ గురువు నాకు జ్ఞానోదయంచేశాడు. శరీర వికారాల సాంగత్యాన్ని నిలిపివేసి, నా దేహంపై లింగాన్ని ప్రతిష్ఠించాడునా గురువు. నా పూర్వజన్మల పాపాలను తుడిచిపెట్టి, ముందుకెళ్లే సన్మార్గాన్ని చూపాడు నా తండ్రి. నా గురువు నాకు చెన్నమల్లికార్జునునిపరమ సత్యాన్ని దర్శింపజేశాడు!

365.

తెలుగు లిపి:

సజ్జనెయాగి మజ్జనక్కెరెవె, శాంతళాగి పూజెమాడువె, సమరతియింద నిమ్మ పాడువె,
చెన్నమల్లికార్జునయ్యానిమ్మనగలద పూజె అనువాయిత్తెనగె.

తెలుగు భావం:

సజ్జనురాలినైనీకు అభిషేకం చేస్తాను ప్రశాంత మనస్సుతో నీకు పూజ చేస్తాను తన్మయత్వంతో నీ ప్రాశస్త్యాన్నిపాడుకుంటాను. చెన్నమల్లికార్జునానీతో ఎడబాటు లేని ఈ అఖండ పూజ నాకు లభించింది!

366.

తెలుగు లిపి:

సటెదిటవెంబు ఎరడువిదిదు నదెవుదీ లోకవెల్లావు సటెదిటవెంబు ఎరడువిదిదు నుడివుదీ లోకవెల్లావు సటెదిటవెంబు ఎరడువిదిదు నదెవనె శరణను? గురులింగజంగమదల్లి సటెయ బళసిదదె అవను త్రివిధక్కె ద్రోహి, అఘోర నరకి. ఉంబుదెల్లాకిల్బిష, తింబుదెల్లాఅదగు, కుదివుదెల్లాసురె. హుసియంబుదె హొలె, శివభక్తంగె హుసియంబుదుంటే అయ్యా ? హుసియనాడి లింగవ పూజిసిదదె హొళ్ళ బిత్తి ఫలవనరసువంతె. కాణా చెన్నమల్లికార్జునయ్యా

తెలుగు భావం:

ఈ లోకమంతా అబద్ధం-నిజం అనే రెండింటినీ పట్టుకునినడుస్తోంది మాట్లాడుతోంది కానీ శరణుడు అబద్ధం-నిజం అనే ద్వంద్వాలను పట్టుకునినడుస్తాడా? గురు-లింగ-జంగముల విషయంలో అబద్ధాన్నిఆడితే అతడు త్రివిధ గురులింగజంగమాలకు ద్రోహి, అఘోర నరకానికి పాత్రుడు! అతడు తినేదంతా పాపం, నమిలేదంతా మాంసం, తాగేదంతా కల్లుఅబద్ధం ఆడటమే మైల(చండాలం). శివభక్తునికిఅబద్ధమనేది ఉంటుందా? అబద్ధాలుఆడుతూ లింగాన్ని పూజిస్తే పొల్లువిత్తనాలు విత్తి పంట కోసం ఎదురుచూడటమే అవుతుంది చూడు చెన్నమల్లికార్జునా

367.

తెలుగు లిపి:

సతి ఎంబుదు మాట, పతియంబుదు మాట, తనువెంబుదు మాయె, మనవెంబుదు మాయె, సుఖవెంబుదు మాయె, చెన్నమల్లికార్జుననెనగైహిడిద గండనల్లదె మిక్కినవరెల్లరూ మూగిల్లద బణ్ణద బొంబెగళు కాణయ్యా.

తెలుగు భావం:

భార్య అనేది కల్పన, భర్త అనేది కల్పన, దేహమనేది మాయ, మనస్సనేది మాయ, భోగ సుఖాలనేవి మాయ! నా చెయ్యి పట్టుకున్నా భర్త చెన్నమల్లికార్జునుడు తప్ప మిగిలిన లౌకిక పురుషులంతా ముక్కు లేని రంగు బొమ్మలవంటివారు కాదయ్యా!

368.

తెలుగు లిపి:

సత్త హెణ కూగిదుదుంటు, బైతిట్టబయకె కరెదుదుంటు, హెప్పిట్ట హాలు గట్టిగొండు సిహియాదుదుంటు. ఇద నిశ్చైసి నోది చెన్నమల్లికార్జునదేవరల్లి

తెలుగు భావం:

చనిపోయిన శవం కేకలు వేసింది, దాచిపెట్టిన కోరిక పిలిచింది, తోడుపెట్టిన పాలు గడ్డకట్టి తియ్యగా మారాయి! ఈ అద్భుతాన్ని చెన్నమల్లికార్జునదేవుని అనుగ్రహంలో నిశ్చయించుకుని చూడండి!

369.

తెలుగు లిపి:

సత్తాదదె శరీరం పోదదె పోగలి, లోకద గండరనొల్లె; లోకద హెందిరు బేకాదొదె మాదికొళ్ళలె; ఉరియదిరు ఉరియదిరు ఉరియదిరు. చెన్నమల్లికార్జుననల్లదెలోకద గండరు ఎనగె నెనెయలు బారదు, సోంకలి బారదు, అల్లద మోరె కందణ్ణా!

తెలుగు భావం:

నా శరీరం పోతే పోనీ, ఈ లోకపు భర్తలు నాకొద్దు! ఈ లోకపు స్త్రీలకు కావాలంటే ఆ పురుషులను పెళ్లి చేసుకోమనండి; నన్ను చూసి ఈర్ష్యతో కాలవద్దు కాలవద్దు! చెన్నమల్లికార్జునుడు తప్ప వేరే లౌకిక పురుషులను తలచుకోవడానికే నాకు రాదు, వారి స్పర్శ కూడా తగదు... వారి ముఖం చూడటం కూడా పాపమన్నా!

370.

తెలుగు లిపి:

సత్య సద్భక్తర సంభాషణె నుడిగడణవెంబుదు నిచ్చలొందు ఉపదేశ మంత్రవ కలితంతె. ఐచ్ఛబరియ భవిగళ సంగదల్లిద్దరెకిచ్చి నొళగె బిద్ద కీడెయంతప్పుదయ్య. సుచిత్తదింద నిమ్మ సద్భక్తర సంగదల్లిరిసదిర్దదె నానిన్నెత్త సారువెను హేళా చెన్నమల్లికార్జునా?

తెలుగు భావం:

సత్యవంతులైన సద్భక్తులసంభాషణల సముదాయం నిత్యం ఒక ఉపదేశ మంత్రాన్ని నేర్చుకున్నట్లే ఉంటుంది. కానీ కేవలం అజ్ఞానులైనభవుల సాంగత్యంలో ఉంటే మంటల్లోపడిన పురుగు లాంటి పరిస్థితి దాపురిస్తుంది నిర్మల మనస్సుతో నీ సద్భక్తులసాంగత్యంలో నన్ను ఉంచకపోతే నేను ఇంకెక్కడికి వెళ్లేదయ్యా, చెప్పు చెన్నమల్లికార్జునా?

371.

తెలుగు లిపి:

ಸದ್ಗುರುಸ್ವಾಮಿ ಶಿಷ್ಯಂಗೆ ಅನುಗ್ರಹವ ಮಾಡುವಲ್ಲಿ ತಚ್ಛಿಷ್ಯನ ಮಸ್ತಕದ ಮೇಲೆ ತನ್ನ ಹಸ್ತವನಿರಿಸಿದದೆ ಲೋಹದ ಮೇಲೆ ಪರುಷ ಬಿದ್ದಂತಾಯಿತ್ತಯ್ಯಾ. ಒಪ್ಪುವ ಶ್ರೀ ವಿಭೂತಿಯ ನೊಸಲಿಂಗೆ ಪಟ್ಟವಕಟ್ಟಿದದೆ ಮುಕ್ತಿ ರಾಜ್ಯದ ಒಡೆತನಕ್ಕೆ ಪಟ್ಟವಕಟ್ಟಿದಂತಾಯಿತ್ತಯ್ಯಾ ಸದ್ಯೋಜಾತ ವಾಮದೇವ ಅಘೋರ ತತ್ಪುರುಷ ಈಶಾನವೆಂಬ ಪಂಚಕಳಶದಭಿಷೇಕವ ಮಾಡಿಸಲು, ಶಿವನ ಕರುಣಾಮೃತದ ಸೋನೆ ಸುರಿದಂತಾಯಿತ್ತಯ್ಯಾ. ನೆರೆದ ಶಿವಗಣಂಗಳ ಮಧ್ಯದಲ್ಲಿ ಮಹಾಲಿಂಗವನು ಕರತಳಾಮಳಕವಾಗಿ ಶಿಷ್ಯನ ಕರಸ್ಥಲಕ್ಕೆ ಇತ್ತು ಅಂಗದಲ್ಲಿ ಪ್ರತಿಷ್ಠಿಸಿ, ಪ್ರಣವಪಂಚಾಕ್ಷರಿಯುಪದೇಶವ ಕರ್ಣದಲ್ಲಿ ಹೇಳಿ, ಕಂಕಣವ ಕಟ್ಟಿದಲ್ಲಿ ಕಾಯವೆ ಕೈಲಾಸವಾಯಿತ್ತು ಪ್ರಾಣವೆ ಪಂಚಬ್ರಹ್ಮಮಯಲಿಂಗವಾಯಿತ್ತು ಇಂತು ಮುಂದ ತೋರಿ ಹಿಂದ ಬಿಡಿಸಿದ ಶ್ರೀಗುರುವಿನ ಸಾನ್ನಿಧ್ಯದಿಂದಾನು ಬದುಕಿದೆನಯ್ಯಾ ಚೆನ್ನಮಲ್ಲಿಕಾರ್ಜುನಾ

తెలుగు భావం:

సద్గురుస్వామి శిష్యునికి అనుగ్రహం చేసేటప్పుడు, ఆ శిష్యుని మస్తకంపై తన హస్తాన్నిఉంచగా ఇనుముపై స్పర్శవేది (పరిసవేది) పడినట్లుఅయిందయ్యా! శోభిల్లే శ్రీవిభూతిని నొసటన ధరింపజేయగా ముక్తి రాజ్య పరిపాలనకు పట్టాభిషేకంచేసినట్లయింది. సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశాన అనే పంచకలశాలతో అభిషేకం చేయించగా, శివుని కరుణామృత వర్షం కురిసినట్లయింది. కూడిన శివగణాల మధ్యలో ఆ మహాహా సత్యమైనలింగాన్ని అరచేతి ఉసిరికాయలా శిష్యుని కరస్థలంలో ఇచ్చి, దేహంలో ప్రతిష్ఠించి, ప్రణవ పంచాక్షరీ మంత్రాన్ని చెవిలో ఉపదేశించి, కంకణం కట్టగా... దేహమే కైలాసమైంది ప్రాణమే పంచబ్రహ్మమయ లింగమైంది ఇలా భవిష్యత్తునుచూపి గత జన్మబంధాలను విడిపించిన శ్రీ గురుని సాన్నిధ్యం వల్ల నేను ధన్యురాలినయ్యాను చెన్నమల్లికార్జునా

372.

తెలుగు లిపి:

ಸಪ್ತಧಾತುಗಳಿಂದ ಬಳಸಲ್ಪಟ್ಟ ಈ ಶರೀರವೆ ಶಿವನ ಪಟ್ಟಣವೆಂದು ಹೇಳಲ್ಪಟ್ಟಿತ್ತು ಈ ಪಿಂಡವೆಂಬ ಪಟ್ಟಣದಲ್ಲಿಸೂಕ್ಷ್ಮವಾದಂಥಧಾರಾಕಾಶದಿಂದ ಮನೋಹರವಾಗಿದ್ದ ಹೃದಯಕಮಲವೆ ಅಂತಃಪುರವು. ಅಲ್ಲಿ ನಿತ್ಯಪರಿಪೂರ್ಣತ್ವದಿಂದ ಸಿದ್ಧನಾಗಿ ಸಚ್ಚಿದಾನಂದವೆ ಕುರುಹಾಗುಳ್ಳ ಪರಮಶಿವನು ಜಲದಲ್ಲಿ ತೋರುತ್ತಿರ್ದ ಆಕಾಶದೋಪಾದಿಯಲ್ಲಿ ಪ್ರತ್ಯಕ್ಷವಾಗಿ ಪ್ರಕಾಶವೆ ಸ್ವರೂಪವಾಗುಳ್ಳಾತನಾಗಿ ಇರುತಿರ್ದನು. ಆ

జలమధ్యదల్లియ ఆకాశ బింబదల్లిరుతిర్ద ఘటాకాశదోపాదియల్లి [అ]ఖండితనాగిర్ద
చిద్రూపనాద శివనను భావిసువుదయ్యా శ్రీ చెన్నమల్లికార్జునదేవా

తెలుగు భావం:

సప్తధాతువులతో నిర్మితమైనఈ శరీరమే శివుని పట్టణమని చెప్పబడింది. పిండమనే ఈ పట్టణంలో అత్యంత సూక్ష్మమైనఆకాశం వంటి మనోహరమైనహృదయ కమలమే అంతఃపురం. అక్కడ నిత్య పరిపూర్ణతతో సిద్ధుడైసచ్చిదానంద స్వరూపంగా ఉన్న పరమశివుడు నీటిలో ప్రతిబింబించే ఆకాశంలా ప్రసన్నుడై స్వయంప్రకాశ స్వరూపుడై ఉన్నాడు. ఆ నీటి మధ్యలోని ఆకాశ ప్రతిబింబంలా, ఘటాకాశంలా అఖండితుడై ఉన్న చిద్రూపుడైన శివుని ధ్యానించాలయ్యా శ్రీ చెన్నమల్లికార్జునదేవా!

373.

తెలుగు లిపి:

సర్పన బాయ కప్పె నొణక్కె హారువంతె ఆప్యాయన బిడదు. కాయవర్పితవెంబు హుసియ నోడా.
నాను భక్తళెంబు నాచికెయ నోడా. నాను యుక్తళెంబు హేసికెయ నోడా. ఓగరవిన్నాగాదు,
ప్రసాద మున్నిల్ల; చెన్నమల్లికార్జునయ్యఉపచారదర్పితవనవగదిసి కళెవ .

తెలుగు భావం:

పాము నోటిలో చిక్కుకున్న కప్ప ఈగ కోసం నోరు విప్పినట్లువిషయ వాంఛల ఆశ వదలదు! దేహాన్ని సమర్పించాననే అబద్ధాన్నిచూడండి! నేను భక్తురాలిననేసిగ్గుచేటునుచూడండి! నేను యుక్తురాలిననేఅసహ్యాన్ని చూడండి! సమర్పణ ఇంకా కాలేదు, అప్పటివరకు ప్రసాదమూ దక్కదు. చెన్నమల్లికార్జునుడుకేవలం బాహ్య ఉపచారాల సమర్పణను తృణీకరించి తోసివుచ్చాడు!

374.

తెలుగు లిపి:

సాక్షి సత్తిత్తు పత్ర బెందిత్తు లెక్క తుంబిత్తు జీవ జీవితద ఆసె నిందుదు, భాషె హోయిత్తు దేశవెల్లరియె ఎన్న దేవ చెన్నమల్లికార్జునననంబి హంబల మరెదెనాగి.

తెలుగు భావం:

సాక్షి చచ్చిపోయింది, పత్రం కాలిపోయింది, లెక్క పూర్తయింది, ప్రాణంపైనా జీవితంపైనా ఆశ నశించింది, బాసలు దాటిపోయాను... లోకమంతా తెలిసేలా నా దేవుడైన చెన్నమల్లికార్జునుని నమ్మి సమస్త లౌకిక ఆరాటాలను మరిచిపోయాను!

375.

తెలుగు లిపి:

సావిర హొన్నింగె సాదకొందు సుణ్ణవ బెరసిదంతె మాడిదెయయ్యా. మూరు లక్షద బెలెగె రత్నవ కొందు మడువినల్లి ఇట్టంతె మాడిదెయయ్యా. చెన్నమల్లికార్జునయ్యాఎన్న ముట్టి పావనవ మాడి కష్టసంసారిగొప్పిసివంతె మాడిదెయయ్యా.

తెలుగు భావం:

వేయి వరహాలు పెట్టి తెచ్చిన పానకంలో సున్నం కలిపినట్లుచేశావయ్యా! మూడు లక్షల విలువైన రత్నాన్ని కొని మడుగులో పడేసినట్లుచేశావయ్యా! చెన్నమల్లికార్జునానన్ను తాకి పావనం చేసి, చివరికి కష్టాలతోకూడిన సంసారికి అప్పగించేలా చేశావయ్యా!

376.

తెలుగు లిపి:

సావిల్లద కేడిల్లద రూహిల్లద చెలు వంగ నానొలిదె. ఎడెయిల్లాదకడెయిల్లాదతెరహిల్లాద కురుహిల్లాదచెలువంగె నానొలిదె వెల అవ్వగళిరా? భవవిల్లద భయవిల్లద నిర్భయ

చెలువంగొలిదె నాను. సీమెయిల్లాదనిస్సీమంగొలిదె నాను. చెన్నమల్లికార్జుననెంబుగండంగె మిగె మిగె ఒలిదె ఎల అవ్వగళిరా.

తెలుగు భావం:

చావు లేని, నాశనం లేని, భౌతిక రూపం లేని ఆ అందగాడిని నేను వరించాను! మొదలు లేని, ముగింపు లేని, ఎడబాటు లేని, ఏ గుర్తులూలేని ఆ సౌందర్యమూర్తి ని నేను ప్రేమించాను ఓ అమ్మలారా! జన్మ రాహిత్యుడైన, భయం లేని, అభయమూర్తి యైనఆ సుందరుడిని నేను వరించాను! హద్దులులేని అనంతమైనఆ నిస్సీముడిని వరించాను! చెన్నమల్లికార్జునుడనేభర్త ను గాఢంగా, అత్యంత ప్రేమతో మోహించానమ్మా ఓ అమ్మలారా!

377.

తెలుగు లిపి:

సుఖద సుఖిగళ సంభాషణెయింద దుఃఖక్కె విశ్రామవాయిత్తు భావక్కె తార్కణెయాదల్లి, నెనహక్కె విశామవాయిత్తు బెచ్చు బెరసలొదనె మచ్చు ఒళకొందిత్తయ్యా, చెన్నమల్లికార్జునయ్యా నిమ్మ శరణర సంగదింద.

తెలుగు భావం:

పరమానందంలో ఉన్న శరణుల సంభాషణ వల్ల నా దుఃఖాలన్నీ ఉపశమించాయి. నా భావానికి సరైన సత్యం లభించగా, ఆలోచనల ఆరాటానికి విశ్రాంతి దొరికింది. ఓ చెన్నమల్లికార్జునానీ శరణుల సాంగత్యం వల్ల నా భయం తొలగిపోయి నిశ్చలమైనఅనురాగం నా అంతరంగంలో నిండిపోయిందయ్యా!

378.

తెలుగు లిపి:

సుఖసారాయ సుశీలరనువ సుఖసారాయరె బల్లరు. నిస్సీమరు నిస్సీమరు నెరెవల్లి పరమసుఖిగళ బల్లరు. ఎన్న దేవ చెన్నమల్లికార్జునయ్యానిమ్మ లింగైక్యరనువ లింగైక్యరె బల్లరు.

తెలుగు భావం:

పరమానంద సారాన్ని పొందిన సుశీలుర స్థితి ఆ ఆనందంలో ఉన్నవారికే తెలుస్తుంది సరిహద్దుల్లేనిజ్ఞానులుకలిసే చోట ఆ పరమానంద స్థితి ఆ సుఖులకే తెలుస్తుంది నా దేవుడైన చెన్నమల్లికార్జునానీలో ఐక్యమైనలింగైక్యుల స్థితి ఆ లింగైక్యులకే తెలుస్తుందయ్యా!

379.

తెలుగు లిపి:

సుట్ట బూదియొళగొందు సుదద బూదియ కందె, ఆ సుదద బూదియ బెట్టవ మాదిదాతన గుట్టనారు కందిదిల్ల. నాను తాతననరిదు శరణెంబు బదుకిదె. ఆ బెట్టద మేలె అనేక వస్తుగళ కందు చరిసుత్తిద్దెనె చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

కాలిన బూడిదలో కాలని ఒక బూడిదను చూశాను! ఆ కాలని బూడిదను కొండగా చేసిన ఆ పరమశివుని రహస్యాన్ని ఎవరూ చూడలేదు. నేను ఆయనను ఎరిగి, శరణు వేడి ధన్యురాలినయ్యాను. ఆ కొండపై అనేక శివతత్వాలను చూస్తూసంచరిస్తున్నానుచెన్నమల్లికార్జునా

380.

తెలుగు లిపి:

సూర్యప్రకాశ ఆకాశద విస్తీర్ణ, వాయువిన చలనెల్లెల్లాహగలిన పూజె. చంద్రప్రకాశ నక్షత్ర అగ్నివిద్యుత్తాది దీప్తిమయవెనసిప్పవెల్లాఇరుళిన పూజె. నిన్న ప్రకాశదల్లి ఎన్న మరదిప్పెనయ్యా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

సూర్యకాంతి, ఆకాశ విస్తృతి, వాయువు కదలికలన్నీ పగటిపూట జరిగే నీ పూజలు. చంద్రకాంతి, నక్షత్రాలు, అగ్ని, మెరుపుల కాంతులన్నీ రాత్రిపూట జరిగే నీ పూజలు. చెన్నమల్లికార్జునానీ దివ్య ప్రకాశంలో నన్ను నేను మరిచిపోయి లీనమైఉన్నానయ్యా!

381.

తెలుగు లిపి:

సెజ్జెయనుప్పరిసి శివలింగ కరస్థలక్కె బరలు, ప్రజ్వలిసి తొళతొళగి బెళగుత్తిహ కాంతియొళు ప్రజ్వలిసి, దృష్టినట్టుఉజ్జరిసి సురివ అశ్రుజల శివసుఖ సారాయనల్లి సజ్జనసతియ రతియొదగూడి లజ్జెగెట్టువిమ్మ నెరెదెను చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

పాన్పును సిద్ధం చేసి శివలింగం అరచేతిలోకి రాగా, ఆ వెలుగు తళతళలాడుతూ ప్రకాశించే కాంతిలో ప్రజ్వరిల్లింది. దృష్టిని నిలిపి, కళ్లనుండి ఆనంద భాష్పాలు కారుతుండగా, శివానంద రసంలో సచ్ఛీలురైన పతివ్రత వలె సిగ్గువిడిచి నిన్ను కూడాను చెన్నమల్లికార్జునా

382.

తెలుగు లిపి:

స్థానభేదసంశయ ఆధార స్వాధిష్ఠమణిపూరక అనాహత విశుద్ధి ఆజ్ఞె ఎంబు షట్చక్రంగళ వర్తనెల్ల నుదిదదేను? ఆది అనాదియ కేళిదదేను? తన్నల్లిద్దుడఱనరియదన్నక్క ఉన్మనియ రభసద సింహాసనద మేలె చెన్నమల్లికార్జుననభేదిసలరియరు.

తెలుగు భావం:

ఆధార, స్వాధిష్ఠాన మణిపూరక, అనాహత, విశుద్ధి, ఆజ్ఞ అనే షట్చక్రాల గురించిన స్థానభేదాలను, సందేహాలను వర్ణించి మాట్లాడితేఏంటి ఉపయోగం? ఆది అనాదుల గురించి వింటే ఏంటి లాభం? తనలో ఉన్న పరమాత్మను తాను తెలుసుకోనంత వరకు, ఉన్మనీ స్థితి అనే దివ్య సింహాసనంపై ఉన్న చెన్నమల్లికార్జునుని తత్త్వాన్ని ఎవరూ తెలుసుకోలేరు!

**383.**

**తెలుగు లిపి:**

పందియూ మదకరియూ ఒందే దారియల్లి సంధిసిదదె పందిగంజి మదకరి కెలక్కె సారిదదె ఈ పందియదు కేసరియప్పుదె చెన్నమల్లికార్జునా?

**తెలుగు భావం:**

పంది, మదపుటేనుగు ఒకే బాటలో ఎదురైనప్పుడు, పంది ఒంటిపై ఉన్న బురద తుల్లుతుందని ఏనుగు పక్కకు తప్పుకుంటే... ఆ పంది సింహమైపోతుందా చెన్నమల్లికార్జునా? (దుర్జనుడిని చూసి సజ్జనుడు తప్పుకుంటే దుర్జనుడు అధికుడు అయిపోడు).

**384.**

**తెలుగు లిపి:**

ఇంబరిదు హత్తిదె. కనసినల్లి మనసంగవాగి మైమరెదిద్దె మనస్సినల్లి మైమరెదు ఒరగిదె. చెన్నమల్లికార్జుననొళకొండు కణ్దెరెదె.

**తెలుగు భావం:**

తావు తెలుసుకుని చేరుకున్నాను. కల కంటూ మనస్సుతో ఐక్యమై మైమరిచిపోయాను మనస్సులోనే మైమరిచి ఒరిగిపోయాను. చెన్నమల్లికార్జునుని దర్శించి కళ్లు తెరిచాను!

**385.**

తెలుగు లిపి:

హగలు నాల్కుజావ అశనక్కె కుదివరు. ఇరుళు నాల్కుజావ వ్యసనక్కె కుదివరు. అగస నీరొళగిర్దుబాయారి సత్తంతె, తమ్మొళగిర్ద మహాఘనవనరియరు చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

పగటి పూట నాలుగు జాములు తిండి కోసం ఆరాటపడతారు, రాత్రి పూట నాలుగు జాములు భోగవ్యసనాల కోసం తపిస్తారు చాకలి వాడు నీటిలోనే ఉంటూ దాహంతో చనిపోయినట్లు తమలోనే ఉన్న మహోన్నతమైనశివతత్త్వాన్నితెలుసుకోలేకపోతున్నారు చెన్నమల్లికార్జునా

386.

తెలుగు లిపి:

హగలు నాల్కుజావ నిమ్మ కళవళదల్లిప్పెను. ఇరుళు నాల్కుజావ లింగద వికళావస్థెయల్లిప్పెను. హగలిరుళు నిమ్మ హంబలదల్లి మైమరెదొరగిప్పెనుచెన్నమల్లికార్జునయ్యానిమ్మ ఒలుమె నట్టు హసివు తృష్ణ నిద్రెయ తొరెదెనయ్యా .

తెలుగు భావం:

పగటి పూట నాలుగు జాములు నీ తలపులోనే తపిస్తాను రాత్రి పూట నాలుగు జాములు లింగానుసంధానంలో విరహంతో ఉంటాను. రేయింబవళ్లునీ ఆరాటంలోనే మైమరిచిఉంటాను. చెన్నమల్లికార్జునానీ ప్రేమలో లీనమైఆకలి, దప్పిక, నిద్రలను వదిలివేశానయ్యా!

388.

తెలుగు లిపి:

హణ్ణమెద్ద బళిక ఆ మరననారు తరిదదేను? హెణ్ణ బిట్ట బళిక ఆకెయనారు కూదిదదేను? మణ్ణ బిట్ట బళిక ఆ కెయ్యనారు ఉత్తదేను? చెన్న మల్లికార్జుననరియదుళిక ఆ కాయవ నాయి తిందదేను, నీరు కుదిదదేను?

తెలుగు భావం:

పండు తిన్న తర్వాత ఆ చెట్టునువరు నరికితే ఏంటి? స్త్రీని వదిలేశాక ఆమెను ఎవరు కూడితే ఏంటి? నేలను వదిలేశాక ఆ పొలాన్ని ఎవరు దున్నితే ఏంటి? చెన్నమల్లికార్జునుని తెలుసుకోలేనప్పుడు ఈ శరీరాన్ని కుక్క తింటే ఏంటి, నీటిలో మునిగితే ఏంటి?

389.

తెలుగు లిపి:

హరనె నీనెనగె గండనాగబేకెందు అనంతకాల తపస్సిద్దె నోదా. హసెయమేలణ మాత బెలగొలలత్తిదదె, శశిధరన హత్తిరకె కళుహిదరెమ్మవరు. భస్మవనె హూసి, కంకణవనె కట్టిదరు చెన్నమల్లికార్జునతనగె నానాగబేకెందు.

తెలుగు భావం:

హరా! నువ్వే నాకు భర్తవు కావాలని అనంత కాలం తపస్సు చేశాను చూడూ! పెళ్లి పీటల మీద మాట్లాడటానికిపంపగా, మనవాళ్లునన్ను ఆ శశిధరుని దగ్గరకే పంపారు. భస్మాన్ని పూసి, కంకణం కట్టారు చెన్నమల్లికార్జునుడునన్ను తనదానిగా చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

390.

తెలుగు లిపి:

హరియ నుంగిత్తుమాయె, అజన నుంగిత్తుమాయె ఇంద్రన నుంగిత్తుమాయె, చంద్రన నుంగిత్తు మాయె బల్లెనెంబ బలుగుయ్యర నుంగిత్తుమాయె, అరియెనెంబ అజ్ఞానిగళనుంగిత్తుమాయె, ఈరేళుభువనవనారదిగొందిత్తుమాయె, చెన్నమల్లికార్జునయ్యాఎన్న మాయవ మాణిసా కరుణి.

తెలుగు భావం:

విష్ణువునుమింగేసింది మాయ, బ్రహ్మను మింగేసింది మాయ, ఇంద్రుడిని మింగేసింది మాయ, చంద్రుడిని మింగేసింది మాయ! నాకన్నీ తెలుసనే శూరులను మింగేసింది మాయ, ఏమీ తెలియదనే అజ్ఞానులనూమింగేసింది మాయ! పదునాలుగు భువనాలనూ కలచివేసింది మాయ. చెన్నమల్లికార్జునాదయామయా, నాకున్న ఈ మాయను తొలగించు!

391.

తెలుగు లిపి:

హసివాదదె ఊరొళగె భిక్షాన్నగళుంటు. తృష్ణయాదదె కెరె హళ్ళ బావిగళుంటు. అంగశీతక్కె బీసాట అరివెగళుంటు. శయనక్కె హాళు దేగులగళుంటు. చెన్నమల్లికార్జునయ్యా ఆత్మసంగాతక్కె నీనెనగుంటు.

తెలుగు భావం:

ఆకలైతే ఊరిలో భిక్షాన్నం దొరుకుతుంది, దాహమైతేచెరువులు, కాలవలు, బావులు ఉన్నాయి. చలి వేస్తే పాత గుడ్డలు ఉన్నాయి. నిద్రపోవడానికి పాడుబడిన గుళ్లుఉన్నాయి. చెన్నమల్లికార్జునా నా ఆత్మకు తోడుగా నువ్వు నాకు ఉన్నావు!

392.

తెలుగు లిపి:

హసివు తృష్ణయాదిగళు ఎన్నొళగాద బళిక, విషయ వికారవెన్ననిరిసి హోదవు కాణా తందె. అదే కారణ నీవు అరసికొండు బందిరణ్ణా నీవు అరసువ అరకె –ఎన్నొళగాయిత్తు ఎన్న దేవ చెన్నమల్లికార్జునతన్నొళగెన్ననింబిట్టుకొందనాగిఇన్ను నిన్న తందె తాయితనవనొల్లె నాను.

తెలుగు భావం:

ఆకలి దప్పులు నాలో నశించిన తర్వాత, విషయ వికారాలన్నీ నన్ను వదిలి వెళ్లిపోయాయి తండ్రీ! అందుకే కదా మీరు నన్ను వెతుక్కుంటూ వచ్చారు సోదరా? మీరు వెతికే ఆ సత్యం నాలోనే లభ్యమైందినా దేవుడైన చెన్నమల్లికార్జునుడునన్ను తనలో లయం చేసుకున్నాడు, ఇకపై మీ తల్లిదండ్రుల అనుబంధాలు నాకొద్దు

**393.**

**తెలుగు లిపి:**

హసివె నీను నిల్లునిల్లుతృష్ణయె నీను నిల్లునిల్లునిద్రే నీను నిల్లునిల్లుకామవె నీను నిల్లునిల్లుక్రోధవె నీను నిల్లునిల్లుమోహవె నీను నిల్లునిల్లులోభవె నీను నిల్లునిల్లుమదవె నీను నిల్లునిల్లుమచ్చరవె నీను నిల్లునిల్లుసచరాచరవె నీను నిల్లునిల్లునాను చెన్నమల్లికార్జునదేవరఅవసరద ఓలెయనొయ్యుత్తలిద్దేనె శరణార్థి.

**తెలుగు భావం:**

ఆకలీ నువ్వు ఆగు ఆగు! దాహమా నువ్వు ఆగు ఆగు! నిద్రయ్యా నువ్వు ఆగు ఆగు! కామమా నువ్వు ఆగు ఆగు! క్రోధమా నువ్వు ఆగు ఆగు! మోహమా నువ్వు ఆగు ఆగు! లోభమా నువ్వు ఆగు ఆగు! మదమా నువ్వు ఆగు ఆగు! మాత్సర్యమా నువ్వు ఆగు ఆగు! సమస్త సచరాచర ప్రపంచమా మీరంతా ఆగండి ఆగండి! నేను చెన్నమల్లికార్జునదేవుని అత్యవసర రాయబారాన్ని (సందేశాన్ని) తీసుకెళ్తున్నాను శరణార్థి!

**394.**

**తెలుగు లిపి:**

హసె హందరవనిక్కి, తొండిల బాసిగవ కట్టి, మదువెయాదేనల్లానాను మచ్చి మదువెయాదేనల్లా నాను. గండనె, నినగోతు కైవిడిదవళను మత్తొబ్బరు కైవిడిదరె నిన్నభిమానవ పరరెళదొయిదంతె కాణా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

కల్యాణ మంటపాన్ని వేసి, బాసికం కట్టి, నీపై మమకారంతో నిన్ను పెళ్లి చేసుకున్నాను కదా స్వామీ! భర్తా, నీవని నమ్మి చెయ్యి పట్టుకున్ననన్ను వేరొకరు చెయ్యి పట్టుకుంటేనీ మానమర్యాదలను ఇతరులు ఈడ్చుకెళ్లినట్లేకదా చెన్నమల్లికార్జునా

395.

తెలుగు లిపి:

హాలహిడిదు బెణ్ణెయనరసలుంటు? లింగవహిడిదు పుణ్యతీర్థక్కె హోగలుంటు? లింగద పాదతీర్థ ప్రసాదవ కొందు అన్యబోధె అన్యశాస్త్రక్కె హారైసలేతక్కె? ఇష్టలింగవిద్దంతెస్థావరలింగక్కె శరణెందెనాదదె తదెయదె ట్టిసువను   శ్వానన గర్భదల్లి. అదెంతెందదె శివధర్మపురాణదల్లి 'ఇష్టలింగమవిశ్వస్య తీర్థలింగస్య పూజకః శ్వానయోనిశతం గత్వా చాండాలగృహమాచరేత్' || ఎందుదాగి, ఇదనరిదు గురు కొట్ట లింగదల్లియె ఎల్లాతీర్థంగళూ ఎల్లాక్షేత్రంగళూ ఇద్దావెందు భావిసి ముక్త ర్పప్పుదయ్యా. ఇంతు అల్లదె గురు కొట్ట లింగవ కిరిదుమాడి, తీర్థలింగవ హిరిదుమాడి హోదాతంగు అఘోర నరక తప్పదు కాణా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

చేతిలో పాలు పట్టుకునివెన్న కోసం వెతుకుతారా? ఇష్టలింగాన్ని ధరించి పుణ్యక్షేత్రాలకు పోతారా? లింగ పాదతీర్థ ప్రసాదాలు పొందాక ఇతర బోధలు, ఇతర శాస్త్రాలకోసం ఆరాటపడటం ఎందుకు? ఇష్టలింగం ఉండగా స్థావరలింగానికి మొక్కేవాడు కుక్క కడుపున పుడతాడు. శివధర్మ పురాణంలో చెప్పినట్లు–'ఇష్టలింగాన్ని నమ్మక తీర్థలింగాలను పూజించేవాడు నూరు జన్మలు కుక్క యోనిలో పుట్టి చండాలుడి ఇంట్లోపెరుగుతాడు'. ఇది తెలుసుకుని గురువు ఇచ్చిన లింగంలోనే సమస్త తీర్థాలు పుణ్యక్షేత్రాలు ఉన్నాయని భావించి ముక్తి పొందాలి. అలా కాకుండా గురువు ఇచ్చిన లింగాన్ని తక్కువ చేసి, తీర్థలింగాలను గొప్పగా భావించి వెళ్లేవాడికి అఘోర నరకం తప్పదు చెన్నమల్లికార్జునా

396.

తెలుగు లిపి:

పాలు తుప్పవ నుంగి బేరాగబల్లుడే సూర్యకాంతద అగ్నియనారు భేదిసబల్లరు? అపారమహిమ చెన్నమల్లికార్జునానీనెన్నొళదగిప్ప పరియ బేరిల్లదె కండు కణ్దెరెదెను

తెలుగు భావం:

పాలు నెయ్యిని ఇంకించుకున్నాక వాటిని వేరు చేయగలరా? సూర్యకాంత మణిలోని అగ్నిని ఎవరైనా విడదీయగలరా? అపార మహిమాన్వితుడవైన చెన్నమల్లికార్జునానువ్వు నాలో అద్వైతంగా లీనమైఉన్న తీరును చూసి కళ్ళుతెరిచాను!

397.

తెలుగు లిపి:

హావిన హల్ల కళెదు హావనాదిసబల్లదే హావిన సంగవె లేసు కందయ్యా. కాయద సంగవ వివరిసబల్లదే కాయద సంగవె లేసు కందయ్యా. తాయి రక్కసియాదంతె కాయవికారవు. చెన్నమల్లికార్జునయ్యానీనొలిదవరు కాయగొందిద్దారెనబేద

తెలుగు భావం:

పాము కోరలు పీకి దానితో ఆటలాడటం తెలిస్తే ఆ పాము తోడే మేలు కదయ్యా! దేహ స్వభావాన్ని సరిగ్గాతెలుసుకోగలిగితే ఈ దేహ సాంగత్యమే మంచిది కదయ్యా! దేహ వికారాలు కన్నతల్లే రాక్షసిగా మారినట్లునాశనం చేస్తాయి. చెన్నమల్లికార్జునానీ అనుగ్రహం పొందినవారు దేహబంధంలో ఉన్నారని అనుకోవద్దు

398.

తెలుగు లిపి:

హిందనగలి హిదివదెద కుంజర తన్న వింధ్యవ నెనెవంతె నెనెవెనయ్యా. బంధనక్కె బంద గిళి తన్న బంధువ నెనెవంతె నెనెవెనయ్యా కందా, నీనిత్త బా ఎందు నీవు నిమ్మందవ తోరయ్యా, చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

మందను విడిపోయి బంధీ అయిన ఏనుగు తన వింధ్యాచల అడవులను తలచుకున్నట్లునిన్ను తలచుకుంటున్నానయ్యా! బోనులో పడిన చిలుక తన స్వజనాన్ని తలచుకున్నట్లునిన్ను తలచుకుంటున్నాను. 'బిడ్డా, ఇటు రా' అని నీ దివ్య రూపాన్ని నాకు చూపించు చెన్నమల్లికార్జునా

399.

తెలుగు లిపి:

హిందణ హళ్ళ, ముందణ తొరె, సల్లువుపరియెంతు హేళా? హిందణ కెరె, ముందణ బలె, హదుళవిన్నెల్లియదు హేళా? నీనిక్కిద మాయె కొలుతిప్పుదు కాయయ్యా, కాయయ్యా చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

వెనుక పాడుబడిన పల్లం, ముందు పొంగిపొర్లే వాగు... దాటేది ఎలాగో చెప్పు? వెనుక చెరువు, ముందు వల... ఇక క్షేమమెక్కడుందో చెప్పు? నువ్వు విసిరిన ఈ మాయ నన్ను చంపుతోంది, కాపాడు కాపాడు చెన్నమల్లికార్జునా

400.

తెలుగు లిపి:

హిదియదిరు తదెయదిరు బిదుబిదు కైయసెరగ. భాషెయ బరెదుకొట్ట సత్యక్కె తప్పిదరె అఘోర నరకవెందరియా? చెన్నమల్లికార్జునన్నొవిదిద సతియ ముట్టిదరె కెదువె కాణా మరుళె..

తెలుగు భావం:

పట్టుకోవద్దఆపవద్దునా పైట చెంగు వదిలేయ్! ఒట్టువేసి ఇచ్చిన మాట తప్పితే అఘోర నరకమని తెలీదా? చెన్నమల్లికార్జుననుచెయ్యి పట్టుకున్నపతివ్రతను తాకితే నాశనమైపోతావురా వెర్రివాడా చూసుకో!

401.

తెలుగు లిపి:

హిడివెనెందడె హిడిగె బారనవ్వా. తడెవెనెందడె మీరి హోహనవ్వా. ఒప్పచ్చి ఆగలిదడె కళవళగొండె. చెన్నమల్లికార్జుననూణడె ఆనారెందరియె కేళా, తాయె.

తెలుగు భావం:

పట్టుకుందామంటేచేతికి చిక్కడు అమ్మలారా! ఆపుదామంటే నన్ను దాటి వెళ్లిపోతాడు అమ్మలారా! నన్ను వదిలి దూరమైతేనా మనస్సు విలవిలలాడిపోతుంది. ఆ చెన్నమల్లికార్జునుని చూడకుండా నా ఉనికి ఏమిటో, నేను ఎవరినో నాకే తెలియడం లేదు వినవమ్మా తల్లీ!

402.

తెలుగు లిపి:

హితవిదె సకలలోకద జనక్కె, మతవిదె శ్రుతిపురాణాగమద, గతియిదె, భకుతియ బెళగినున్నతియిదె. శ్రీ విభూతియ ధరిసిదడె భవవ పరివుదు దురితసంకుళవనొరసువుదు హరన సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యదల్లిరిసువుదు. నిరుతవిదు నంబు మనుజా, జననభీతి ఈ విభూతి. మరణభయదిందద అగస్త్య కాశ్యప జమదగ్నిగళు ధరిసిదరందు నోదా. శ్రీశైల చెన్నమల్లికార్జుననశులివ విభూతి.

తెలుగు భావం:

సకల లోకాల ప్రజలకు ఇది మేలు చేకూరుస్తుంది వేద, పురాణ, ఆగమాల సమ్మతి ఉంది; దీనిలో ముక్తి మార్గం ఉంది, భక్తి కాంతి యొక్క అత్యున్నత స్థితి ఉంది! శ్రీ విభూతిని ధరిస్తే సంసార బంధాలు తొలగిపోతాయి, సమస్త పాపాలు తుడిచిపెట్టుకుపోతాయిఅది శివుని సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్య ముక్తులనుప్రసాదిస్తుంది మానవుడా, ఇది సత్యం నమ్ము! జనన భయాన్ని పోగొట్టేదే ఈ విభూతి. పూర్వం మరణ భయంతో అగస్త్యుడు కాశ్యపుడు, జమదగ్ని మొదలైన మహర్షులుకూడా దీనిని ధరించారు చూడండి. శ్రీశైల చెన్నమల్లికార్జునుని కృపను ప్రసాదించేది ఈ విభూతి!

403.

తెలుగు లిపి:

హుత్తద యోనియల్లి హుత్తిసి, బారద భవంగళల్లి బరిసి, ఉణ్ణద ఊదవనుణిసి విధిగొళగాగిసువ కేళిరణ్ణా తన్నవరెందదే మన్నిసువనె హత్తిరిద్ద భృంగియ చర్మవ కిత్తీదాదిసిదవను మత్తె కెలంబర బల్లనె? ఇదనరితు బిడదిరు బిడదిరు. చెన్నమల్లికార్జునింతహుసితగనవ్వా.

తెలుగు భావం:

పుట్టకూడని యోనుల్లోపుట్టించి, రాకూడని జన్మల లోకి రప్పించి, తినకూడని అనుభవాలను తినిపించి విధికి బానిసలుగా చేస్తాడువినండయ్యా! తాననుకున్నంత మాత్రాన మన్నిస్తాడా? తన పక్కనే ఉన్న భృంగి యొక్క చర్మాన్నే వలచి పడేసినవాడు, ఇక మిగిలిన వారిని ఒక లెక్కలోకి తీసుకుంటాడా? ఇది తెలుసుకుని ఆయనను పట్టుకోవడమానవద్దుచెన్నమల్లికార్జునుడు అంతటి గారడీవాడమ్మా!

404.

తెలుగు లిపి:

తెలుగు లిపి:

హుట్టిదె శ్రీగురువిన హస్తదల్లి, బెలెదెను అసంఖ్యాతర కరుణదొళగె. భావవెంబు హాలు, సుజ్ఞానవెంబుతుప్ప, పరమార్థవెంబు సక్కరెయనిక్కిదరు నోడా. ఇం తప్ప త్రివిధామృతవను దణియెలెరదూ సలహిదిరెన్న. వివాహవ మాదిదిరి, సయవప్ప గందంగె కొత్తిరి, కొట్ట మనెగె కళుహలెందు అసంఖ్యాతరెల్లరూ నెరెదు బందిరి. శరణరు మెచ్చులు ఒగెతనవ మాడువె చెన్నమల్లికార్జునన్నైవిదిదు నిమ్మ తెలెగె హూవ తహెనల్లదె హుల్ల తారెను. అవధరిసి, నిమ్మదిగెలెల్లరూ మరళి బియంగైవుదు, శరణార్థి.

తెలుగు భావం:

నేను శ్రీ గురుని అభయ హస్తంలో జన్మించాను, అసంఖ్యాకులైన శివశరణుల కరుణాకటాక్షాల్లో పెరిగాను. నిష్ఠ/భావమనే పాలు, సుజ్ఞానమనేనెయ్యి, పరమార్థమనే చక్కెరను నాకు తినిపించారు చూడండి. ఇలాంటి త్రివిధ అమృతాన్ని తృప్తిగా తినిపించి నన్ను పెంచి పెద్ద చేశారు. నాకు వివాహం చేశారు, తగిన భర్తకు ఇచ్చి కన్యాదానం చేశారు, మెట్టినింటికి సాగనంపడానికి అసంఖ్యాకులైన శరణులంతా ఇక్కడ సమకూరారు. శరణులంతా మెచ్చేలా చెన్నమల్లికార్జునుసెయ్యి పట్టుకుని కాపురం చేస్తాను మీ తలపై పూలు తెచ్చి వేస్తానుతప్ప గడ్డి మోపు తేను (మీ కీర్తి ని నిలబెడతాను కానీ ఏనాడూ చెడు పేరు తేను). ఇది గ్రహించి, మీరందరూ దీవించి వీడ్కోలు పలకండి, శరణార్థి!

405.

తెలుగు లిపి:

హుట్టుహొరెయ కత్తళెయ కళెదనవ్వా. హొన్ను మణ్ణిన మాయెయ మాణిసిదనవ్వా. ఎన్న తనువిన లజ్జెయనిళుహి, ఎన్న మనద కత్తెలెయ కళెద చెన్నమల్లికార్జునయ్యనొళగాదవళ ఏనెందు నుదిసువిరవ్వా ?

తెలుగు భావం:

జనన మరణాల బంధనాల చట్టాలనుతుడిచివేశాడమ్మా! పసిడి, భూమి అనే లౌకిక మాయలను పోగొట్టాడమ్మా! నా దేహం యొక్క సిగ్గునుతొలగించి, నా మనస్సులోని అజ్ఞానాంధకారాన్నిపోగొట్టిన చెన్నమల్లికార్జునునిలోలీనమైననన్ను మీరు ఏమని సంబోధిస్తారమ్మా?

406.

తెలుగు లిపి:

హూవు కందిదల్లి పరిమళవనరసువారె? కందనిల్లి కుందనరసువారె? ఎలెల దేవా, స్నేహవిద్ద తావినొళు ద్రోహవాద బళిక మరళి సద్గుణవనరసువారె ఎలెల దేవా, బెంద హుణ్ణిగె బేగెయనిక్కువారె? కేళయ్యా, శ్రీశైల చెన్నమల్లికార్జునా! హొళెయిళిద బళిక అంబిగనగేనుంటు?

తెలుగు భావం:

పువ్వు వాడిపోయాక అందులో పరిమళాన్ని వెతుకుతారా? కమలిన ముఖంలో అందాన్ని వెతుకుతారా? ఓ దేవా, స్నేహం ఉన్న చోట ద్రోహం జరిగిన తర్వాత మళ్లీ సద్గుణాన్నివెతుకుతారా? ఓ దేవా, కాలిన గాయానికి మళ్లీ మంట పెడతారా? విను స్వామీ, శ్రీశైల చెన్నమల్లికార్జునా! నది ఎండిపోయాక నావికుడికి పనేముంటుంది?

407.

తెలుగు లిపి:

హెణ్ణుహెణ్ణాదడెగండి న సూతక. గండు గండాదడె హెణ్ణిన సూతక. మనద సూతక హింగిదడె తనువిన సూతకక్కె తెరహుంటు? అయ్యా, మొదలిల్లద సూతకక్కె మరుళాయిత్తుజగవెల్లా! ఎన్న దేవు చెన్నమల్లికార్జుననెంబుగరువంగె జగవెల్లాహెణ్ణునోడా అయ్యా.

తెలుగు భావం:

స్త్రీ స్త్రీత్వంలోనే ఉండిపోతే పురుషుని వ్యామోహమనే మైలపడుతుంది. పురుషుడు పురుషత్వంలోనే ఉండిపోతే స్త్రీ వ్యామోహమనే మైలపడుతుంది. మనస్సులోని మైలతొలగిపోతే

దేహ మైలకుపోటుంటుందా? అయ్యా, అసలు పునాది లేని ఈ మైలకేలోకమంతా పిచ్చిదైపోయింది. నా దేవుడైన చెన్నమల్లికార్జునుడనేపరమ పురుషుని ముందు ఈ లోకమంతా స్త్రీ స్వరూపమే చూడయ్యా!

408.

తెలుగు లిపి:

హెదరదిరు మనవె, బెదరదిరు తనువె, నిజవనరితు నిశ్చింతనాగిరు. ఫలవాద మరన కల్లలి ఇదువుదొందు కోతి, ఎలవదమరన ఇదువరొబ్బర కాణె. భక్తి యుళ్ళవర బైవరొందుకోతి, భక్తి యిల్లాదవర బైవరొబ్బర కాణె. నిమ్మ శరణర నుదియె ఎనగె గతి, సోపాన, చెన్నమల్లికార్జునా

తెలుగు భావం:

మనస్సా భయపడకు, దేహమా బెదరకు, పరమ సత్యాన్ని తెలుసుకుని నిశ్చింతగా ఉండు! పండ్లుఉన్న చెట్టుపైరాళ్లువేసేవారు కోకొల్లలు, తుమ్మ చెట్టుపైరాయి విసిరేవాడు ఒక్కడూ ఉండడు. భక్తి ఉన్నవారిని దూషించేవారు కోటిమంది ఉంటారు, భక్తి లేనివారిని పట్టించుకునే నాథుడే ఉండడు. నీ శరణుల మాటలే నాకు మార్గం, ముక్తి సోపానం చెన్నమల్లికార్జునా

409.

తెలుగు లిపి:

హొన్ను మురిదదె బెసనబహుదల్లదె, ముత్తుఒడెదదె బెసనబహుదె? మన మురిదదె మనకొబ్బరొదెయరుంటు? చెన్నమల్లికార్జునసాక్షియాగి బేతవుళ్ళల్లి బెలెసె ఘన.

తెలుగు భావం:

బంగారం విరిగితే అతికించవచ్చు గానీ, ముత్యం పగిలితే అతికించగలమా? మనస్సు విరిగిపోతే దాన్ని కుదిర్చే నాథుడు ఉంటాడా? చెన్నమల్లికార్జునునిసాక్షిగా నిలకడైన ఆరాటం, సత్యమైనప్రేమ ఉన్న చోటే కలయిక మహోన్నతమైనది

410.

తెలుగు లిపి:

హొళె కైంజెడెయ మేలె ఎళెవెళదింగళు, ఫణిమణి కర్ణకుండల నోదవ్వా; రుండమాలెయ కొరళవన కందదె ఒమ్మె బరహేళవ్వా? గోవిందన నయన ఉంగుదద మేలిప్పుదు, చెన్నమల్లికార్జునదేవనుకురుహవ్వా.

తెలుగు భావం:

ప్రకాశించే జటాజూటంపై పాలుపొంగే బాలచంద్రుడు, నాగుపాము మణుల కర్ణకుండలాలు చూడు అమ్మలారా! రుండమాలలు (ముండమాలలు) ధరించిన ఆ శివుడు కనిపిస్తే ఒక్కసారి ఇటు రమ్మనండి అమ్మలారా! గోవిందుని (విష్ణువు) కన్ను ఆయన కాలి బొటనవేలిపై ప్రకాశిస్తూ ఉంటుంది, అదే నా చెన్నమల్లికార్జునదేవుని ఆనవాలు అమ్మలారా!

411.

తెలుగు లిపి:

హొళెవ కెంజెడెగళ, మణిమకుటద, ఒప్పవ సులిపల్లళ, నగెమొగద, కంగళ కాంతియ, ఈరేళుభువనవ బెళగువ దొవ్యస్వరూపవన కండే నాను. కండేన్న కంగళ బర హింగిత్తెనగె. గండగండరెల్లర హెందిరాగి ఆళువ గరువన కండే నాను. జగదాది శక్తియొళు బెరసి మాట్లాడువ పరమగురు చెన్నమల్లికార్జుననిలవ కండు బదుకిదెను.

తెలుగు భావం:

తళతళలాడే జటాజూటాలు, మణిమకుటం, అందమైనదంతాలు, చిరునవ్వులు చిందించే ముఖం, కళ్లలోని దివ్య కాంతితో పదునాలుగు భువనాలను వెలిగించే దివ్యస్వరూపుడిని చూశాను నేను! ఆయనను చూడగానే నా కళ్ల దాహం తీరిపోయింది. సమస్త పురుషులనూ స్త్రీలుగా మార్చి ఏలే పరమ పురుషుడిని చూశాను నేను! జగన్మాతయైనఆదిశక్తి తో లీనమై సంభాషించే పరమగురువు చెన్నమల్లికార్జునుతత్త్వాన్నిదర్శించి ధన్యురాలినయ్యాను!

412.

తెలుగు లిపి:

హోదేనూరిగె, ఇద్దె నా నల్లి, హోదదె మరళిత్త బారెనవ్వా. ఐవరు భావదిరు, ఐవరు నగెవెణ్ణుఈ ఐవరు కూడి ఎన్న కాదువరు బైవరుహొయ్యరు మిగె కేదనుదివరు. ఇవరైవర కాటక్కె నానిన్నారె కందవ్వా. అత్తె మావ మైదుననగెవెణ్ణుచిత్తవనొరెదు నోదువ గండు. కత్తెలెయాదదె కరెదన్నవ నీదవ్వా, అత్తిగె హత్తెంత నుదివళమ్మమ్మ తాయె. ఉపమాతీతరు బంధుబళగంగళు. శ్రీశైల చెన్నమల్లికార్జునఒలిదదె మరళి బారెనమ్మ తాయె.

తెలుగు భావం:

నేనొక ఊరికి వెళ్లాను అక్కడే ఉన్నాను, ఒక్కసారి వెళ్తే మళ్లీ ఇటు రానమ్మా! ఐదుగురు బావలు (పంచభూతాలు/జ్ఞానేంద్రియాలు), ఐదుగురు ఆడపడుచులు... ఈ పదిమంది కలిసి నన్ను బాధిస్తున్నారు తిడుతున్నారు, కొడుతున్నారు, నిందిస్తున్నారు వీళ్ల వేధింపులకు నేను ఇంకెవరికి చెప్పుకోనమ్మా? అత్త, మామ, బావమరిది, ఆడపడుచు, నా చరిత్రాన్ని శోధించే భర్త... చీకటైతే పిలిచి అన్నం పెట్టవమ్మా వదిన పది మాటలు తూర్పారబడుతుందమ్మా తల్లీ! ఈ బంధువుల బాధలు వర్ణనాతీతం. ఆ శ్రీశైల చెన్నమల్లికార్జునుడునన్ను కరుణించి అనుగ్రహిస్తే నేను మళ్లీ ఈ లోకానికి రానమ్మా తల్లీ!